www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

ఆదివారం | 20-4-2025 | పేజీలు: 20+28 పేజీల ఆదివారం అనుబంధం | వెల (Price) : Rs. 8.00 | సంపుటి (Volume) : 66 సంచిక (Issue) : 4 | శ్రీవిశ్వావసునామసంవత్సరం, ఉత్తరాయణం, వసంతరుతువు, చైత్రమాసం, బహుళ పక్షం తిథి: సప్తమి రా.7.01 తదుపరి అష్టమి, నక్షత్రం: పూర్వాషాఢ ఉ.11.48 తదుపరి ఉత్తరాషాఢ, వర్జ్యం: రా.8.04-9.43, దుర్ముహూర్తం: సా.4.49-5.38, అమృతఘడియలు: ఉ.6.42-8.24, రాహుకాలం: సా.4.30-6.00, సూర్యోదయం: 5.59, సూర్యాస్తమయం: 6.28 | హైదరాబాద్ సిటీ*

Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

Infinity Learn

JEE MAIN 2025 Results

JEE లో కష్టమైన మ్యాథ్స్, క్లిష్టమైన కెమిస్ట్రీ, ఫిజిక్స్‌లను శ్రీచైతన్య అకడమిక్ ప్రోగ్రామ్‌లతో సులువుగా అధిగమించవచ్చని శ్రీచైతన్య హైదరాబాద్ రెసిడెన్షియల్ విద్యార్థులు నిరూపించారు



JEE MAIN టాప్ ర్యాంకర్స్‌ను అభినందిస్తూ శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సుష్మశ్రీ గారు, శ్రీచైతన్య టెక్నోస్కూల్స్ డైరెక్టర్ శ్రీమతి సీమ గారు

మాదాపూర్ జోన్, నార్సింగి, కూకట్‌పల్లి జోన్, దిల్‌సుఖ్‌నగర్ జోన్, డిడి కాలనీ, నల్లకుంట, ECIL జోన్, హబ్సిగూడ జోన్, హయత్‌నగర్, బొంగులూరు జోన్ రెసిడెన్షియల్ బ్రాంచ్‌లు

ALL-INDIA ALL CATEGORY RANKS BELOW TOP 10

Rank	Name	Appl No
1	VANGALA AJAY REDDY	250310255592
2	THANDU YOGITHAA	250310612207
3	BANDARI RUSHMITH	250310395238
4	V ESWAR KARTHIK	250310236425
5	K MUNI SAI YADAV	250310488636
6	B VIKRAM RAJA	250310322700
7	SHAGANTI THRISHUL	250310500008
8	LAXIBHARGAV MENDE	250310248080
9	D CHETAN RAO	250310635984
10	P H SAI SURYA KARTHIK	250310407861

ఆలిండియా ఓపెన్ కేటగిరిలో టాప్ 1000లోపు ర్యాంకులు

Rank	Name
107	MAULIK JAIN
121	T VARDHAN COWDARY
127	A RAVIKIRAN
129	B V MANI PREETHAM
130	VANKA SAI SRI RAM SATVIK
131	PABBATI PRANAY REDDY
132	AARIT PANDA
138	D G S DHARMA PRATAP
141	ARNAV SHARMA
144	PUTTA GURU HARSHITH
176	BALABADRULA ARYAN
188	ATHARVA VINAY MHATRE
198	SOURISH SRIVASTAVA
204	KAKUMANU VENEETH
206	K CHENNA KESHAVA
212	RONGALI KARTHEEK
214	VIVAAN
219	V GEETHAM KUMAR NAIDU
224	D G S ARUNACHALAM
230	P JASWANTH REDDY
239	K A RISHITHA REDDY
240	EIVAKSH AGGARWAL
241	BURRI RISHIK KUMAR
243	SHREYAS S
245	D NUTHAN REDDY
255	BANDARU ROHITH DATTA
262	M V GANESH ROYAL
265	PIYUSH PANDA
272	KURUVELLA HARSHITH
273	UPPULA BHAVAPRITA
278	KOLA PRAVEEN KUMAR
282	V H VARDHAN REDDY
285	MADU MANMOHITH REDDY
285	N HEMANTH ABHIRAM
292	KALLURI SRI RAGHAVA
294	D GNANA RUTVIK SAI
309	SARATH CHANDAR M
319	S GEETHA SRI KOUMUDI
330	MOHITH LAKSHMANA
334	ADEEB ALI ISLAM
345	LAKKIREDDY CHERVITHA
345	Y JASWANTH CHOWDARY
350	NALAMARA SREE VATSAV
356	PALURI BHARATH REDDY
364	P PVT ABHI RAM
371	ADVAY MAYANK
378	G H SAI RAM BALAJI
380	SAKHINANA HARICHARAN
398	EGA YASWANTH REDDY
400	GYAN PRAKASH
414	SK MOHAMMED SAMEER
421	SWARIT SUBHAM
422	KORIKANA RASAGNYA
427	P BHANU PRAKASH REDDY
436	DUARY ANISH
456	KRISHNA SRIPAD K
457	D SRUJAN HASITH REDDY
459	BUDUMU MAHANTH
462	A SRI PRANEETH REDDY
462	TANAV GUPTA
469	ARNAV KRISHNA
477	GAUTHAM POCHA
493	GALI PRATHYUSHA
496	P BHAVYA
505	DAKSH TIWARI
522	VALLABHANENI REVANTH
523	M MANIDEEP VARMA
529	C C S G VARUN YADAV
531	M LAKSHMI PRASANNA
540	PARIMALA LAKSHMI LASYA
544	NALLA SAANVI SAI VEERA
546	P ABHINOW REDDY
607	BELLAMKONDA SARVAJITH
615	RUDRA BHOR
630	MACHUPALLI BHAVYA
649	TANMAY GARG
665	SUDARSHAN
669	DAKKA VASU TEJA
683	P SRUJAN KUMAR
708	S PRANEETH SAI BHARATH
725	M PAVAN KUMAR NAIDU
728	SASANAPURI NIRNITH
751	AYUSHI VATS
759	KUSHAGRA SINHA
769	D BALARAM NAIDU
776	KRISHNA BANSAL
812	B YOGA SAI SRINIVAS
817	GOWNI GOWNITH REDDY
833	G MAHANT
834	HET SACHIN SHETH
843	SIDDHARTHA CH V S
853	JAGANA YOGESWAR
856	ALAPARTHI JAHNAVI
876	GANGADA RAJESH KUMAR
909	R SAI KIRAN
922	KSHITIJS DEEPAK
923	ASHUTOSH PANDEY
931	ANANYA TRIPATHI
932	GUNTURU ROHIT PAWAN
934	LOLUGU KARTHIKEYA
948	ADAPA ASHOK SWAMY
959	M NHAREN
997	V V RITESH PRATHIPATI

స్థలాభావం వల్ల అన్ని ర్యాంకులు ప్రకటించలేకపోతున్నాము

IIT-JEE & NEET LONG-TERM 2026

ADMISSIONS OPEN FOR NEET : 040 66 06 06 06

శ్రీచైతన్య విద్యాసంస్థలు

Scan the QR code for offer on JEE Courses

FOR JEE MAIN & ADVANCED

HYDERABAD
NARSINGI - 91774 22235, 91777 36808 (BOYS)
MADHAPUR - AKSHARA LT - 89777 14781
KONDAPUR - GIRLS - 91770 46533, 91000 91871

VIJAYAWADA
GUDAVALLI - RAMAN BHAVAN-01: 97040 65666, 9701911666
GAYATHRI CAMPUS DAYS: 96763 98777, 91775 50944

VISAKHAPATNAM
ASILMETTA - RAMAN BHAVAN-2: 91772 06961, 91776 39378
PEDDIPALEM - RAMAN BHAVAN BOYS RESIDENTIAL: 97058 30168, 91775 32995
BOYAPALEM - RAMAN BHAVAN GIRLS RESIDENTIAL: 94940 12024, 91772 01369

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback *DLP

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

ఆదివారం | 20-4-2025 | పేజీలు: 20+28 పేజీల ఆదివారం అనుబంధం | వెల (Price) : Rs. 8.00 | సంపుటి (Volume) : 66 సంచిక (Issue) : 4 | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | హైదరాబాద్ సిటీ*

NARAYANA'S LANDMARK VICTORY IN JEE MAIN 2025

TOP 1000 Ranks in Open Category

AIR	Name	APP NO
207	DEVANK SAINI	250310193196
215	YASHVARDHAN H P	250310086593
237	TORATI BHARADHWAJ	250310699830
247	PALEM YOGGEISH REDDI	250310297452
252	SRI KARTHIK KOMMA	250310533930
268	SAI SUMEDH MANEPALLI	250310537719
271	ARANGI SATHWIK	250310276400
274	DESIREDDY MANIDEEP REDDY	250310234436
276	CHAITHANYA PARAMA SHIVAM	250310004909
281	MURARISETTY RUTHVIK MANI SAI	250310235648
284	NISHKA KANSAL	250310067324
285	PUSHTI MITTAL	250310203574
285	CHERYL SINGLA	250310001677
296	MANCHALA KRISHNA HARSHITH	250310728582
301	RITHVIK KALYANI	250310340256
305	POLI SAI MAHANTH REDDY	250310360604
312	AVANAGANTI ANIRUDH REDDY	250310474441
315	PRANAV RAVISANKAR	250310027942
320	KUSH AGGARWAL	250310180623
324	AYYAGARI SAI RAGHAVA KOWSIK	250310330050
326	LAKINENI SAI PRIYATAM	250310271942
327	GHANAPURAM SHWETHAN	250310487224
328	TALABATTULA MANOHAR	250310277857
337	KARANAM POORVAJ	250310159200
339	PRITHISH PAREKH	250310046340
347	SASWAT SAIPRASAD KAR	250310027628
360	KJ VENKATA RAGHUVEER	250310731239
367	ANSHUL BANSAL	250310448008
377	NAVINYA DAVANAND DESAI	250310335084
383	RAJIV ADITHYA SAI GORLE	250310633678
386	K NIKHIL	250310252827
388	NIKESH BALAKUMAR	250310058080
388	SUNKIREDDY MAHIDHAR REDDY	250310638121
390	UJJWAL ADITYA	250310641101
392	DIVYANSH AGRAWAL	250310027131
403	ARKA BANERJEE	250310078016
415	BHAVYA JETHANANDANI	250310637269
419	ADARSH KUMAR SINGH	250310056736
429	ARYAN ANARKAT	250310304434
441	SUDHARSHAN K R	250310001263
442	TRIPATHI AMEYA AJAY	250310287449
461	ADIVISHNU SUBRAMANYAM P	250310253544
466	B V DHANUSH	250310180447
481	POTNURU KARTHEEK	250310258815
483	NOEL DOMINIC BIJOY	250310026564
484	ISKA MAHESWARA REDDY	250310736979
486	PRATHAM ARORA	250310221957
494	K VENKATA ARAVIND KUMAR	250310254715
495	BOMMENA YASHWANT RAO	250310450208
502	G HIMESH RAGHAVA CHANDRA	250310107820
508	SETTIPALLI SHASHIDHARA REDDY	250310478395
510	MITHUL R	250310884785
513	T GOWTHAM VIJAY KASYAP	250310273593
521	BODALA ESWAR TANUJ	250310256780
530	V MADHU SRUJAN SARVAJITH	250310605371
541	G SASANKA MOULI	250310005441
549	GURURATNA UPADHYAY	250310293025
551	JIYA BANSAL	250310212605
560	POTHURAJU ABHINAV	250310286784
566	ALLE NAGA DHARANEESH REDDY	250310256044
573	PALEM KAVISH	250310297430
577	AARYAN TALLURU	250310614005
586	PABBATI CHANDRESH	250310127624
597	MANGIPUDI SAI RITHIK	250310541227
600	SHOUNAK DAS	250310077640
601	B VENKATA SIDDHARTHA REDDY	250310178697
616	VANGALA PRANEETH REDDY	250310144349
617	ADITYA TAGGAR	250310089445
622	RACHAPUDI SAI KRISHNA	250310241824
623	V M NAGA LAKSHMI RADHIKA	250310289170
626	ADITYA ANANT	250310683380
633	SATHINENI HASINI	250310249563
635	GOTTE SATHVIK	250310309194
650	BODEDDULA MEGHA SHYAM	250310847196
685	MALELA SAI SRIKAR GOUD	250310874861
691	MANCHIKATLA SATHWIK	250310840534
692	PRABHAS CHANDRA SINGH	250310023520
693	SUMIT RAVINDRA GAWADE	250310021591
705	MANDADI CHARAN TEJA REDDY	250311088275
706	BHARGAV AMUDALA	250310227110
712	SAKET VEMPALLI	250310265123
713	AADIT PANKAJ	250310358340
732	LAKSHYA JAIN	250310260917
734	TSEWANG NAMGYAL	250310006929
737	ANSH BANSAL	250310461954
744	AKKASANI BINDHU MADHAVI	250310312270
752	SATHVIK NARAYANAN	250310061512
754	VEGURU NITHIN REDDY	250310504535
767	SHREYAS KRISHNAN	250310003050
775	SHLOK BHARATKUMAR PATEL	250310262551
777	MOLAKALA JASWANTH REDDY	250310234900
786	SAKETH VEMPATI	250310334538
787	VEDIKA N GAONKAR	250310025354
795	ARYAN A	250310002133
797	SANIDHYA CHOUHAN	250310337878
799	GRANDHI JASWANTH SAI	250310504698
802	SANIDHYA SALUJA	250310216942
804	LACHAGARI SRINITH REDDY	250310304946
808	PRATEET NARAYAN RATH	250310142843
815	MARUPURU HEMANTH SAI	250310238300
827	J V PRASANNA ANJANEYA REDDY	250310911931
834	HET SHETH	250310587285
849	SIDDHARTH DINAKARAN	250310002704
867	GAMPA ROHITH	250310123684
874	RAJ ARYAN	250311193567
908	ADHYAAN AGGARWAL	250310189052
911	RAM SINGHAL	250310471823
926	SHIVAM GARG	250310284133
927	KOONA LIKHITHA SRI	250310479794
943	SHISHIR V SHETTY	250310012052
944	THOTTI LALITH KUMAR REDDY	250310835248
949	K VAASANTH VRISHINI VAAHANA	250310361961
951	DHRUV H VADODARIA	250310000069
955	P SRI SAI SIVA RAMA KRISHNA	250310902303
956	PRATHIT V PATIL	250310001448
961	DIVYANSH AGARWAL	250310720517
972	VIRAT SHUKLA	250310679083
978	DIPANJAN DEY	250310149924
980	KOTHA SHISHIR	250310307082
989	SANKET NAGAL	250310138024

NARAYANITES RULE ALL CATEGORY RANKS IN 2025

13 Ranks in Top 10

99 Ranks in Top 100

625 Ranks in Top 1000

TOTAL NO. OF SELECTIONS **22315**

SRAMAYEVA JAYATHE

NARAYANA®
EDUCATIONAL INSTITUTIONS

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

Disclaimer. Any inadvertent error published in this advertisement could be brought to our notice

Toll Free: 1800 102 3344 #YourDreamsAreOurDreams www.narayanagroup.com



www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI



ఆదివారం | 20-4-2025 | పేజీలు: 20+28 పేజీల ఆదివారం అనుబంధం | వెల (Price) : Rs. 8.00 | సంపుటి (Volume) : 66 సంచిక (Issue) : 4 | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | హైదరాబాద్ సిటీ*



బానిబ్రతా మాజీ | అజయ్ రెడ్డి | హర్ష్‌గుప్తా

జేఈఈ టాపర్లలో మనోళ్లు

నలుగురు

తెలంగాణ నుంచి ముగ్గురు విద్యార్థులకు..

ఆంధ్రప్రదేశ్ నుంచి ఒకరికి 100 పర్సంటైల్

ఏడుగురితో రాజస్థాన్ టాప్.. 2వ స్థానంలో తెలంగాణ

జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు 2,50,236 మంది అర్హత

ఓపెన్ క్యాటగిరీలో 93.10 పర్సంటైల్ వరకు..

ఓబీసీ కటాఫ్ 79.43, ఎస్సీలకు 61.15 పర్సంటైల్

ఎస్టీ క్యాటగిరీలో 47.90 పర్సంటైల్ వరకు చాన్స్

హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రతిష్ఠాత్మక ఐఐటీలు, ఎన్ఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మెయిన్ సెషన్-2 ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల నుంచి నలుగురు విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించారు. సెషన్-1లో తెలంగాణ నుంచి ఒకరు ఈ ఘనత సాధించగా.. రెండో విడత ఫలితాల్లో ఈ సంఖ్య ముగ్గురికి

మిగతా 15వ పేజీలో...

22న ఇంటర్ ఫలితాలు 13



జపాన్‌లో 'తెలుగు వెలుగుల పండుగ' సంబరాల్లో సీఎం రేవంత్

తెలంగాణ యువతకు జపాన్‌లో

ఉద్యోగావకాశాలు

రెండు జపాన్ కంపెనీలతో టామ్‌కామ్ ఒప్పందం

రెండేళ్లలో 500 వరకు ఉద్యోగాల కల్పన

తెలంగాణ అభివృద్ధికి మీ సహకారం అవసరం

మీ ఆలోచనలు రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి

జపాన్ తెలుగు సమాఖ్య సభలో రేవంత్ పిలుపు


హైదరాబాద్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యువతకు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. కార్మిక, ఉపాధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్).. జపాన్‌లోని ప్రముఖ సంస్థలు టీజీయూకే టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (టెర్న్), రాజ్ గ్రూప్‌తో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఒప్పందాలు

మిగతా 14వ పేజీలో...

నిషేధిత భూముల్లో నిర్మాణాలు నేలమట్టం!

ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలను తొలగించిన హైడ్రా 15

రూ.వందల కోట్ల భూమికి విముక్తి కల్పించినట్టు వెల్లడి



ఆంధ్రజ్యోతి

▲ తమసోమా జ్యోతిర్గమయ



కొత్తపలుకు

▪ఆర్కే RK

> పిన్న వయసులోనే ముఖ్యమంత్రి కావడంతో రాజకీయాలలో తన స్థానాన్ని పదిలపరచుకోవడం కోసం ఆయన దిగని మెట్లు, ఎక్కని మెట్లు లేవు. ఈ క్రమంలోనే ఆయన తనను తాను రోబోగా మార్చుకున్నారు. ఆయన గుండె పొరల్లో తడి లేదా ? అంటే ఉంటుంది? అయితే ఇతరుల వలే దాన్ని ఆయన ప్రదర్శించరు. ఎవరికైనా సాయం చేసినా ఆ విషయం ఇంకెవరికీ చెప్పవద్దంటారు. స్వగ్రామం నారావారిపల్లెకు చెందిన ఎంతో మందికి సాయం చేశారు. అయితే ఈ విషయం ఆయన చెప్పుకోరు. సహాయం పొందిన వాళ్లను కూడా చెప్పుకోనివ్వరు. ఈ విషయం తెలియని చాలా మంది రాజశేఖర రెడ్డి వలె చంద్రబాబు ఉదారంగా సహాయం చేయరని అంటారు. తనకు తానుగా అవతలి వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకోరు గానీ, నోరు తెరిచి అడిగిన వారికి తన శక్తి మేర సహాయం చేస్తూ ఉంటారు. ఈ కోణం తెలియని చాలా మంది ఆయనను విమర్శిస్తుంటారు.

పొంగిపోకుండా, కుంగిపోకుండా...

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు 75వ పుట్టినరోజు జరుపుకొంటున్నారు. 1978లో తొలిసారిగా ఆయన ఇందిరా కాంగ్రెస్ (ప్రస్తుత కాంగ్రెస్) తరఫున శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. నాటి నుంచి నేటి వరకు తెలుగునాట రాజకీయాలలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. తెలుగునాట ఇంత సుదీర్ఘ కాలం రాజకీయాలలో కీలక పాత్ర పోషిస్తూ వచ్చిన నాయకుడు మరొకరు లేరు అంటే అతిశయోక్తి కాదు. ఈ 47 ఏళ్లలో ఆయన ఎన్నో ఉత్థానపతనాలు చూశారు. అపజయాలు, అవమానాలకు కుంగిపోకుండా రాజకీయాలలో ఆయన తన స్థానాన్ని పదిలం చేసుకుంటూ వస్తున్నారు. 1978లో ఎమ్మెల్యేగా తొలిసారి ఎన్నికైన ఆయన అదే టర్మ్‌లో మంత్రి కూడా అయ్యారు. మంత్రి పదవితో పాటు ఆయనను మరో అదృష్టం కూడా వరించింది. పిన్న వయసులోనే మంత్రిగా నియమితులైన చంద్రబాబును చూసి ముచ్చటపడిన ఎన్టీ రామారావు తన కుమార్తె భువనేశ్వరిని ఆయనకు ఇచ్చి పెళ్లి చేశారు. అప్పటి నుంచి ఆయన జాతకం మారింది. మంత్రిగా ఉండగానే ఆయన పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించి సస్పెండ్ అవడం, సాయంత్రానికల్లా తనపై విధించిన సస్పెన్షన్‌ను తొలగింపజేసుకొని రాజకీయాల్లో సంచలనం సృష్టించారు. అప్పుడు చిత్తూరు జిల్లా జెడ్పీ ఛైర్మన్ పదవికి మరో మంత్రి నల్లారి అమర్నాథ్‌రెడ్డి ప్రతిపాదించిన అభ్యర్థిని పార్టీ ఖరారు చేయగా, అధికార అభ్యర్థిని కాదని మరో మంత్రి సి.దాస్‌తో కలసి డాక్టర్ కుతూహలమ్మను పోటీ పెట్టి గెలిపించుకున్నారు. దీంతో పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించినందుకు నాటి పీసీసీ అధ్యక్షుడు కోన ప్రభాకరరావు ఆగ్రహించి మంత్రులుగా ఉన్న చంద్రబాబు నాయుడు, దాస్‌లను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దీంతో ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ అధినాయకత్వాన్ని కలసి, వారికి వాస్తవ పరిస్థితిని వివరించి తమపై విధించిన సస్పెన్షన్‌ను చంద్రబాబు రద్దు చేయించుకున్నారు. అప్పట్లో ఇదొక సంచలనం. ఆ తర్వాత 1982లో ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించడం, 1983 ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన చంద్రబాబు తెలుగుదేశం అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత తెలుగుదేశంలో చేరి, 1984 ఆగస్టు సంక్షోభంలో పదవీచ్యుతుడైన ఎన్టీరామారావుకు అండగా నిలబడి పార్టీలో తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు. సంక్షోభ సమయంలో చంద్రబాబు రాజకీయ చాతుర్యాన్ని గమనించిన ఎన్టీ రామారావు.. తెలుగుదేశం పార్టీ రాజకీయాలలో చంద్రబాబును ప్రోత్సహించారు. 1989 ఎన్నికల్లో ఎన్టీఆర్ అధికారం కోల్పోయిన తర్వాత తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు పాత్ర మరింత ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. సభలో తనను అవమానించిన కారణంగా శాసనసభను ఎన్టీఆర్ బహిష్కరించగా, చంద్రబాబు అన్నీ తానై నడిపించారు. అధికారంలో ఉన్నప్పుడు ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలను కూడగట్టడంలో ఎన్టీఆర్‌ది కీలక పాత్ర కాగా, ఆ అవకాశాన్ని ఉపయోగించుకున్న చంద్రబాబు జాతీయ స్థాయి నాయకులతో పరిచయాలు పెంచుకున్నారు. 1989 తర్వాత ఎన్టీఆర్ మార్గదర్శకత్వంలో తెలుగుదేశం పార్టీ కార్యకలాపాలను మొత్తం ఆయన పర్యవేక్షించినప్పటికీ ఎన్టీఆర్ జీవితంలోకి లక్ష్మీపార్వతి ప్రవేశించడంతో చంద్రబాబు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎన్టీఆర్‌పై లక్ష్మీపార్వతి ప్రభావం అధికంగా ఉండటంతో అనేక సందర్భాలలో పార్టీ వ్యవహారాల్లో చంద్రబాబు మాట చెల్లుబాటు అయ్యేది కాదు. ఈ నేపథ్యంలో 1994లో ఎన్టీఆర్ మళ్లీ అధికారంలోకి రావడం, పార్టీలోనే కాకుండా ప్రభుత్వంలోనూ లక్ష్మీపార్వతిదే పైచేయి కావడంతో చంద్రబాబు ఉక్కపోతకు గురయ్యారు. పరిస్థితి చేయి దాటిపోతోందని భావించిన చంద్రబాబు నాయుడు పార్టీలో మరో ముఖ్యుడిగా ఉన్న తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావును కలుపుకొని ఎన్టీఆర్ కుటుంబాన్ని తనవైపు తిప్పుకొన్నారు. లక్ష్మీపార్వతికి వ్యతిరేకంగా ఎన్టీఆర్‌పై తిరుగుబాటు చేయడం, ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టడం, తెలుగుదేశం పార్టీని కూడా సొంతం చేసుకోవడం 1995లో జరిగింది. 1984లో అధికారం కోల్పోయినప్పుడు ఎన్టీఆర్‌కు అండగా నిలబడి ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం పోరాడిన ప్రజలు.. 1995లో మాత్రం లక్ష్మీపార్వతి పాత్ర కారణంగా ఎన్టీఆర్‌ను పదవీచ్యుతుడ్ని చేసినా పట్టించుకోలేదు.

కేంద్రంలో కీలకంగా...

అధికారాన్ని కోల్పోయిన కొంత కాలానికే ఎన్టీఆర్ కన్నుమూయడం, 1996లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి గౌరవప్రదమైన సంఖ్యలో సీట్లు గెలిపించుకోగలగడంతో తెలుగు రాజకీయాల్లో చంద్రబాబు స్థానం సుస్థిరమైంది. 1978లోనే చంద్రబాబుతో పాటు ఇందిరా కాంగ్రెస్ తరఫున కాకుండా రెడ్డి కాంగ్రెస్ తరఫున తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన రాజశేఖరరెడ్డి సమ ఉజ్జీగా తెలుగునాట రాజకీయాలలో కీలక పాత్ర పోషించారు. కేంద్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పాటు కావడంలో చంద్రబాబు పాత్ర కీలకం. ఆ తర్వాత వాజపేయి నేతృత్వంలో కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటులో కూడా చంద్రబాబు కీలక పాత్ర పోషించారు. ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అప్పుడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాకుండా జాతీయ స్థాయిలో కూడా చంద్రబాబు తనదైన ముద్ర వేసుకున్నారు. జాతీయ రాజకీయాలతో పాటు రాష్ట్రంలో కూడా ఆయన కొంతకాలం కమ్యూనిస్టులతో, మరి కొంత కాలం భారతీయ జనతా పార్టీతో జట్టు కట్టారు. రాజకీయాలలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడానికి ఆయన తన వైఖరిని ఎప్పటికప్పుడు మార్చుకున్నారు. ఈ కారణంగానే రాజకీయ అవకాశవాది అన్న విమర్శను చంద్రబాబు ఎదుర్కోవలసి వచ్చింది. భారతీయ జనతా పార్టీకి కొంత కాలం దగ్గరగా ఉండటం, మరికొంత కాలం దూరంగా జరగడంతో జాతీయ రాజకీయాల్లో ఆయన ప్రతిష్ఠకు మచ్చ ఏర్పడింది. తన రాజకీయ పోకడలు, నిర్ణయాలపై చంద్రబాబు ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నారు. సందర్భాన్ని, పరిస్థితిని బట్టి నిర్ణయాలు తీసుకొని ఉండకపోతే ఇతరుల వలె తాను కూడా రాజకీయాల నుంచి ఎప్పుడో కనుమరుగయ్యే వాడినని విమర్శకులకు సమాధానంగా ఆయన చెబుతుంటారు. ఒక దశలో ప్రధానమంత్రి పదవి చేపట్టే అవకాశం వచ్చినా చంద్రబాబు కాదనుకున్నారు. జాతీయ స్థాయిలో కూడా ఉద్ధండ రాజకీయ నాయకులతో కలిసి పని చేసిన అనుభవం ఆయన సొంతం. కమ్యూనిస్టు ఉద్ధండులు జ్యోతి బసు, హరికిషన్ సింగ్ సుర్జీత్‌లతో పాటు భారతీయ జనతా పార్టీ అగ్రనాయకులు అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ అడ్వానీ వంటి వారు చంద్రబాబు మాటకు, నిర్ణయాలకు విలువ ఇచ్చేవారు. దేవెగౌడ, ఐకే గుజ్రాల్‌లను ప్రధానమంత్రులుగా చేయడంలోనూ, డాక్టర్ అబ్దుల్ కలాంను రాష్ట్రపతిగా నియమించడంలోనూ చంద్రబాబుది కీలక పాత్ర. 2019 ఎన్నికలకు ముందు ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తీవ్రంగా విభేదించిన చంద్రబాబు.. 2024 ఎన్నికల్లో తిరిగి ఆయనతోనే జత కట్టారు. నిజానికి 2024కు ముందు చంద్రబాబుతో చేతులు కలపడానికి ప్రధాని మోదీ అంతగా ఇష్టపడలేదు. అయితే ఆంధ్రప్రదేశ్ రాజకీయాల గురించి తెలంగాణకు చెందిన ఒక కీలక నాయకుడితో జరిపిన చర్చలు ప్రధాని మోదీపై ప్రభావం చూపాయి. 'ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు చంద్రబాబు జీరోగా కనిపించవచ్చు. ఈ ఎన్నికల్లో ఆయనకు 20 వరకు ఎంపీ స్థానాలు వస్తాయి. చంద్రబాబును రాష్ట్రంలో 40 శాతం మంది ప్రజలు వ్యతిరేకించవచ్చు కానీ జాతీయ స్థాయిలో ఆయన ఎటు నిలబడితే అటు బలం చేకూరుతుంది. ఈ ఎన్నికల్లో బీజేపీకి మెజారిటీ లభించదు. చంద్రబాబు గణనీయమైన సంఖ్యలో సీట్లు గెలుచుకుంటారు. ఆయన ఇండియా కూటమి వైపు మళ్లితే పరిస్థితిని ఊహించుకోండి' అని సదరు కీలక నేత ప్రధాని మోదీకి వివరించారు. ఈ కారణంగానే అని చెప్పలేం గానీ చంద్రబాబుతో స్నేహం విషయంలో ప్రధాని మోదీ తన మనసు మార్చుకోవడానికి ఇది కూడా ఒక కారణమని చెప్పవచ్చు.


విజన్.. ఓర్పు.. సహనం!

చంద్రబాబు రాజకీయాలను, నిర్ణయాలను వ్యతిరేకించే వారు రాష్ట్రంలోనే కాదు.. జాతీయ స్థాయిలోనూ ఉన్నారు. అయితే ఆయన పట్టుదలను, కృషిని ప్రశంసించనివారు అరుదుగా ఉంటారు. చంద్రబాబుకు తెలుగు, ఇంగ్లిషులో వాగ్ధాటి లేదు. అయినా అంతర్జాతీయ ప్రముఖుల మన్ననలను ఆయన చూరగొనగలిగారు. అభివృద్ధి విషయంలో ఆయనకు ఉన్న అంకితభావమే ఇందుకు కారణం. విజనరీగా పేరొందిన చంద్రబాబు.. అప్పుడు ప్రజలకు అందనంత దూరంలో పరుగెట్టేవారు. ఫలితంగా ఓటమిపాలవుతూ వచ్చారు. ఆయన విజన్‌ను అందుకోలేని ప్రజలు ఆయనను ఓడించారు. చంద్రబాబు రాజకీయాలను విమర్శించేవారు కూడా రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అది చంద్రబాబుతోనే సాధ్యం అని అంగీకరించక తప్పని పరిస్థితి. తక్షణ ప్రయోజనాలు, స్వల్పకాలిక ప్రయోజనాలు ఆశించే ప్రజలతో పాటు పార్టీ శ్రేణులు కూడా చంద్రబాబుతో మరీ అంత దూరదృష్టి ఎందుకు అని విభేదిస్తూ ఉంటారు. అయితే తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ స్థాపించినప్పటికీ ఆ పార్టీని కాపాడి నిలబెట్టింది మాత్రం చంద్రబాబే. 1995లో పార్టీ పగ్గాలు చేపట్టిన ఆయన పదిహేనేళ్లపాటు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ, ఇప్పటికీ కొనసాగుతున్నప్పటికీ మరో పదిహేనేళ్లపాటు ప్రతిపక్షంలోనూ ఉన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు– ఉమ్మడి రాష్ట్రంలోనూ, విభజిత ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఆయన ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు. ఎన్నో అవమానాలూ ఎదురయ్యాయి. పార్టీని కాపాడుకొనే క్రమంలో ఆయన ఎన్నో నిద్ర లేని రాత్రులు గడిపారు. భూదేవికి ఉన్నంత సహనం, ఓర్పు ఆయన సొంతం. అవమానాలను దిగమింగుకుంటూ ఆయన పార్టీని కాపాడుకున్నారు. సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకుంటూ ఆయన ఎదిగారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబుకు ఎదురైన అవమానాలు అన్నీ ఇన్నీ కావు. తన సతీమణిని నిండు సభలో అవమానించడంతో ఎన్నడూ లేని విధంగా వెక్కి వెక్కి ఏడ్చారు. చివరికి జైలు జీవితం కూడా గడపాల్సి వచ్చింది. రాజశేఖరరెడ్డి రాజకీయం వేరు.. జగన్‌రెడ్డి రాజకీయం వేరు అని గుర్తించి కోలుకోవడానికి ఆయనకు చాలా సమయమే పట్టింది. వాజపేయి, అడ్వానీ, జ్యోతిబసు, బిజూ పట్నాయక్, వీపీ సింగ్, దేవీలాల్ వంటి వారితో రాజకీయాలలో కలిసి నడిచిన చంద్రబాబు.. ఇప్పుడు జగన్‌రెడ్డి వంటి వ్యక్తితో రాజకీయం చేయాల్సి వస్తోంది. జగన్ వంటి సైకో మనస్తత్వం కలిగిన వ్యక్తితో రాజకీయాల్లో పోటీ పడాల్సి వచ్చినప్పుడు ఆయన సహజంగానే తొట్రుపడ్డారు. తనకు ఎదురైన చేదు అనుభవాలను దిగమింగుకొని పార్టీని కాపాడుకున్న ఆయన 2024 ఎన్నికల్లో కనీవినీ ఎరుగని మెజారిటీతో తిరిగి అధికారాన్ని చేపట్టారు.

> చంద్రబాబుకు ఉన్న ఒకే ఒక స్వార్థం అధికారంలో కొనసాగడం మాత్రమే. ఇందుకోసమే రాజకీయంగా పిల్లి మొగ్గలు వేస్తారు. అధికారాన్ని అభివృద్ధి కోసం ఉపయోగించి రాష్ట్ర చరిత్రలో తన పేరు చిరస్థాయిగా ఉండిపోవాలన్న కీర్తి కాంక్ష మాత్రం ఆయనకు మెండుగా ఉంది. అందుకే రాజధాని అమరావతిని అద్భుతంగా నిర్మించి ప్రజల గుండెల్లో నిలిచిపోవాలని ఆయన కలలుగంటున్నారు.

అందుకే రోబోగా మారి...

చంద్రబాబు వ్యక్తిగత వ్యవహార శైలిని విమర్శించేవారు ఎందరో ఉంటారు. ఆయన సాటి మనుషులతో ఆత్మీయంగా మసలుకోరు, యాంత్రికంగా ఉంటారు. సన్నిహితులు అనుకున్న వారి యోగక్షేమాలు కూడా ఆరా తీయరు. అలా అని ఇబ్బందుల్లో ఉన్నవారిని పూర్తిగా పట్టించుకోకుండా ఉండరు. విద్య, వైద్యం ఖర్చుల కోసం ఆయన ఎంతో మందికి ఆర్థిక సాయం చేశారు. అయితే రాజశేఖరరెడ్డి వలే చంద్రబాబు సహచరులతో కలివిడిగా ఉండరు. ఆయన భోజనం కూడా చేతులతో కలుపుకొని తినరు. స్పూన్‌తోనే తింటారు. అది కూడా పెదవులకు అంటకుండా తింటారు. నిన్న కాక మొన్న కడప జిల్లాలోని ఒంటిమిట్ట రామాలయానికి వెళ్లినప్పుడు అక్కడ అందించిన ప్రసాదాన్ని కూడా పూర్తిగా తినలేదు. మొదటిసారి రెండు చెంచాల ప్రసాదం తీసుకొని మిగతాది తన సతీమణి భువనేశ్వరికి ఇచ్చేశారు. రెండవసారి మరో ప్రసాదం ఇవ్వగా అది కూడా ఒక స్పూన్ తీసుకొని మిగతాది భువనేశ్వరికి ఇవ్వబోగా తనకు వద్దని ఆమె వారించారు. దీంతో అటూ ఇటూ చూసి పక్కనున్న వారికి ఇచ్చేశారు. మామూలుగా అయితే మనం మొత్తం ప్రసాదం తినేస్తాం. చంద్రబాబు మాత్రం తూకం వేసుకొని తింటారు. ఇలా చేయడం చూసే వారిలో కొందరికి నచ్చకపోవచ్చు. ఒకటి మాత్రం నిజం. చంద్రబాబు అనే వ్యక్తికి వ్యక్తిగత జీవితం ఉండదు. అవసరానికి మాత్రమే ఆయన తింటారు, నిద్రపోతారు. భార్యా పిల్లలతో కలిసి సరదాగా హోటల్‌కు వెళ్లి భోజనం చేసిన సందర్భాలు ఒకటో రెండో ఉంటాయంతే. చంద్రబాబు మెకానికల్‌గా ఎలా ఉంటారు? ఎందుకుంటారు? అంటే ఆయన కూడా కారణం చెప్పలేరు. స్వతహాగా అతి జాగ్రత్తపరుడు కావడం వల్లనే ఆయన ఏ ఒక్కరినీ పూర్తిగా నమ్మరని భావించవచ్చు. ఒకప్పుడు చంద్రబాబు ఇలా ఉండేవారు కాదు. ఎన్టీఆర్ అంటే ఆయనకు భయం, గౌరవం. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అల్లుడిగా చొరవ తీసుకొని కలిసేవారు కాదు. ఎన్టీఆర్ నుంచి పిలుపు వచ్చినప్పుడే వెళ్లేవారు. ఆయన మూడ్‌ను బట్టి కలుసుకొనేవారు. 1995లో ముఖ్యమంత్రి అయిన తర్వాత చంద్రబాబులో అనేక మార్పులు వచ్చాయి. అతి జాగ్రత్త ఆయనను కమ్మేసింది. పిన్న వయసులోనే ముఖ్యమంత్రి కావడంతో రాజకీయాలలో తన స్థానాన్ని పదిలపరచుకోవడం కోసం ఆయన దిగని మెట్లు, ఎక్కని మెట్లు లేవు. ఈ క్రమంలోనే ఆయన తనను తాను రోబోగా మార్చుకున్నారు. ఆయన గుండె పొరల్లో తడి లేదా? అంటే ఉంటుంది. అయితే ఇతరుల వలే దాన్ని ఆయన ప్రదర్శించరు. ఎవరికైనా సాయం చేసినా ఆ విషయం ఇంకెవరికీ చెప్పవద్దంటారు. స్వగ్రామం నారావారిపల్లెకు చెందిన ఎంతోమందికి సాయం చేశారు. అయితే ఈ విషయం ఆయన చెప్పుకోరు. సహాయం పొందినవాళ్లను కూడా చెప్పుకోనివ్వరు. ఈ విషయం తెలియని చాలా మంది రాజశేఖరరెడ్డి వలె చంద్రబాబు ఉదారంగా సహాయం చేయరని అంటారు. తనకు తానుగా అవతలి వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకోరు గానీ, నోరు తెరిచి అడిగిన వారికి తన శక్తి మేర సహాయం చేస్తూ ఉంటారు. ఈ కోణం తెలియని చాలా మంది ఆయనను విమర్శిస్తుంటారు. చంద్రబాబు వద్ద సహాయం పొందిన కొంత మంది ఆ తర్వాత ఆయనను మోసం చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయినా అవేమీ ఆయన పట్టించుకోరు. పార్ట్ ఆఫ్ ద గేమ్ అని అనుకుంటారు.



అభివృద్ధి కాంక్ష

చంద్రబాబువి అవకాశవాద రాజకీయాలు అయివుండవచ్చు గానీ, తెలుగునాట ఇంత సుదీర్ఘకాలం కీలక పాత్ర పోషిస్తున్నారంటే ఆయన ఎప్పటికప్పుడు వైఖరులు మార్చుకోవడం ప్రధాన కారణం. రాజకీయాల్లో కక్షలు కార్పణ్యాలను చంద్రబాబు నమ్ముకోలేదు. 1996లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కడప పార్లమెంటు స్థానానికి పోటీ చేసిన రాజశేఖరరెడ్డిని ఓడించే అవకాశం ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుకు వచ్చింది. అయితే చివరి నిమిషంలో ఆయన మనసు మార్చుకున్నారు. దీంతో ఐదారు వేల ఓట్ల స్వల్ప మెజారిటీతో రాజశేఖరరెడ్డి గెలిచారు. అలాంటి చంద్రబాబును గత ఎన్నికల్లో ఓడించడానికి ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌రెడ్డి చేయని ప్రయత్నం లేదు. ఈ కారణంగానే రాష్ట్రమంతటా కూటమి సునామీ సృష్టించినా కుప్పంలో చంద్రబాబు మెజారిటీ 45 వేలకే పరిమితం అయింది. రాజశేఖరరెడ్డితో రాజకీయం చేయడం వేరు, ఆయన కుమారుడు జగన్‌రెడ్డితో రాజకీయం చేయడం వేరు అని చంద్రబాబు గుర్తించడానికి చాలా సమయం పట్టింది.. పడుతోంది. జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తన అధికారాన్ని తనపై ఉన్న కేసులలో విచారణ ముందుకు సాగకుండా ఉండటానికి ఉపయోగించుకోగా ఇప్పుడు చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి కోసం వాడుతున్నారు. కేంద్రంలో తనకు ఉన్న పలుకుబడితో రాష్ట్రానికి నిధులు, పథకాలు తెచ్చుకోవడానికి మాత్రమే ఉపయోగిస్తున్నారు. నరేంద్ర మోదీ మూడవసారి ప్రధానమంత్రి అవడానికి చంద్రబాబు మద్దతు కీలకం అయినప్పటికీ ఆయన వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాలకు తన పలుకుబడిని వాడటం లేదు. ఆయనకు ఉన్న ఒకే ఒక స్వార్థం అధికారంలో కొనసాగడం మాత్రమే. ఇందుకోసమే రాజకీయంగా పిల్లి మొగ్గలు వేస్తారు. అధికారాన్ని అభివృద్ధి కోసం ఉపయోగించి రాష్ట్ర చరిత్రలో తన పేరు చిరస్థాయిగా ఉండిపోవాలన్న కీర్తి కాంక్ష మాత్రం ఆయనకు మెండుగా ఉంది. అందుకే రాజధాని అమరావతిని అద్భుతంగా నిర్మించి ప్రజల గుండెల్లో నిలిచిపోవాలని ఆయన కలలుగంటున్నారు. హైదరాబాద్ హైటెక్ సిటీ భవనాన్ని కొండ ప్రాంతమైన మాదాపూర్‌లో నిర్మించినప్పుడు కూడా ఇప్పటి లాగే విమర్శలు ఎదుర్కొన్నారు. అయితే అప్పుడు ఆయన వేసిన పునాది హైదరాబాద్ విశ్వవ్యాప్తంగా గుర్తింపు పొందడానికి కారణం అయింది. రాజధాని అమరావతికి అంత భూమి ఎందుకు? ఇంత భూమి ఎందుకు? అని విమర్శిస్తున్న వారికి చంద్రబాబు విజన్ అర్థం కాదు. అందుకే భావి తరాల గురించి ఆలోచిస్తున్న ఆయన విమర్శల పాలవుతున్నారు. అధికారం ఎందుకు? అంటే అభివృద్ధి కోసమే అని చంద్రబాబు నమ్ముతుండగా, దోచుకోవడానికి అని జగన్‌రెడ్డి నమ్ముతారు. అందుకే జగన్ పేదలకు సహాయం పేరిట తాయిలాలు ఇచ్చి తెర వెనుక దోపిడీకి తెగబడ్డారు. అలాంటి మనస్తత్వం ఉన్న వారు అందరూ జగన్ చుట్టూ చేరారు. ఇప్పుడు అధికారం కోల్పోయిన జగన్ అండ్ కోలో భయం లేదు. ఎందుకంటే చంద్రబాబు కక్షపూరితంగా వ్యవహరించరన్న ధీమానే! ఈ కారణంగానే అధికార మార్పిడి జరిగి ఏడాది కూడా పూర్తి కాకుండానే జగన్ అండ్ కో నోటికి పని చెబుతున్నారు. నిజానికి ఇప్పుడు రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్నారన్న సందేహం తెలుగు తమ్ముళ్లలో ఏర్పడటానికి కారణం లేకపోలేదు. వైసీపీకి చెందినవారు రొమ్ము విరుచుకొని తిరుగుతుండగా, జగన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే అన్న భయంతో తెలుగుదేశం వాళ్లు బిక్కుబిక్కుమంటున్నారు. ఒక విజనరీకి, ఒక పాలెగాడికి మధ్య ఉన్న తేడా వల్లనే ఈ పరిస్థితి ఏర్పడింది. జగన్‌రెడ్డి హయాంలో మద్యం కుంభకోణంలో ఏం జరిగిందో అందరికీ తెలుసు. నాసిరకం మద్యం అమ్మి ఎంతో మంది ప్రాణాలు తీశారు. వేల కోట్లు దోచుకున్నారు. మద్యం కుంభకోణం జరిగిన తీరు చూసి సిట్ అధికారులు ఆశ్చర్యపోతున్నారు. కుంభకోణానికి పాల్పడటం వేరు, ఇంత వినూత్నంగా, వ్యవస్థీకృతంగా నేరం చేయడం ఇప్పుడే చూస్తున్నామని ఒక అధికారి పేర్కొనడం పరిస్థితి తీవ్రతను చెబుతోంది. ఈ వ్యవహారం నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి జగన్‌రెడ్డికి చెందిన రోత మీడియా దొంగే దొంగ అని అరుస్తున్నట్టుగా కథనాలు వండి వారుస్తోంది. 2014–2019 మధ్య కాలంలో వేల కోట్లు దోచుకున్నారని నిందలు వేస్తున్నారు. ఇంతకంటే బరితెగింపు ఉండదేమో. జగన్‌రెడ్డి హయాంలో జరిగిన మద్యం కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ అంతా రాజ్ కసిరెడ్డి అని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి చెబుతున్నారంటే అప్పుడు ఏం జరిగిందో అర్థం చేసుకోవచ్చు. రాజ్ కసిరెడ్డి ఒక ఇంటెలిజెంట్ క్రిమినల్ అని, తననే మోసం చేశాడని విజయసాయిరెడ్డి వాపోవడం చూశాం. అంటే, తానే ఒక ఇంటెలిజెంట్ క్రిమినల్‌ను అయితే రాజ్ కసిరెడ్డి తననే మోసం చేశాడన్న ఆవేదన విజయసాయిరెడ్డి మాటల్లో వ్యక్తం అవుతోంది. హేమాహేమీలతో రాజకీయం చేసి రాణించిన చంద్రబాబునాయుడు ఇప్పుడు ఇలాంటి ఇంటెలిజెంట్ క్రిమినల్స్‌తో తలపడాల్సి రావడమే ఆయన రాజకీయ జీవితంలో అత్యంత విషాదమని చెప్పవచ్చు. తనను తాను క్రిమినల్‌గా మార్చుకోలేక, మరోవైపు క్రిమినల్స్‌ను కట్టడి చేయలేక చంద్రబాబు సతమతం అవుతున్నారు. 75వ పుట్టిన రోజు జరుపుకొంటున్న ఆయనలో ఉత్సాహం, శక్తి సన్నగిల్లలేదు. పని రాక్షసుడిగా పేరొందిన ఆయనకు అలసట తెలియదు. అయితే క్రిమినాలజీలో ఆరితేరిన వారిని ఎదుర్కొనే క్రమంలో ఆయన కొన్ని సందర్భాలలో విఫలం అవుతున్నారు. క్రిమినల్స్‌ను కట్టడి చేయడం ముఖ్యమే గానీ రాష్ట్రాన్ని కక్షలు, కార్పణ్యాలకు నిలయంగా మార్చకూడదని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకే ఆయన ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబు అవసరం రాష్ట్రానికి ఉందా? రాష్ట్ర అవసరం చంద్రబాబుకు ఉందా? అని ప్రజలు ఆలోచించుకోవాలి. భవిష్యత్తు గురించి ఆలోచించేవారు చంద్రబాబుకు అండగా నిలబడి రాష్ట్రాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తారని ఆశిద్దాం. చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు చెబుదాం!

> చంద్రబాబు రాజకీయాలను, నిర్ణయాలను వ్యతిరేకించేవారు రాష్ట్రంలోనే కాదు.. జాతీయ స్థాయిలోనూ ఉన్నారు. అయితే ఆయన పట్టుదలను, కృషిని ప్రశంసించని వారు అరుదుగా ఉంటారు. చంద్రబాబుకు తెలుగు, ఇంగ్లిషులో వాగ్ధాటి లేదు. అయినా అంతర్జాతీయ ప్రముఖుల మన్ననలను ఆయన చూరగొనగలిగారు. అభివృద్ధి విషయంలో ఆయనకు ఉన్న అంకితభావమే ఇందుకు కారణం. విజనరీగా పేరొందిన చంద్రబాబు.. అప్పుడు ప్రజలకు అందనంత దూరంలో పరుగెట్టే వారు. ఫలితంగా ఓటమిపాలవుతూ వచ్చారు. ఆయన విజన్‌ను అందుకోలేని ప్రజలు ఆయనను ఓడించారు. చంద్రబాబు రాజకీయాలను విమర్శించేవారు కూడా రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అది చంద్రబాబుతోనే సాధ్యం అని అంగీకరించక తప్పని పరిస్థితి.

> ఒక దశలో ప్రధానమంత్రి పదవి చేపట్టే అవకాశం వచ్చినా చంద్రబాబు కాదనుకున్నారు. జాతీయ స్థాయిలో ఉద్ధండ రాజకీయ నాయకులతో కలిసి పనిచేసిన అనుభవం ఆయన సొంతం. కమ్యూనిస్టు ఉద్ధండులు జ్యోతి బసు, హరికిషన్ సింగ్ సుర్జీత్‌లతో పాటు భారతీయ జనతా పార్టీ అగ్రనాయకులు వాజపేయి, అడ్వానీ వంటి వారు చంద్రబాబు మాటకు, నిర్ణయాలకు విలువ ఇచ్చేవారు. దేవెగౌడ, గుజ్రాల్‌లను ప్రధానమంత్రులుగా చేయడంలోనూ, డాక్టర్ అబ్దుల్ కలాంను రాష్ట్రపతిగా నియమించడంలోనూ చంద్రబాబుది కీలక పాత్ర.

భారతీయతకు విశ్వగౌరవం

భారతదేశం భౌగోళికంగా ఒక దేశమే కావొచ్చు. కానీ ఇది అనేక సంస్కృతుల, భాషల, సంప్రదాయాల సమ్మేళనం. మన దేశ చరిత్ర చూసినప్పుడు, వేలాది సంవత్సరాల నాటి జ్ఞాన సంపద, తత్త్వ సారాలు కనిపిస్తాయి. మనం చెప్పుకునే రామాయణం, మహాభారతం, ఉపనిషత్తులు, నాట్యశాస్త్రం, భగవద్గీత వంటి గ్రంథాలు కేవలం మతపరమైన రచనలు కావు. అవి జీవన పాఠాలు. భారతీయత అనే భావనను నిర్వచించే మూలస్తంభాలు. ఈ సాంస్కృతిక సారస్వతానికి తాజాగా యునెస్కో ఇచ్చిన గుర్తింపు మన దేశానికి మాత్రమే కాక, ప్రపంచ మానవ సమాజానికి ఒక గొప్ప సందేశాన్ని ఇస్తోంది. భగవద్గీతను, నాట్యశాస్త్రాన్ని ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తించడం ద్వారా భారతీయ విలువలకు, కళలకు అంతర్జాతీయ గౌరవం దక్కింది.

భగవద్గీతను ఒక మతపుస్తకంగా చూడటం అన్యాయమే. అదొక తత్త్వశాస్త్ర గ్రంథం. జీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలకు ఆత్మవిశ్వాసంతో, ధర్మబద్ధంగా ఎలా స్పందించాలో తెలిపే మార్గదర్శి. గీతలో అర్జునుడు తన కర్తవ్యం విషయంలో సందిగ్ధంలో పడినప్పుడు, శ్రీకృష్ణుడు ఇచ్చిన ఉపదేశం కేవలం ఆ యుద్ధానికి మాత్రమే సంబంధించినది కాదు. అది యుగయుగాలుగా అన్ని తరాల మానవులకు వర్తించగల సందేశం. 'కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన' అనే వాక్యం ఎప్పటికీ మారని తత్త్వాన్ని తెలియజేస్తుంది. మనం ఫలితాల కోరిక లేకుండా, నైతికతను అనుసరించి కర్మ చేయాలని చెప్పిన ఈ సిద్ధాంతం ప్రపంచవ్యాప్తంగా మనుషుల జీవితాలను మార్చగల సామర్థ్యం కలిగి ఉంది. ఇప్పుడు ప్రపంచంలోని అనేక విశ్వవిద్యాలయాల్లో గీతాపఠనం ఒక తత్త్వశాస్త్ర అధ్యయనంగా మారింది. అది మతపరంగా కాకుండా, తాత్వికంగా, జీవన విలువల పరంగా ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. ఈ దృష్టితో యునెస్కో దీన్ని ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చింది. ఇది భారతీయతకు వచ్చిన గౌరవమే కాక, ప్రపంచానికి మన జ్ఞాన సంపదను అర్థం చేసుకునే అవకాశం కూడా. గీతలోని ఉపదేశాలు విశ్వ మానవ విలువలకు దగ్గరగా ఉండటం వల్ల దీన్ని ఒక మానవతా గ్రంథంగా భావిస్తున్నారు.

> భారతీయత అనేది మాటల్లో చెప్పే భావం కాదు. అది అనుభవంలో, ప్రవర్తనలో, జీవనశైలిలో ప్రత్యక్షమవుతుంది. భగవద్గీతలోని ధర్మబద్ధతను మన వృత్తిజీవితంలో పాటించాలి. నాట్యశాస్త్రంలోని కళాసౌందర్యాన్ని మన వ్యక్తిత్వంలోనూ కలుపుకోవాలి. మన జ్ఞాన సంపదను మనం గౌరవిస్తే, ప్రపంచం కూడా గౌరవిస్తుంది.



నాట్యశాస్త్రం విషయానికి వస్తే, ఇది కేవలం నాట్యకళకు సంబంధించిన పుస్తకం కాదు. ఇది మన కళా సంపదకు మూలమైన శాస్త్రరూపం. నాట్యం అంటే శరీరంతో చేసే విన్యాసాలు మాత్రమే కాదు. అది భావాలు, భావోద్వేగాలు, తత్త్వాలు అన్నిటినీ సమన్వయపరిచే ఒక సమగ్ర కళ. హస్త ముద్రలు, నవరసాలు, సంగీతమూ, నృత్యంతో కలసి ఒక సందేశాన్ని ఎలా తెలియజేయాలో నాట్యశాస్త్రం స్పష్టంగా వివరిస్తోంది. భారతదేశంలోని అనేక నాట్య రూపాలు– భరతనాట్యం, కూచిపూడి, కథక్, ఒడిస్సీ– అన్నింటికీ నాట్యశాస్త్రమే మూలంగా ఉంది. ఇవి ప్రాంతీయ కళలు మాత్రమే కాదు. ప్రతి నాట్య రూపకంలోనూ భావప్రకటన, శరీరచలనం, సంగీత సామరస్యం ఉన్నాయి.

ఈ రెండు గ్రంథాలకు యునెస్కో గుర్తింపు లభించడానికి వెనుక అనేక శ్రమలు ఉన్నాయి. భారత ప్రభుత్వం, ముఖ్యంగా ఇటీవల మోదీ ప్రభుత్వంలో, భారతీయ సంస్కృతి మరియు సంప్రదాయాల ప్రచారానికి పెద్దపీట వేసింది. విదేశాంగ శాఖ, యునెస్కో సంస్థలతో సమన్వయం, అంతర్జాతీయ వేదికలపై భారత ప్రతినిధుల అవగాహన, ఇతర దేశాల మద్దతు– ఇవన్నీ ఈ గుర్తింపునకు కారణమయ్యాయి. ఈ గుర్తింపు మనకెంతో గర్వాన్ని కలిగించినప్పటికీ, ఇది ఒక బాధ్యతను కూడా గుర్తుచేస్తోంది. మనం ఈ సంపదను కాపాడాలి. యువతకు ఈ జ్ఞానాన్ని చేరవేయాలి. మన విద్యా వ్యవస్థలో ఈ అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. చిన్నతనం నుంచే భగవద్గీతలోని తాత్విక భావాలను, నాట్యకళలోని సున్నితత్వాన్ని, మన సంప్రదాయాల విలువను పిల్లలకు నేర్పాలి. ఇది కేవలం పాఠ్యాంశంగా కాకుండా, ఒక జీవన విధానంగా ఉండాలి.

మనకు కూచిపూడి అనే ప్రాచీన నాట్యకళ ఉంది. ఇది నాట్య శాస్త్రానికి ప్రాణం. కానీ, మనం ఈ కళను ఎంతవరకు సంరక్షిస్తున్నాం? అనే ప్రశ్న మనల్ని కాసేపు ఆలోచనలో పడేస్తుంది. ప్రభుత్వాల ప్రోత్సాహం తక్కువగా ఉండటం, పరిశోధనలకు సరైన వనరులు లేకపోవడం వల్ల, మన కళలు కనుమరుగవుతున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నాట్య పాఠశాలలు, కళా విశ్వవిద్యాలయాలు, పరిశోధనా కేంద్రాలను స్థాపించాలి. కూచిపూడి నాట్యకళను ప్రపంచానికి తెలియజేయగల ప్రణాళికలను తయారు చేయాలి.ఇప్పటి వరకు గీత, నాట్యశాస్త్రం లాంటి అంశాలను పాశ్చాత్య దేశాలు చాలాసార్లు 'పౌరాణిక రచనలు', లేదా 'తక్కువ విలువ ఉన్న విషయాలు'గా చూశాయి. కానీ ఇప్పుడు అదే ప్రపంచం వాటిని శాస్త్రీయంగా అంగీకరిస్తోంది. ఇది ఒక పెద్ద సాంస్కృతిక మార్పు. ప్రస్తుత గుర్తింపు కేవలం ఒక పురస్కారం కాదు. గీతా, నాట్యశాస్త్రం లాంటి గ్రంథాల పరిరక్షణ మనకు లభించిన అవకాశంగా కాకుండా, ఒక కర్తవ్యంగా భావించాలి. భారతీయత అనేది మాటల్లో చెప్పే భావం కాదు. అది అనుభవంలో, ప్రవర్తనలో, జీవనశైలిలో ప్రత్యక్షమవుతుంది. గీతలోని ధర్మబద్ధతను మన వృత్తిజీవితంలో పాటించాలి. నాట్యశాస్త్రంలోని కళాసౌందర్యాన్ని మన వ్యక్తిత్వంలోనూ కలుపుకోవాలి. మనం మన జ్ఞాన సంపదను మనం గౌరవిస్తే, ప్రపంచం కూడా గౌరవిస్తుంది. విద్య, పరిశోధన, కళ, తత్త్వశాస్త్రం– అన్నింటిలో మన సంపదను అర్థవంతంగా వినియోగించాలి. అప్పుడు మాత్రమే ఈ యునెస్కో గుర్తింపు సార్థకం అవుతుంది.

▪ అప్పన్న గొనప

నేడు, రేపు వర్షాలు

- జనగామ జిల్లా నర్మెటలో వడగండ్ల వాన బీభత్సం
- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల వర్షాలు

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)

రాష్ట్రంలో ఆది, సోమవారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆదివారం వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాలతో పాటు సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశముందని వివరించింది. కాగా, రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయి. పొద్దంతా తీవ్రమైన ఎండలు కాయడం.. సాయంత్రానికి వానలు పడటం.. గత కొద్దిరోజులుగా పరిపాటిగా మారింది. శనివారం కూడా అదే పరిస్థితి కనిపించింది. పగటి ఉష్ణోగ్రతలు 40-44 డిగ్రీల వరకు నమోదవ్వగా.. సాయంత్రం పలుచోట్ల వానలు కురవడంతో వాతావరణం కాస్త చల్లబడింది. ఇక ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా 43.8 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది. కరీంనగర్ జిల్లా మానకొండూర్‌లో 43.4, సిరిసిల్ల జిల్లా కోనరావుపేట, ఇల్లంతకుంట, నిజామాబాద్ జిల్లాలో 42.3 డిగ్రీలు నమోదైంది. జనగామ జిల్లా నర్మెట మండలంలో ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. ఆగపేట, గండిరామవరం, వెల్దండ, అమ్మాపురం, మచ్చుపహడ్, హన్మంతాపూర్, బొమ్మకూరు తదితర గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. విద్యుత్తు తీగలు, స్తంభాలపై చెట్లు విరిగిపడి కొన్నిచోట్ల కరెంట్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. చాలాచోట్ల కోతకు వచ్చిన వరి పంట నేలవాలి ధాన్యం రాలిపోయింది. వెల్దండలోని ఓ కొనుగోలు కేంద్రంలో క్వింటాళ్ల కొద్దీ ధాన్యం కొట్టుకుపోవడంతో రైతులు కన్నీరుమున్నీరయ్యారు. ఇటు గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వానలు పడ్డాయి.



జనగామ జిల్లా వెల్దండలోని కొనుగోలు కేంద్రంలో వర్షానికి కొట్టుకుపోయిన ధాన్యం

తిరుమల కిటకిట

- వారాంతం, పరీక్ష ఫలితాల నేపథ్యంలో పెరిగిన రద్దీ

తిరుమల, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): తిరుమలలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. వేసవి సెలవులు, వివిధ పరీక్షల ఫలితాల వెల్లడితో పాటు వారాంతం కావడంతో ఉదయం నుంచి భక్తుల రాక పెరిగింది. వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లోని 31 కంపార్టుమెంట్లతో పాటు నారాయణగిరిలోని నాలుగు షెడ్లలో సర్వదర్శన భక్తులు నిండిపోయారు. వీరికి దాదాపు 18 గంటల దర్శన సమయం పడుతోంది. ఇక స్లాటెడ్ టోకెన్లు, టికెట్లు కలిగిన భక్తులకు కూడా మూడు నుంచి నాలుగు గంటల దర్శన సమయం పడుతోంది. రద్దీ పెరిగిన క్రమంలో గదులకు డిమాండ్ పెరిగింది. గదుల కోసం భక్తులు రెండుమూడు గంటల క్యూలైన్లలో నిరీక్షించాల్సి వస్తోంది. తలనీలాలు సమర్పించే కల్యాణకట్టలు కూడా రద్దీగా మారాయి. భక్తుల రాక పెరిగిన క్రమంలో శ్రీవారి ఆలయ ప్రాంతంతో పాటు మాడవీధులు, అఖిలాండం, లడ్డూ కేంద్రం, అన్నప్రసాద భవనం కిటకిటలాడుతున్నాయి. ఆదివారం కూడా రద్దీ కొనసాగే అవకాశముంది.

స్వచ్ఛభారత్ మిషన్‌కు 516.40 కోట్లు మంజూరు

- ఆమోదం తెలిపిన మంత్రి సీతక్క



హైదరాబాద్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్‌కు రూ.516.40 కోట్లు మంజూరు చేసింది. సంబంధిత దస్త్రంపై మంత్రి సీతక్క శనివారం సంతకం చేశారు. ఈ నిధుల్లో కేంద్ర వాటా 60 శాతం కాగా, రాష్ట్ర వాటా 40 శాతం ఉంటుంది. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా పనులు చేపట్టేలా రాష్ట్రప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. ఈ ఏడాదిలో గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛ భారత్ నిధులతో వ్యక్తిగత, సామూహిక మరుగుదొడ్లు నిర్మించనుంది. రాష్ట్రంలో దాదాపు 1,90,166 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సన్నద్ధమైంది. ఒక్కో నిర్మాణానికి రూ.12వేల చొప్పున రూ.228.19 కోట్లు వీటి కోసం కేటాయించింది. అంతేకాకుండా పర్యాటక, మతపరమైన ప్రదేశాలు, మార్కెట్ స్థలాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, బస్‌స్టాండ్లు, మండల కేంద్రాల్లో సామూహిక మరుగుదొడ్లు నిర్మించనుంది ఒక్కో నిర్మాణానికి రూ.3 లక్షల చొప్పున మొత్తం 410 నిర్మాణాలకు రూ.12.30 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. మొట్టమొదటి సారిగా గ్రామాల్లో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్, మెటీరియల్ రికవరీ ఫెసిలిటీస్ యూనిట్లు నెలకొల్పేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఒక్కో యూనిట్‌కు రూ.64 లక్షల చొప్పున కేటాయించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మొదటి దశలో రాష్ట్రవ్యాప్తంగా 100 యూనిట్లు నిర్మించేందుకు రూ.64 కోట్లు స్వచ్ఛ భారత్ మిషన్ నిధులు విడుదల చేసింది. గ్రామాల్లో కంపోస్టు గుంతలు నిర్మించనుండగా, ఒక్కో యూనిట్‌కు రూ.1.50లక్షల చొప్పున నిధులు మంజూరు చేసింది. వ్యక్తిగత ఇంకుడు గుంతల కోసం ఒక్కో యూనిట్‌కు రూ.6,500 చొప్పున నిధులు కేటాయించింది. ఒక్కో దానికి రూ.92,747 చొప్పున మొత్తం 10,200 సామూహిక ఇంకుడు గుంతలను నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది.

వైద్య ప్రొఫెసర్ల నియామకానికి బ్రేక్

ఆగిన 612 అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీ.. తేలని అడిషనల్ డీఎంఈల పదోన్నతి.. జీఏడీ వద్ద 3 నెలలుగా ఫైల్ పెండింగ్

- మెడికల్ కాలేజీల్లో 50%పైగా ఫ్యాకల్టీ ఖాళీలు

హైదరాబాద్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ వైద్య కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి బ్రేక్ పడింది. అదనపు వైద్య విద్య సంచాలకుల (అడిషనల్ డీఎంఈ)పదోన్నతులు చేపట్టకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని తెలుస్తోంది. అడిషనల్ డీఎంఈ పదోన్నతుల ఫైల్ 3 నెలలుగా సాధారణ పరిపాలన శాఖ వద్ద ఉంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని సర్కారీ మెడికల్ కాలేజీల్లో 612 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నియామకానికి ఆర్థిక శాఖ ఇప్పటికే అనుమతినిచ్చింది. వాటిని మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా చేపట్టాలని ఆదేశించింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. ఈ నెల చివరి నాటికి అది ముగుస్తుంది. అనంతరం మే మొదటి వారంలో ఆ 612 పోస్టుల భర్తీకి మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంది. సచివాలయ ఉన్నతాధికారులు, వైద్య విద్య సంచాలకుల కార్యాలయ వర్గాలు సైతం ఈ విషయాన్ని ధ్రువీకరించాయి. రాష్ట్రంలో 34 ప్రభుత్వ వైద్య కళాశాలలున్నాయి. వాటిలో 50 శాతానికిపైగా అసిస్టెంట్, అసోసియేట్, ప్రొఫెసర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులను పదోన్నతి ద్వారానే భర్తీ చేస్తారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను నియామక ప్రక్రియ ద్వారా చేపడతారు. అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నాలుగేళ్లు పనిచేస్తే అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి లభిస్తుంది. అసోసియేట్‌గా మూడేళ్లు పని చేస్తే ప్రొఫెసర్‌గా పదోన్నతి కల్పిస్తారు. ప్రొఫెసర్‌గా ఐదేళ్లు పని చేస్తే అడిషనల్ డీఎంఈ పదోన్నతికి అర్హత వస్తుంది. వైద్య కళాశాలల్లో ఏర్పడే ఖాళీల ఆధారంగా ఈ పదోన్నతులను చేపడతారు. తెలంగాణలో 2022-24 మధ్య కాలంలో కొత్తగా 25 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అనుమతులు వచ్చాయి. పెరిగిన కళాశాలలకు అనుగుణంగా నియామకాలు చేపట్టలేదు. అప్పటికే పనిచేస్తున్న అధ్యాపకులకు అర్హతల ఆధారంగా వెంట వెంటనే పదోన్నతులు కల్పించారు.

పదోన్నతులకు, నియామకాలకు లింకు..

ప్రభుత్వ వైద్య కళాశాలలకు ప్రిన్సిపాల్స్, వాటి అనుబంధ ఆస్పత్రులకు సూపరింటెండెంట్స్‌గా అడిషనల్ డీఎంఈ హోదా ఉన్న వారినే నియమించాలన్న నిబంధన ఉంది. ప్రొఫెసర్‌గా ఐదేళ్లపాటు పనిచేసిన వారికి ఏడీఎంఈ పదోన్నతులకు అర్హత వస్తుంది. ప్రస్తుతం తెలంగాణలో 17 మందే అడిషనల్ డీఎంఈలు ఉన్నారు. వారంతా ఆయా కాలేజీలు, బోధనాస్పత్రులకు ప్రిన్సిపాల్స్, సూపరింటెండెంట్స్‌గా వ్యవహరిస్తున్నారు. 64 పోస్టులకు గాను 17 మందే ఉండటంతో మిగిలిన 47 అడిషనల్ డీఎంఈ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో మెజారిటీ మెడికల్ కాలేజీలు, బోధనాస్పత్రుల్లో ప్రిన్సిపాల్స్, సూపరింటెండెంట్స్‌గా ఇన్‌చార్జ్‌లనే నియమించారు. ప్రస్తుతం అడిషనల్ డీఎంఈ పదోన్నతుల ఫైల్ జీఏడీ వద్ద ఉంది. జీఏడీ డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ(డీపీసీ) పెట్టి పదోన్నతులు కల్పించాలి. కానీ 3 నెలలుగా జీఏడీ వద్ద పదోన్నతుల ఫైల్ పెండింగ్‌లో ఉంది. అది క్లియర్ అయితేనే ప్రొఫెసర్ వెకెన్సీలు ఏర్పడతాయి. ఆ ఖాళీలను సీనియర్ అసోసియేట్ ప్రొఫెసర్లతో భర్తీ చేస్తారు. అసోసియేట్ ప్రొఫెసర్లు.. ప్రొఫెసర్‌గా పదోన్నతులపై వెళితే.. ఖాళీ అయిన అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులను సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్లతో భర్తీ చేస్తారు. అప్పుడు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల ఖాళీలు వెల్లడవుతాయని, వాటి భర్తీకి మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ ఇస్తుందని ఉన్నతాధికారులు చెబుతున్నారు.

పదోన్నతులను వెంటనే చేపట్టాలి



వైద్య విద్య సంచాలకుల పరిధిలోని అడిషనల్ డీఎంఈ పదోన్నతులను వెంటనే చేపట్టాలి. ఇప్పటికే పలుమార్లు మా సంఘం తరపున వైద్య మంత్రి దామోదర రాజనర్సింహ, ఆరోగ్య శాఖ కార్యదర్శికి విజ్ఞప్తి చేశాం. అవి చేపడితేనే కింది స్థాయిలో ఖాళీలు తేలతాయి. అప్పుడే రిక్రూట్‌మెంట్‌కు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం మెజారిటీ కాలేజీలు, బోధనాస్పత్రుల్లో రెగ్యులర్ ఏడీఎంఈలు లేక ఇన్‌చార్జ్‌లతో నెట్టుకొస్తున్నారు. అలాగే ప్రజారోగ్య సంచాలకుల పరిధిలో రెగ్యులర్ డీహెచ్, సివిల్ సర్జన్స్, తెలంగాణ వైద్యవిధాన పరిషత్ పరిధిలో ప్రోగ్రామ్ ఆఫీసర్స్, డీసీహెచ్‌ఎస్ పోస్టుల పదోన్నతులనూ వెంటనే చేపట్టాలి. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు దాటినా టీవీవీపీలో ఒక్క ప్రమోషన్ చేపట్టకపోవడం అన్యాయం.

- డాక్టర్. బి.నరహరి, అధ్యక్షుడు,

సచివాలయం భద్రత పెంపు!

హైదరాబాద్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సచివాలయం పూర్తి నిఘా నీడలోకి వచ్చింది. సెక్రటేరియట్‌లో కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా మరింత పటిష్ఠం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవల సచివాలయానికి నకిలీ ఉద్యోగుల బెడద పెరగడంతో పాటు భద్రతపరమైన బెదిరింపు ఫోన్లు వచ్చిన నేపథ్యంలో సచివాలయ భద్రతను పర్యవేక్షిస్తున్న తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (టీజీఎస్పీఎఫ్) అదనపు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసింది. భవనం నాలుగు దిక్కులు కనబడేలా గ్రౌండు ఫ్లోర్ నుంచి ఆరో అంతస్తు వరకు 'మూడో కన్ను'నిత్యం ఓ కంట కనిపెట్టనుంది. ఈ మేరకు సచివాలయం మొత్తం 310 సీసీ కెమెరాలను అమర్చారు. వీటి పర్యవేక్షణ కోసం ఒక బృందం పనిచేస్తోంది. ఆరో అంతస్తులో గతంలోనే దాదాపు 60 వరకు కెమెరాలను ఏర్పాటుచేశారు. అదనంగా ఇప్పుడు మరో 250 వరకు కొత్త కెమెరాలను ఏర్పాటు చేశారు.

సోషల్ మీడియాలో పోస్టుల విషయంలో జాగ్రత్త

- పోలీసు శాఖ హెచ్చరికలు

హైదరాబాద్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): సోషల్ మీడియాలో పోస్టుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలంగాణ పోలీసు శాఖ హెచ్చరించింది. పోస్టులు పెట్టే ముందు, ఇతరుల పోస్టులను షేర్ చేసే ముందు ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాలని సూచించింది. అసత్యాలను ప్రచారం చేస్తే.. తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని చెబుతూ.. ఇటీవల కంచ గచ్చిబౌలి విషయంలో షేర్ అయిన ఏఐ ఆధారిత పోస్టుల గురించి ప్రస్తావించింది. పదేపదే అసత్యాలను ప్రచారం చేసే వారైతే చర్యలు తీసుకుంటామని చెప్పింది.

పురపాలక సంఘ కార్యాలయం, బొల్లారం
(సంగారెడ్డి జిల్లా)

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

ఇ-ప్రొక్యూర్‌మెంట్ NIT No.E1/01/2025 to E1/07/2025 మొత్తం పనుల సంఖ్య : MGF 2024-25(7 nos) 1వ పిలుపు. బిడ్ దాఖలు ప్రారంభ తేది మరియు సమయం: 19.04.2025న సా.5.00 గం.లకు. బిడ్ దాఖలు ముగింపు తేది మరియు సమయం: 25.04.2025న ఉ.11.00 గం.లకు. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ tender.telangana.gov.inలో చూడవచ్చును. ఫోన్ నం:AE, బొల్లారం పురపాలక సంఘం: 7794833584.

సం/- మునిసిపల్ కమిషనర్, బొల్లారం పురపాలక సంఘం.
DIPR RO.No.576-PP/CL/ADVT/1/2025-26, Dt: 19.04.2025

GHMC హైదరాబాద్ మహానగర పాలక సంస్థ

టెండరు కోరుతూ ప్రకటన

క్ర.సం. 1, NIT నం. 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన NIT నం. 02/SE (KZ)/ GHMC/ TA/2025-2026, తేది.19.04.2025, మొత్తం పనులు: 5 ప్యాకేజీలు (EFA SFWs, FWs) - P6A & P6B, P7, P8A & P8B టేబుల్లు ఎంటొమోలజీ -1, మొత్తం వ్యయం (రూ. లక్షల్లో): 11,72,58,580.80/-, బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేదీ/చివరి తేదీ: బిడ్ దాఖలుకు ప్రారంభ తేదీ: 21.04.2025న సా.04.00 గం.లకు, బిడ్ దాఖలకు ముగింపు తేదీ: 24.04.2025న సా.04.00 గం.లకు, అధికారి చిరునామా సెల్ నం. SE (KZ) GHMC ఫోన్ నం.8790522144. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ www.eprocurement.gov.inలో చూడగలరు. కమిషనర్.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ (KZ),
DIPR RO No.592-PP/CL/ADVT/1/2025-26, తేది.19.04.2025 హైదరాబాద్ మహానగరపాలక సంస్థ

మణికొండ పురపాలక సంఘం కార్యాలయం
రంగారెడ్డి జిల్లా

నం. E1/SSBM/484/2025-26 **ఆసక్తి వ్యక్తీకరణ (EOI)** తేది: 19.04.2025

దిగువ తెలిపిన ఐటమ్స్/ పనుల కొరకు కమిషనర్, మణికొండ పురపాలక సంఘం వారు ఆసక్తి వ్యక్తీకరణ/ కావలసిన కొటేషన్ కోరుతున్నారు: "1. ప్రస్తుత పాతబడిన స్వీపింగ్ మెషీన్లు (2 నం.లు) పూర్తి మరమ్మతు మరియు వాటిని సరియైన పని చేసే స్థాయికి తీసుకురావడం, 2. మరమ్మతు చేసిన తరువాత ఒక సంవత్సర కాలవ్యవధి కోసం పైన తెలిపిన సదరు స్వీపింగ్ మెషీన్ల తదుపరి సమగ్ర నిర్వహణతో పాటు డ్రైవర్, హెల్పర్ మరియు రెగ్యులర్ సర్వీసింగ్ మరియు ఇతర నిర్వహణ మరియు విడిభాగాలు మరియు ఏవేని ఇతర కన్జూమబుల్స్ మొ.వి." ఆసక్తిగల ఆర్గనైజేషన్/ ఏజెన్సీలు/ సంస్థలు/ కాంట్రాక్టర్లు మణికొండ పురపాలక సంఘం కార్యాలయాన్ని దర్శించి స్వీపింగ్ మెషీన్ల స్థితిని పరిశీలించుకొని మరియు తదనుగుణంగా తమ ఆసక్తి వ్యక్తీకరణను పంపవలెనని కోరబడుచున్నారు. EoI/ కొటేషన్ల దాఖలుకు చివరి తేది 28.04.2025 ఉ.11.00 గం. తదుపరి వివరాలు మరియు సవివరమైన స్పెసిఫికేషన్ల కోసం కార్యాలయ వేళల్లో సంప్రదించండి: మునిసిపల్ కమిషనర్ మరియు మునిసిపల్ ఇంజినీర్ (8008040891)

సం/- కమిషనర్, మణికొండ పురపాలక సంఘం
DIPR RO No.560-PP/CL/ADVT/1/2025-26, తేది: 19.04.2025

జవహర్ నవోదయ విద్యాలయ, సిర్పూర్ కాగజ్‌నగర్
కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా

నం. 4-39/జ.న.వి/యస్.కే.జడ్.ఆర్/2025-26 తేది: 19-04-2025

టెండరు ప్రకటన

జవహర్ నవోదయ విద్యాలయ, సిర్పూర్ కాగజ్‌నగర్‌కు 2025-26 సంవత్సరానికి గాను ఈ క్రింద తెలుపబడిన వస్తువుల సరఫరా కొరకు ఆసక్తి గల అభ్యర్థుల/సంస్థల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

(1) బియ్యం	(6) టాయ్‌లెట్ వస్తువులు
(2) నిత్యావసర వస్తువులు	(7) బేకరీ వస్తువులు
(3) కూరగాయలు	(8) బట్టలు ఉతుకుట, ఇస్త్రీ చేయుట
(4) పండ్లు	(9) టక్ షాప్
(5) కోడిగుడ్లు మరియు చికెన్	

టెండర్ ఫారములను జవహర్ నవోదయ విద్యాలయ, సిర్పూర్ కాగజ్‌నగర్ కార్యాలయం నుండి రూ. 200/- నగదు/డి.డి. రూపంలో చెల్లించి తేది: 21-04-2025 నుండి 11-05-2025 వరకు కార్యాలయ పనివేళల యందు పొందవచ్చును. టెండరు ఫారములు దాఖలు చేయుటకు ఆఖరు తేది: 13-05-2025 ఉదయం 10-30 గంటల వరకు. సీల్డ్ టెండర్లు తేది: 13-05-2025 ఉదయం 11-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో జవహర్ నవోదయ విద్యాలయం, సిర్పూర్ కాగజ్‌నగర్ నందు తెరువబడును. నియమనిబంధనలు, ధరావత్తు సొమ్ము వివరములు టెండరు ఫారములో పొందుపరచబడినవి.

కె. పార్వతి, ప్రిన్సిపాల్, జవహర్ నవోదయ విద్యాలయ
సిర్పూర్ కాగజ్‌నగర్, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా

స్వస్థలాలకు దుబాయ్‌లో హత్యకు గురైన ప్రేమ్‌సాగర్, శ్రీనివాస్ మృతదేహాలు

- విమానాశ్రయంలో నివాళులర్పించిన అధికారులు
- స్వగ్రామాల్లో అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు



ప్రేమ్‌సాగర్, శ్రీనివాస్ (ఫైల్)

ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి, శంషాబాద్ రూరల్, సోన్, ధర్మపురి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): దుబాయ్‌లో పాకిస్థానీ ఉన్మాది చేతిలో దారుణ హత్యకు గురైన ఇద్దరు తెలంగాణ ప్రవాసీయుల మృతదేహాలు వారం తర్వాత శనివారం స్వస్థలాలకు చేరగా.. అంత్యక్రియలు నిర్వహించారు. నిర్మల్ జిల్లా సోన్ మండలానికి చెందిన అష్టపు ప్రేమ్‌సాగర్, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దమ్మన్నపేటకు చెందిన స్వర్గం శ్రీనివాస్‌లు హత్యకు గురైన విషయం తెలిసిందే. శుక్రవారం రాత్రి దుబాయ్‌లో వీరి మృతదేహాలను పేటికలలో ప్యాకింగ్ చేసే సందర్భంలో ప్రవాసీ కార్యకర్తలు గుండెల్లి నర్సింహులు, ఎస్వీ రెడ్డి, దోనికేని కృష్ణ, కటుకం రవి, వంశీ గౌడ్ ఉన్నారు. శనివారం తెల్లవారుజామున ఇద్దరి మృతదేహాలు దుబాయ్ నుంచి బయలుదేరి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నాయి. ఎన్నారై అడ్వైజరీ కమిటీ చైర్మన్, అంబాసిడర్ డాక్టర్ బీఎం వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ తదితరులు శవపేటికలపై ప్రభుత్వ పక్షాన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇద్దరి మృతదేహాలను ప్రభుత్వం సమకూర్చిన అంబులెన్స్‌లలో వారి స్వస్థలాలకు పంపారు. సోన్ గ్రామానికి అష్టపు ప్రేమ్‌సాగర్ మృతదేహం చేరుకోగానే ఆయన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు శోక సముద్రంలో మునిగిపోయారు. ప్రేమ్‌సాగర్ మృతదేహానికి గోదావరి వద్ద అంత్యక్రియలు నిర్వహించారు. కాగా, దమ్మన్నపేటకు స్వర్గం శ్రీనివాస్ మృతదేహం చేరుకోగానే మృతుడి భార్య జమున, కొడుకులు చందు, సూర్య, తల్లి రాజవ్వ కన్నీరుమున్నీరుగా విలపించారు. గోదావరి నది వద్ద మృతుడి అంత్యక్రియలు నిర్వహించగా ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దుబాయ్‌లో ఇద్దరు హత్యకు గురైన విషయం తెలిసిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి మృతదేహాలను స్వదేశానికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఎన్‌ఆర్‌ఐ పాలసీ కింద రూ.5 లక్షలు, కుటుంబంలో ఒకరికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మృతదేహాలు త్వరగా స్వస్థలాలకు రావడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు మృతుల కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

హైదరాబాద్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): రవాణా రంగ కార్మికుల కోసం ప్రత్యేకంగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ క్యాబ్ డ్రైవర్లు, వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శనివారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు

వరుడు కావలెను



★ 63/ రెండవ పెళ్ళి / బిసి / ఫెయిర్ / Govt Rtd. / పిల్లలు లేరు / సొంత ఇల్లు, భూములు /ఎలాంటి బాదరా బందీ లేని ఏకైక వధువుకు వరుడు కావలెను. (కులఅస్తి పట్టింపు లేదు) ఫోన్:9030858258 AJH-002940

★ దేవాంగ, పద్మశాలి 1st మ్యారేజ్ 26 సం.లు, డిగ్రీ, సొంత ఇల్లు / ఫాదర్ వ్యవసాయం / ఉన్న అమ్మాయికి సాంప్రదాయ కుటుంబ వరుడు కావలెను. ఫోన్:8374364076 AJH-002941

★ విశ్వబ్రాహ్మిన్స్, గౌడ్స్ 26 సం.లు ఇంటర్, సొంతిల్లు. టైలరింగ్ బ్రదర్ మ్యారీడ్‌గా, వ్యవసాయం ఉన్న అమ్మాయికి వరుడు కావలెను. ఫోన్:8374364076 AJH-002941

★ బలిజ, కాపు, కమ్మ 10 To డిగ్రీ. 54. సొంత ఇల్లు. బ్రదర్ మ్యారీడ్. స్థిరాస్తి ఉన్న అమ్మాయికి సాంప్రదాయ కుటుంబ వరుడు కావలెను. ఫోన్:8374364076 AJH-002941

★ రాజులు, సూర్యవంశం, చంద్రవంశం, భట్ రాజులు, 25 To 36 సం.లు. 10 To డిగ్రీ. ఆంధ్ర, తెలంగాణలో ఉన్న అమ్మాయికి వరుడు కావలెను. ఫోన్:8374364076 AJH-002941

★ రెడ్డి 2nd మ్యారేజ్ / కుల, ఆస్తి పట్టింపు లేదు / 30yrs. 5'4"/సొంత బిజినెస్ గల అందమైన వధువుకి వరుడు కావలెను. 1st or 2nd (ఇల్లరికం OK) అన్ని కులాలు & వయస్సుల వారికి సంబంధాలు కలవు. ఫోన్:9121516873 AJH-15031

★ బ్రాహ్మణ/ 50 yrs / లేట్ మ్యారేజ్ /Qua : B.Ed./ Job Govt. Teacher / మంచి జీతం / House properties have 2nd మ్యారేజ్ also OK. వరుడు కావలెను. ఫోన్: 9550685714 AJH-003156

★ రెడ్డి/ 2nd మ్యారేజ్ / కుల, ఆస్తి పట్టింపు లేదు / Age 31 / B.Com / సొంత వ్యాపారం, మంచి ప్రాపర్టీ గల వధువు కి 1వ 2వ వరుడు కావలెను. అన్ని వయస్సుల వారికి సంబంధాలు కలవు. ఫోన్:9100147176 AJH-15031

★ కుల పట్టింపు లేదు / రెడ్డి బిసి, 35y Btech 5.3h ఎకరాల పొలం సొంత ఇల్లు కలిగి పిల్లలు లేని వధువుకు మధ్యతరగతి వరుడు కావలెను send your Photos Whatsapp. ఫోన్:9133640971 AJH-15031

★ రెడ్డి బిసి / కుల, ఆస్తి ప్రసక్తి లేదు / AGE:35 / QLY: B.Com. Pvt. Job గల అందమయిన వధువుకి వరుడు కావలెను. అన్ని కులాల వారికి INTERCASTE వివాహాలు చూడబడును. ఫోన్: 9603747809 AJH-15031

★ SC మాదిగ / ఏకైక కుమార్తె / B.Tech / C.Govt. Asst. మేనేజర్ / SBI / GOOD SALARY / 5'3' ఎత్తు / 26 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8897389698 AJH-15030

★ కమ్మ / B.Tech / Govt. ఫైనాన్స్ ఆఫీసర్ / బ్యాంక్ / మంచి జీతము / 5'5" ఎత్తు / 28 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8790689274 AJH-15030

★ రజక / ఏకైక కుమార్తె / B.Tech / Govt.Asst. ఇంజనీర్ / TSPDCL / మంచి జీతము / 5'4" ఎత్తు / 27 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8897389698 AJH-15030

★ బ్రాహ్మణ/ 26 yrs / 1st మ్యారేజ్ /Qua : B.Tech / Job: Software. Requirement ఎండోమెంట్, పౌరోహిత్యం and any Standard Job. వరుడు కావలెను. ఫోన్: 9550685714 AJH-003156

★ SC హిందు మాల / వెల్ సెటిల్డ్ / B.Tech, IIST / C.Govt. సైంటిస్ట్ /ఇస్రో / మంచి జీతము / 5'5" ఎత్తు / 26 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9908222406 AJH-15030

★ రజక / B.Tech / C.Govt. Asst. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ / LIC / మంచి జీతము / 5'4" ఎత్తు / 26 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9550166072 AJH-15030

★ బ్రాహ్మణ/ 42 yrs / లేట్ మ్యారేజ్ /Qua : Degree, Pvt. Job. Own House. No Siblings / ఇల్లరికం also OK / 2nd మ్యారేజ్ also OK. వరుడు కావలెను. ఫోన్: 9347422789 AJH-003156

★ వడ్డెర / BE / Govt. Asst. Exg. ఇంజనీర్ / ఇరిగేషన్ Dept / మంచి జీతము / 5'5" ఎత్తు / 25 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9618007652 AJH-15030

★ విశ్వబ్రాహ్మణ/ B.Tech / C.Govt. క్లర్క్ / SBI / మంచి జీతము / 5'4" ఎత్తు / 25 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 6305007091 AJH-15030

★ యాదవ/ M.Tech / C.Govt. టెక్నికల్ ఇంజనీర్ / షార్ ఇస్రో / మంచి జీతము / 5'6" ఎత్తు / 26 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8297439565 AJH-15029

★ బ్రాహ్మణ/ 31 yrs / 5'4"/ Qua : 10th Class / 1st మ్యారేజ్ / No Job / Father & Mother Late / Own Bontique Business / 2nd మ్యారేజ్ also OK పౌరోహిత్యం also OK వరుడు కావలెను ఫోన్: 8317685804 AJH-003156

★ కుల ఆస్తి పట్టింపు లేదు /సొంత / డైవర్స్ / 43 y / 5'6"/ ఫెయిర్ / డాక్టర్ రేడియాలజిస్ట్ / వెల్ సెటిల్ ఫ్యామిలీ / మంచి ఆస్తి గల / వధువుకు వరుడు కావలెను. వాట్సాప్: 9642669261 AJH-003087

★ కుల పట్టింపు లేదు / బిసి / 55 Y / Bank Manager / Own Business / రెంట్స్ / లాండ్స్ / మంచి ప్రాపర్టీ గల వధువుకి వరుడు కావలెను. సంప్ర. 88978 75131 AJB-55

★ కుల ఆస్తి పట్టింపు లేదు / కమ్మ / లేట్ మ్యారేజ్ / 42 y / 5'5"/ ఫెయిర్ / MBBS డాక్టర్ / మంచి ఆస్తి గల 1st or 2nd వరునకు వరుడు కావలెను. వాట్సాప్: 8187053814 AJH-003087

★ గౌడ / బిసి / Govt. Ass. స్టాటిస్టికల్ ఆఫీసర్ / ఎమ్మార్వో ఆఫీస్ / మంచి జీతం / 5'4" ఎత్తు / 41 సం.ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. సంప్ర: 8125076013 AJH-003087

వధువు కావలెను



★ ముదిరాజ్ / 33y / 5'7" / రైల్వే ఎంప్లాయి / మంచి జీతం గల వరునకు ముదిరాజ్ / రెడ్డి / కమ్మకులానికి చెందిన సాంప్రదాయక కుటుంబం వధువు కావలెను. నో బ్రోకర్స్. డైరెక్ట్ - 9676302028 AJH-002940

★ 37 సం. గల బిజినెస్ చేసే వరునికి 1వ లేదా 2వ సంబంధం వధువు కావలెను. పిల్లలు ఉన్నా పర్వాలేదు. కుల ప్రసక్తి లేదు. నో డౌరి. ఫోన్: 8008440189, 6301943220 AJH-612

★ తెలగ క్షత్రియ రాజులు / 34 Yrs / 5'2" / MA / కోర్టు జూనియర్ అసిస్టెంట్ / ఫైన్ / పక్కి గోత్రము/ సొంత ఇల్లు గల వరుని ఏదైనా ఇంటర్ / డిగ్రీ / చదివిన క్షత్రియ వధువు కావలెను. డైరెక్ట్ నో బ్రోకర్స్. :9951447503 AJH-002940

★ బ్రాహ్మణ / Divorcee / 69y / Fair / 5'7" / Rtd. Engineer (Pvt. Service) వరునికి ఆస్తి పట్టింపు లేని వధువు కావలెను. ఫోన్ : 9398156204 AJH-002940

★ తెలగ క్షత్రియ రాజులు / 27y / 6' / ఫెయిర్ / MA / ఇండస్ట్రియలిస్ట్ / మంచి సంపాదన / వెల్ సెటిల్ / సొంత ఫ్లాట్ / మెగాలు / సొంత ఇల్లు వరునికి అందమైన కుల పట్టింపులేని వధువు కావలెను. డైరెక్ట్ నో బ్రోకర్స్. 9845134062 AJH-002940

★ SC హిందు మాదిగ / కట్న ప్రసక్తి లేదు / M.Tech, IIT / స్టాఫ్ ఇంజనీర్, మైక్రాన్ Comp /మంచి జీతము / 5'11" ఎత్తు / 30 సం.ల వరునికి వధువు కావలెను. ఫోన్: 9966760501 AJH-15029

★ కుమ్మరి / M.Sc / Agri / Govt. AEO / అగ్రికల్చర్ Dept. / మంచి జీతము / 5'10" ఎత్తు / 28 సం.ల అందమైన వరునికి వధువు కావలెను. ఫోన్: 9618008271 AJH-15029

★ పద్మశాలి / కట్నప్రసక్తి లేదు / B.Tech / C.Govt. సూపరింటెండెంట్ / FCI / మంచి జీతము / 6' ఎత్తు / 30 సం.ల అందమైన వరునికి వధువు కావలెను. ఫోన్: 8297439565 AJH-15029

★ వడ్డెర / కట్న ప్రసక్తి లేదు / B.Tech(IT) / C.Govt. ఇన్వెస్టిగేటర్ ఆఫీసర్ / RGI / మంచి జీతము / 5'11" ఎత్తు / 29 సం.ల అందమైన వరునికి వధువు కావలెను. ఫోన్: 9618579861 AJH-15029

★ రెడ్డి / 2వ పెళ్ళి / కుల ప్రసక్తి లేదు / MBA / Govt. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ / రెవెన్యూ Dept. / మంచి జీతము / 5'10" ఎత్తు / 43 సం.ల వరుడికి వధువు కావలెను. ఫోన్: 9963757612 AJH-15029

★ నెల్లూరు, కమ్మ, 39 సం॥లు, లేట్ మ్యారేజ్, కుల పట్టింపు లేదు, ఓన్ బిజినెస్ వరుడికి 1 లేదా 2వ సంబంధం వధువు కావలెను. సంప్ర॥ 9603959855. AJG-62

★ గౌడ /B.Tech / Govt. Sr. Asst. / Loco. పైలెట్ / రైల్వే Dept. / మంచి జీతము / 5'10" ఎత్తు / 29 సం.ల వరుడికి వధువు కావలెను. ఫోన్: 9985551454 AJH-15029

కళ్యాణ వేదిక

★ ఆర్య వైశ్య, కమ్మ, కాపు, రెడ్డి, వెలమ వధూవరులకు 1వ, 2వ వివాహాలకై వయస్సుతో నిమిత్తం లేకుండా ఎన్నో వివాహాలు చేసిన ఏకైక సంస్థ శ్రీ లక్ష్మీ ప్రసన్న మ్యారేజ్ బ్యూరో. లావణ్య రెడ్డి 7893941974 AJH-00376

★ 2వ సంబంధాలు మాత్రమే. అన్ని కులముల, అన్ని వయస్సు వారికి పెళ్ళి సంబంధాలు చూడబడును. సంప్ర: కృష్ణ మ్యాట్రిమోని, HYD Since 2010 ఫోన్: 9441134138 AJH-5250

★ Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE/ Govt. / Doctors/ MNC/ Matches/ Late & 2nd Matchesకై సంప్ర: Ph: 9704656103/ 9533608887 (Whatsapp) AJH-002940

★ సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే. అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 9885144375 AJH-002940

★ కమ్మ, చౌదరి, రెడ్డి మ్యారేజ్ బ్యూరో / హైరేంజ్ / హై స్టేటస్ / Engineers & Doctors / ఇండియా మరియు అబ్రాడ్, లేట్ / 1st & 2nd. Ph: 9394002999 AJH-002940

★ అన్ని కులాల వారికి, 1వ, 2వ, లేటు, డాక్టర్, ఇంజనీర్స్, సాఫ్ట్‌వేర్స్, బిజినెస్, Govt/ Pvt AP & తెలంగాణ, దేశ, విదేశ సంబంధాలు కలవు. సంప్ర: 9391396329 AJH-15030

★ 2వ పెళ్లి ప్రత్యేకం : 45y - 65y. Government, Private రిటైర్డ్ వధువు, వరుల కోసం సంప్రదించండి : 9848023736 AJH-15029

★ Brahmin, Padmashali పెళ్ళి సంబంధాలకై సంప్ర. Verified Profiles & నమ్మకమైన సంస్థ. ★ Srinivas Ph: 7093969457 / Blue Trend Matri Monial (P) Ltd. AJH-003086

★ Kamma, Kapu, Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర. Verified Profiles & నమ్మకమైన సంస్థ. ★ Srinivas Ph: 7093969457 / Blue Trend Matri Monial (P) Ltd. AJH-003086

★ Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర. Verified Profiles & నమ్మకమైన సంస్థ. ★ Shyam Ph: 7032712544 / Blue Trend Matri Monial (P) Ltd. AJH-003086

★ కమ్మ, కాపు కులముల వారికి అమెరికా, ఆస్ట్రేలియా, కెనడ, లండన్ సంబంధములు కలవు. సాఫ్ట్‌వేర్, ప్రముఖ వ్యాపార సంబంధములు రెండవ వివాహ సంబంధములు కలవు. 400కోట్ల ఆస్తుల వరకు కలవు. కొడాలి మ్యారేజ్ లైన్స్, 9912711669 తాడేపల్లిగూడెం. AJN-228453

★ Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర. Verified Profiles & నమ్మకమైన సంస్థ ★ Shyam. Ph: 7032712544 / Blue Trend Matri Monial (P) Ltd. AJH-003086

★ గంగపుత్రుల (అగ్నికుల క్షత్రియ, బెస్త, గూండ్ల, వాడబలిజ, జాలరి, పల్లెల, నెయ్యాల, పల్లెకార్లు, వన్నెరెడ్డి) పెళ్లి సంబంధాలకై సంప్రదించండి. వాట్సాప్ నెంబర్: 9000541008 AJH-003087

★ లక్ష్మీ మ్యారేజ్ బ్యూరో / కేవలం చౌదరి కులస్తులకు మాత్రమే. పెళ్ళి సంబంధాలు చూడబడును. ప్రొ. జ్యోతి సైదారావు. ఫోన్ : 9182731506 / 9705588313 AJH-002926

తలంబ్రాలు ప్రకటనల కొరకు ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు. 9985921380, 9985921386, 9703618806.

గమనిక:
ఆంధ్రజ్యోతి తలంబ్రాలు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. మీరు జరిపే లావాదేవీలకు ఆంధ్రజ్యోతి పత్రిక బాధ్యత వహించదు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగినసంబంధాన్ని నిర్ణయించుకోండి.



చిత్రజ్యోతి
SINCE 1965



ఆ లోటును భర్తీ చేస్తుంది

- మోహనకృష్ణ ఇంద్రగంటి

'అష్టాచెమ్మ', 'గోల్కొండ హైస్కూల్', 'సమ్మోహనం' వంటి చిత్రాలతో సెన్సిబుల్ దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు మోహనకృష్ణ ఇంద్రగంటి. ఆయన తెరకెక్కించిన తాజా చిత్రం 'సారంగపాణి జాతకం'. ప్రియదర్శి, రూప కొడవాయూర్ ప్రధాన పాత్రల్లో నటించారు. శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించారు. ఈ నెల 25న సినిమా విడుదలవుతోన్న సందర్భంగా మోహనకృష్ణ మీడియాతో ముచ్చటించారు. "ఒకప్పటితో పోల్చితో తెలుగులో పూర్తి స్థాయి కామెడీ చిత్రాల సంఖ్య తగ్గిపోయింది. ఆ లోటును భర్తీ చేస్తుందీ చిత్రం. కథానాయకుడి పాత్రకు ఎవరు సరిపోతారా అని వెతికే క్రమంలో, ప్రియదర్శి నటించిన 'బలగం'తో పాటు ఆయన చేసిన మరికొన్ని చిత్రాలు చూశా. ఈ కథకు ఆయనే సరిపోతారనిపించింది. ఇందులో పాత్రలన్నీ కొత్తగా ఉంటాయి. కేవలం థియేటర్లో చూసి ఆనందించడమే కాకుండా.. కొన్ని రోజుల పాటు మాట్లాడుకునేలా ఉంటుందీ సినిమా. అన్ని వర్గాలను మెప్పించే ఈ చిత్రం, కాసేపు మీ కష్టాలన్నింటినీ మర్చిపోయేలా చేస్తుంది. జాతకాలను అతిగా నమ్మే ఓ యువకుడి జీవితంలో జరిగిన ఆసక్తికరమైన సంఘటనలే చిత్రకథాంశం. నమ్మకం మూఢనమ్మకంగా మారి, ఇతరుల్ని ఇబ్బందిపెట్టకూడదనే సందేశాన్ని వినోదాత్మకంగా అందిస్తుంది. సినిమాలో కడుపుబ్బా నవ్వుకునే వినోదంతో పాటు ఓ క్రైమ్ ఎలిమెంట్ ఉంటుంది. అది చాలా ఆసక్తికరంగా ఉంటుంది. దర్శకుడిగా ఈ సినిమా నాకు చాలా సంతృప్తిని ఇచ్చింది. ఇప్పుడు ప్రేక్షకుల అటెన్షన్ స్పాన్ తగ్గిపోయింది. వారు థియేటర్లో మొబైల్ తీయకుండా ఉంచగల స్థాయిలో సినిమాలు తీయడం దర్శకులు నేర్చుకోవాలి" అని చెప్పారు.




ఎన్ని అబద్ధాలు చెప్పినా మా సినిమా గెలుస్తుంది

విజయశాంతి

"'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' సినిమాను హిట్ చేసిన ప్రేక్షకులకు పాదాభివందనాలు. క్లైమాక్స్ కోసం కల్యాణ్‌బాబు తీసుకున్న రిస్క్ వల్లే సినిమా ఇంత గొప్పగా వచ్చింది. సినిమాకు నెగెటివ్ ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదు. దుష్ప్రచారం చేసేవారు దయచేసి మైండ్‌సెట్‌ను మార్చుకోండి. వారు సినిమా బాగాలేదని ఎన్ని అబద్ధాలు చెప్పినా, చివరికి మా సినిమానే గెలుస్తుంది. కోట్లు ఖర్చు పెట్టి తీసిన సినిమాను బ్రతకనివ్వండి. మనస్ఫూర్తిగా సినిమాను దీవించడం నేర్చుకోండి" అని నటి విజయశాంతి అన్నారు. కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా ప్రదీప్ చిలుకూరి తెరకెక్కించిన ఈ చిత్రం ఇటీవలె విడుదలైంది. సక్సెస్ మీట్‌లో కల్యాణ్‌రామ్ మాట్లాడుతూ "కమర్షియల్ సినిమాలోనూ కొత్తదనం ఉంటేనే ప్రేక్షకులు ఇష్టపడుతున్నారు. ఈ విషయంలో దర్శకుడు ప్రదీప్ ప్రేక్షకుల అంచనాలను అందుకున్నాడు" అని చెప్పారు.















శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 38.6 కనిష్ఠం 19.8

నిమ్స్‌లో బీపీ టెల్లింగ్ యంత్రం

● ఎవరిసాయం లేకుండానే ఉచిత పరీక్ష

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మీకు బ్లడ్‌ప్రెషర్ (బీపీ) ఎలా ఉందో తెలుసుకోవాలంటే వైద్యులు, సిబ్బంది కోసం ఆగక్కర్లేదు. డబ్బు చెల్లించాల్సిన అవసరమే లేదు. దీనిపై అవగాహన లేనివారైనా ఎవరిసాయం తీసుకోకుండానే సొంతంగా పరీక్ష చేసుకోవచ్చు. బీపీ ఎంత ఉందో ప్రిస్క్రిప్షన్‌తో సహా ఇచ్చే యంత్రాన్ని నిమ్స్ ఆస్పత్రి అందుబాటులోకి తీసుకొచ్చింది. సుమారు రూ.12లక్షలు విలువజేసే ఈ బీపీ టెల్లింగ్ యంత్రాన్ని నిమ్స్ సెక్యూరిటీ కార్యాలయం, ఎమర్జెన్సీ బ్లాక్ వద్ద ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా చిన్నపాటి గదిని ఏర్పాటు చేయించి, రోగి కూర్చునే ఏర్పాట్లు చేశారు. ఇందులో రోగి చేతిని ఉంచితే ఆటోమేటిక్‌గా.. బీపీ, పల్స్‌తో పాటు పరీక్ష చేయించుకున్న తేదీ, సమయంతో రిసిప్ట్ వస్తుంది. దీనిని ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ బీరప్ప శనివారం ప్రారంభించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని వైద్యులు వివరించారు. ఇదిలాఉండగా నిమ్స్ ఆస్పత్రి కోసం వేంచారిటబుల్ ట్రస్టు సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఐశ్వర్యరెడ్డి పది ఎయిర్ కూలర్లు, 13 ట్రాలీలులను విరాళంగా అందించారు.



బీపీ టెల్లింగ్ యంత్ర పనితీరును పరిశీలిస్తున్న డైరెక్టర్ బీరప్ప



ముద్దుగుమ్మల సందడి

మణికొండలో శనివారం సినీనటులు సందడి చేశారు. ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన బిగ్‌బాస్ ఫేమ్ రోహిణితో పాటు నటీమణులు సత్య, గీత, అంజలి ఫొటోలకు ఇలా పోజులిచ్చారు. - హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి)

ఫ్యాన్సీ నంబర్ల బిడ్డింగ్‌లో ఆర్టీఏకు రూ. 37.15 లక్షల ఆదాయం

● టీజీ09ఎఫ్0001 నంబర్‌కు రూ.7.75లక్షలు
● దక్కించుకున్న సినీనటుడు నందమూరి బాలకృష్ణ

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఫ్యాన్సీ నంబర్ల బిడ్డింగ్‌లో రవాణాశాఖకు రూ.37.15లక్షల ఆదాయం సమకూరింది. టీజీ 09ఎఫ్ 0001 నంబరును రూ.7.75లక్షలకు సినీ నటుడు నందమూరి బాలకృష్ణ దక్కించుకోగా, టీజీ 09ఎఫ్ 0009 నంబరును రూ.6.70 లక్షలకు కమలయ్య హిస్ కంపెనీ దక్కించుకుంది. టీజీ 09ఈ 9999 నంబరును రూ.99,999లకు ఎకో డిజైన్ స్టూడియో, టీజీ 09ఎఫ్ 0005 నంబరును రూ. 1,49,999 లకు మెసర్స్ జెట్టి ఇన్ ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ దక్కించుకున్నాయి. టీజీ 09ఎఫ్ 0007 నంబరును రూ.1,37,779 లకు శ్రీనివాస్ నాయుడు, టీజీ 09ఎఫ్ 0019 నంబరును రూ.60 వేలకు బాలగప్ప శివ లింగప్ప దక్కించుకున్నారు.

రాజీవ్ యువ వికాసానికి 1.28 లక్షల దరఖాస్తులు



హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువతీయువకులకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసానికి జిల్లాలో భారీగా దరఖాస్తులు వచ్చాయి. ఈ మేరకు 16 మండలాల్లో కలిపి మొత్తం 1,28,763 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్‌కు 21,090, ఎస్టీ కార్పొరేషన్‌కు 2,602, బీసీ కార్పొరేషన్‌కు 38,954, మైనారిటీ కార్పొరేషన్‌కు 64,982, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్‌కు 1,135 వచ్చినట్లు చెప్పారు. కాగా, హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో దరఖాస్తుల పరిశీలనను ఈనెల 26నుంచి చేపడుతామని తెలిపారు.

గలీజు దందా!

యథేచ్ఛగా మానవ అక్రమ రవాణా.. రెచ్చిపోతున్న ముఠాలు

● ఉద్యోగం పేరుతో దేశ, విదేశాల యువతుల దిగుమతి
● లగ్జరీ జీవితం అలవాటు చేసి చెప్పుచేతల్లోకి..
● బలవంతంగా వారితో చీకటి వ్యాపారం
● నగరాలను మారుస్తూ దందాలు
● టాస్క్‌ఫోర్స్, ఏహెచ్‌టీయూ టీమ్‌ల దాడులు
● కటకటాల్లోకి పలుముఠాల సభ్యులు
● ఎఫ్‌ఆర్‌ఆర్‌వోతో స్వదేశాలకు బాధితుల తరలింపు



హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): నగరంలో కొన్ని అంతర్జాతీయ, అంతర్రాష్ట్ర ముఠాలు రెచ్చిపోతున్నాయి. ఉద్యోగం అంటూ కొందరిని, ఉపాధి అంటూ మరికొందరు అందమైన అమ్మాయిలను దేశ, విదేశాల నుంచి నగరానికి అక్రమ రవాణా చేస్తున్నాయి. ఆ తర్వాత వారిని భయపెట్టి, ప్రలోభపెట్టి వ్యభిచార కూపంలోకి దింపుతున్నాయి. ఇటీవల నగరంలో పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో పలు అంతర్జాతీయ, అంతర్రాష్ట్ర ముఠాలను చేస్తున్న గలీజు దందా వెలుగుచూసింది. ఆయా ముఠాలను అరెస్టు చేసి, పలువురు యువతులను రక్షించారు. ఎఫ్‌ఆర్‌ఆర్‌వో సహాయంతో విదేశీ యువతులను వారి వారి దేశాలకు పంపించారు.



మానవ అక్రమ రవాణాకు పాల్పడి ఇటీవల సిటీ పోలీసులకు చిక్కిన ముఠా

లక్షల్లో చెల్లించి దిగుమతి..

ఒక్కో యువతికి రూ.లక్షల్లో చెల్లించి దిగుమతి చేసుకుంటున్న యజమానులు వారిని చీకటి వ్యాపారాల్లోకి దింపి దందాను కొనసాగిస్తున్నారు. వారిని చెప్పు చేతల్లో పెట్టుకునేందుకు యువతులకు లగ్జరీ జీవితాన్ని అలవాటు చేస్తున్నారు. ప్రతి నెలా వారికి రూ. 20వేల నుంచి 30 వేలు చెల్లిస్తున్నారు. ఒక నగరంలో వినియోగించిన యువతులను కొద్దిరోజుల తర్వాత ఇతర నగరాలకు తరలిస్తున్నారు. ఇలా నగరాలు మారుస్తూ దందా కొనసాగిస్తున్న ముఠాలు రూ.లక్షల్లో కొల్లగొడుతున్నారు.

అడ్డదారుల్లో రవాణా..

బతుకుదెరువుకోసం పశ్చిమబెంగాల్, ఉత్తర ప్రదేశ్ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చిన కొందరు ముఠాలుగా ఏర్పడుతున్నారు. ఈజీ మనీకోసం అలవాటుపడిన ముఠాలు ఉద్యోగం, ఉపాధి పేరుతో బంగ్లాదేశ్, నేపాల్, మలేషియా, హరియాణ, నాగాలాండ్, సిక్కిం, పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, ఏపీ ప్రాంతాలకు చెందిన యువతులను అక్రమంగా అడ్డదారుల్లో రవాణా చేస్తున్నారు. భారత్‌కు చేరుకున్న అనంతరం నకిలీ ఆధార్ సహా.. కొన్ని ఐడీ ప్రూఫ్‌లు తయారు చేసి, ముంబై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్ పుణె, ఏపీలోని పలు నగరాల్లోని దళారీ ముఠా సభ్యులకు పంపిస్తున్నారు. ఆ తర్వాత అక్కడి స్పా, మసాజ్ సెంటర్లు, బ్యూటీపార్లర్‌లలో పనులకు పెడుతున్నారు.

పోలీసుల ఉక్కుపాదం..

మహిళల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి, అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయించిన సీపీలు ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్‌తో పాటు.. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. ప్రత్యేక నిఘాతో మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్న మిగతా 8వ పేజీలో..



అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతున్న ముషారఫ్ ఫరూఖీ

దక్షిణ డిస్కంకు ఓఅండ్‌ఎం, ఆర్టిజన్లు వెన్నెముక

వేధింపులకు పాల్పడే అధికారులపై చర్యలు
వేసవిలో 5 వేల మెగావాట్లు దాటే అవకాశం
వర్షాలు, ఈదురుగాలుల నేపథ్యంలో అప్రమత్తం
సీఎండీ ముషారఫ్ ఫరూఖీ

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ అండ్ మెయింటెన్స్ (ఓఅండ్‌ఎం) సిబ్బంది, ఆర్టిజన్లు దక్షిణ డిస్కంకు వెన్నెముక అని దక్షిణ తెలంగాణ విద్యుత్‌పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) సీఎండీ ముషారఫ్ ఫరూఖీ అన్నారు. సికింద్రాబాద్, హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్ సిబ్బందితో శనివారం సికింద్రాబాద్‌లో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ వినియోగదారులు ఎప్పుడు ఫోన్ చేసినా వారు అడిగే ప్రశ్నలకు సమాధానమివ్వడంతో పాటు సమస్య గుర్తించి వెంటనే పరిష్కరించేలా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందిపై వేధింపులకు పాల్పడే అధికారులపై చర్యలుంటాయన్నారు. గ్రేటర్‌లో గతేడాది మే6న అత్యధికంగా 4,352 మెగావాట్ల గరిష్ఠ డిమాండ్ రికార్డయ్యిందని, ఈ ఏడాది గరిష్ఠ డిమాండ్ 5 వేల మెగావాట్లు దాటే అవకాశముందన్నారు. అందుకు తగినట్లు సబ్‌స్టేషన్లలో కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు (పీటీఆర్) ఏర్పాటుతో పాటు వాటి సామర్థ్యం పెంచినట్లు తెలిపారు. వర్షాలు, ఈదురుగాలుల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాలనీలు, బస్తీల్లో విద్యుత్ అధికారులు, సిబ్బంది పర్యటించేటప్పుడు డిస్కం లోగో కల్గిన జాకెట్ డ్రెస్‌కోడ్‌ను ధరించాలని సూచించారు. ఈ సమావేశంలో డిస్కం ఇన్‌చార్జి డైరెక్టర్లు డా.నరసింహులు, నందకుమార్, సాయిబాబా, చీఫ్ ఇంజనీర్ చక్రపాణి, సూపరింటెండింగ్ ఇంజనీర్లు (ఎస్ఈ), ఇతర అధికారులు పాల్గొన్నారు.



రోగులను మరో వార్డులోకి మారుస్తున్న సిబ్బంది

'నిమ్స్' 5, 6 అంతస్తుల్లో చెలరేగిన మంటలు

వ్యాపించిన దట్టమైన పొగలు
మంటలను ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది
నిలిచిపోయిన విద్యుత్ సరఫరా 6



సూపర్బ్ షో!

రన్‌వే పై అబ్బురపరిచిన శునక రాజాలు 10



సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకట్‌రెడ్డి

వక్ఫ్ బోర్డు చట్ట సవరణను తిప్పికొట్టాలి

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు 10

జేఈఈ మెయిన్స్‌లో | కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ కాలేజీల సత్తా

ప్రతిభ చూపిన గిరిజన ఐఐటీ స్టడీ సెంటర్
అర్హత సాధించిన గౌలిదొడ్డి గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు

రాజేంద్రనగర్, రాయదుర్గం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కార్పొరేట్ కళాశాలలకు దీటుగా నగరంలోని పలు ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు సత్తా చాటారు. రాజేంద్రనగర్‌లోని తెలంగాణ గిరిజన ఐఐటీ స్టడీ సెంటర్‌కు చెందిన 41మంది విద్యార్థులు జేఈఈ మెయిన్స్‌కు అర్హత సాధించగా, గౌలిదొడ్డిలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో జేఈఈ కోచింగ్ తీసుకున్న విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. గౌలిదొడ్డి బాలుర జూనియర్ కళాశాల నుంచి 82మంది అర్హత పొందగా, బాలిక కళాశాల నుంచి 62మంది క్వాలిఫై అయ్యారని అధికారులు వెల్లడించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గిరిజన ఐఐటీ స్టడీ సెంటర్ ప్రిన్సిపాల్ విజయరామిరెడ్డి, గౌలిదొడ్డి సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల అధ్యాపకులు అభినందించారు.



నితిన్ నాయక్



ప్రతిభ కనబరిచిన గౌలిదొడ్డి బాలిక కళాశాల విద్యార్థినిలు

ఎస్టీ విభాగంలో ఆలిండియా 7వ ర్యాంకు

హైదర్‌నగర్,ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): జేఈఈ ఫలితాల్లో చందానగర్‌కు చెందిన వాంకుతోడ్ ఉదయ్ ఎస్టీ విభాగంలో ఆలిండియా కేటగిరిలో ఏడో ర్యాంకు సాధించారు. 12గంటల పాటు నిత్యం శ్రమించి చదవడంతో ఈ ర్యాంకు సాధించినట్లు ఉదయ్ తెలిపారు.

'రెసోనెన్స్' చరిత్రాత్మక విజయం



జేఈఈ టాపర్లకు నగదు బహుమతులను అందజేస్తున్న రెసొనెన్స్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్ 2025లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన'రెసోనెన్స్' జూనియర్ కళాశాలల విద్యార్థులు చారిత్రాత్మక విజయం సాధించారు. మాదాపూర్‌లోని విజ్డమ్ క్యాంపస్‌లో ఆలిండియా ర్యాంకులు సాధించిన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను రెసోనెన్స్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు సత్కరించారు. ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థి అర్పిస్మాన్ 295/300 స్కోర్‌తో ఓపెన్ కేటగిరీలో ఆలిండియా ర్యాంక్ 13 వచ్చిందన్నారు. హైదరాబాద్ రెసోనెన్స్ జూనియర్ కళాశాలలకు చెందిన ముగ్గురు విద్యార్థులు వివిధ సబ్జెక్టుల్లో 100 పర్సెంటైల్ సాధించారని, 57 మంది విద్యార్థులు 99 పర్సెంటైల్ పైగా మార్కులు సాధించారన్నారు. మొత్తం 285 మంది విద్యార్థులు విభిన్న సబ్జెక్టుల్లో 99 పర్సెంటైల్ పైగా వచ్చాయన్నారు.



ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో రూ.2.8 లక్షలు కాజేత

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో అధిక లాభాలు సంపాదించవచ్చని నమ్మించిన సైబర్ నేరగాళ్లు నగరవాసి నుంచి రూ.2.28 లక్షలు కాజేశారు. నగరానికి చెందిన ప్రైవేటు ఉద్యోగి (35)కి బుల్‌మార్కెట్ పేరుతో షేర్‌మార్కెట్ ట్రేడింగ్ టిప్స్ సందేశాలు, మెయిల్స్ వచ్చాయి. యాప్ డౌన్‌లోడ్ చేయించడంతో పాటు చెప్పిన విధంగా పెట్టుబడి పెట్టాలని తొందరపెట్టారు. మొదట 230డాలర్లు పెట్టుబడి పెడితే 30 డాలర్లు లాభం వచ్చిందని చూపారు. ఈ మొత్తాన్ని విత్‌డ్రా చేసుకునే అవకాశం కల్పించి నమ్మకం సాధించారు. తర్వాత 999 డాలర్లు (దాదాపు రూ.91 వేలు) .పెట్టుబడి పెట్టించి 50 డాలర్లు లాభం చూపారు. సైబర్ నేరగాళ్ల సూచనల మేరకు పలుమార్లు డాలర్లు పెట్టుబడి పెట్టిన బాధితుడు లాభాలతో సహా విత్‌డ్రా చేసుకునే ప్రయత్నం చేశాడు. ఇదిసాధ్యం కాలేదు. సైబర్ నేరగాళ్ల సూచనతో మరో 320 డాలర్లు పెట్టుబడి పెట్టాడు. ఇలా పలుదఫాలుగా రూ.2.28 లక్షలు డాలర్లలోకి మార్చి వారు సూచించిన ఖాతాలకు పంపాడు. అయినా విత్‌డ్రా కాకపోవడంతో సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఆన్‌లైన్ ఉద్యోగాల పేరిట మోసం

6

● ఢిల్లీలో సైబర్ నేరగాడి అరెస్ట్



ఎక్సకవేటర్లతో రోడ్డుకు అడ్డంగా ఉన్న ప్రహరీని తొలగిస్తున్న హైడ్రా అధికారులు

ఆ ఏడు కాలనీలకు దారి క్లియర్

● రోడ్డుకు అడ్డంగా నిర్మించిన ప్రహరీని కూల్చేసిన హైడ్రా 6

ఆన్‌లైన్ గేమింగ్ ముఠా అరాచకం

● యువకుడికి రూ. 20.08 లక్షల శఠగోపం
● 80 బ్యాంకు ఖాతాలు అందజేసిన క్రిమినల్ అరెస్టు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ గేమింగ్‌లో లాభాలు వచ్చినట్లు నమ్మించి నగరవాసి నుంచి రూ.20.8లక్షలు సైబర్‌ముఠా కొల్లగొట్టింది. ఆ ముఠాకు సహకరించి, బ్యాంకు ఖాతాలు అందించిన క్రిమినల్‌ను సిటీ పోలీసులు శనివారం బళ్లారిలో అరెస్టు చేశారు. డీసీపీ ధార కవిత తెలిపిన వివరాల ప్రకారం నగరానికి చెందిన 30 ఏళ్ల యువకుడు ఇన్‌స్టాగ్రామ్ చూస్తున్న క్రమంలో 24బెట్టింగ్ గేమింగ్ అప్లికేషన్ ప్రకటన కనిపించింది. అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకొని ఎవియేటర్, క్రికెట్, రౌలెట్ గేమ్స్‌పై ఇన్వెస్టిమెంట్ చేశాడు. ప్రారంభంలో మంచి లాభాలు అందుకున్నాడు. మెల్లగా అతన్ని గేమింగ్ ఊబిలోకి దింపిన సైబర్ క్రిమినల్స్. లాభాల ఆశ చూపించి భారీస్థాయిలో రూ. 20.08లక్షలు పెట్టుబడి పెట్టించారు. ఆ తర్వాత డబ్బుల విత్‌డ్రా ఆప్షన్స్‌ను క్లోజ్ చేశారు. కాంటాక్టులు కట్ చేశారు. దాంతో మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



ప్రభాకర్

80 బ్యాంకు ఖాతాలు అందించిన క్రిమినల్..

బాధితుని నుంచి కొల్లగొట్టిన డబ్బులు ఏ ఏ ఖాతాల నుంచి వెళ్లాయో సిటీ సైబర్‌క్రైమ్ ఇన్‌స్పెక్టర్ సతీష్‌రెడ్డి గుర్తించారు. నిందితుడు హైదరాబాద్‌కు చెందిన మల్లేషప్ప గారి ప్రభాకర్‌గా గుర్తించి బళ్లారిలో ఉన్న అతన్ని అదుపులోకి తీసుకుని విచారించారు. సైబర్ నేరాలకు పాల్పడుతున్న క్రిమినల్ ముఠాలకు బ్యాంకు ఖాతాలను అందజేస్తున్నట్లు ఒప్పుకున్నాడు. ఇప్పటి వరకు 11 నకిలీ కంపెనీలు సృష్టించి, వివిధ బ్యాంకుల్లో 80 ఖాతాలు తీసి సైబర్ నేరగాళ్లకు అందించినట్లు నిర్ధారించాడు. వాటిని సైబర్ నేరాలకు వినియోగిస్తున్న క్రిమినల్స్ రూ. కోట్లలో డబ్బులు కొల్లగొడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ప్రభాకర్‌ను అరెస్టు చేసి అతని నుంచి 5 మొబైల్స్, 2 చెక్‌బుక్స్, 2డెబిట్ కార్డులు, 1 క్రెడిట్ కార్డు, 3 షెల్ కంపెనీల రబ్బరు స్టాంపులను స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుల ముఠాను పట్టుకోవడానికి ప్రయత్నిస్తామని డీసీపీ కవిత తెలిపారు.

ఒవైసీ మాటలు నమ్మితే మోసపోతారు

వీడియో విడుదల చేసిన ఎమ్మెల్యే రాజాసింగ్

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): కేంద్రం తెచ్చిన వక్ఫ్ బిల్లు సవరణకు వ్యతిరేకంగా హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సభ ఏర్పాటు చేసి ముస్లింలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాడని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన సభలో ఒవైసీకి దమ్ము ఉంటే వక్ఫ్ భూమలను ఎవరు కబ్జా చేశారో... ఎవరు విక్రయించారో.. ఎవరు తక్కువ ధరలకే లీజుకు ఇచ్చారో నిజం చెప్పాలని సవాల్ విసిరారు. ఒవైసీ రెచ్చ గొట్టే ప్రయత్నం చేస్తున్నాడని, ముస్లింలు ఒవైసీ మాటలు నమ్మవద్దని చెబుతూ రాజాసింగ్ శనివారం ఓ వీడియో విడుదల చేశారు. రాష్ట్రంలో ఉన్న వక్ఫ్ భూములు తక్కువ ధరకు లీజుకు ఇచ్చింది కబ్జా చేసి విక్రయించింది ఎంఐఎం నాయకులు కాదా అని ప్రశ్నించారు. వక్ఫ్ భూములను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకువచ్చిందని, ఇది ముస్లింల మేలు కోసమేనన్నారు. మీడియాలో గుర్తింపు కోసమే వక్ఫ్ సవరణ బిల్లు ప్రతులను చింపిన ఒవైసీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వక్ఫ్ బిల్లులో ఏదైనా సవరణలు కావాలంటే చర్చించాలని దానికి కేంద్ర ప్రభుత్వం సమయం కేటాయించిందన్నారు.

బీసీల రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం

- మంత్రివర్గంలో యాదవులు, కుర్మలకు అవకాశం ఇవ్వాలి
- రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య



అభివాదం చేస్తున్న రాజ్యసభ సభ్యుడు కృష్ణయ్య, జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి సభ్యులు

బర్కత్‌పుర, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): బీసీలు రాజ్యాధికారం సాధించడమే అంతిమ లక్ష్యంగా ఉద్యమించాలని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. మంత్రివర్గంలో యాదవులు, కుర్మలకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం రాష్ట్ర ప్లీనరీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రుణాలు అందించాలన్నారు. జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మేకల రాంయాదవ్ మాట్లాడుతూ యాదవ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి రూ.5వేల కోట్ల నిధులు కేటాయించాలన్నారు. యాదవులకు ఒక మంత్రి పదవి, మూడు ఎమ్మెల్సీలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కోకాపేటలో యాదవ భవనాన్ని వెంటనే ప్రారంభించాలని, 50 ఏళ్లు దాటిన గొర్ల కాపర్లకు రూ.5వేల పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడిగా దేవేందర్‌యాదవ్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా అంజలియాదవ్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్, పాండు యాదవ్, నందకిషోర్‌యాదవ్, బాల్‌రాజ్‌యాదవ్, డా. కిరణ్‌కుమార్‌యాదవ్, రాజారాంయాదవ్, వట్టి జానయ్య, గుజ్జ కృష్ణ, నిరంజన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ ప్రాక్టీస్ నెట్స్ ప్రారంభం

గచ్చిబౌలిలోని పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో క్రికెట్ ప్రాక్టీస్ నెట్స్‌ను ప్రారంభిస్తున్న ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు వి.చాముండేశ్వర్‌నాథ్. చిత్రంలో జాతీయ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ గోపీచంద్.

- హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి)

'నిమ్స్' 5, 6 అంతస్తుల్లో చెలరేగిన మంటలు



రోగులను అంబులెన్స్‌లో తరలిస్తున్న దృశ్యం

పంజాగుట్ట, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలోని అత్యవసర విభాగాలు శనివారం సాయంత్రం 5, 6 అంతస్తుల్లో మంటలు చెలరేగాయి. దాంతో ఆ విభాగాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దట్టమైన పొగలు వ్యాపించడంతో రోగులు, వారి సహాయకులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బందికి ఫైరింజన్‌లతో అక్కడికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. నిమ్స్ ఆస్పత్రి డైరెక్టర్ బీరప్ప, సూపరింటెండెంట్ నిమ్మ సత్యనారాయణ, అడిషనల్ సూపరింటెండెంట్ లక్ష్మీభాస్కర్,పంజాగుట్ట ఏసీపీ ఎస్. మోహన్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ శోభన్ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఆయా విభాగాల్లోని రోగులను మరో వార్డుకు మార్చారు. కాగా, మంటలు చెలరేగిన ప్రాంతానికి సమీపంలోని ఓ గదిలో టపాసులు ఉన్నాయని సోషల్ మీడియాలో వైరల్ అంది. ఈ విషయమై సంబంధిత అధికారులను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా తనిఖీ చేస్తున్నామని చెప్పారు. అగ్నిప్రమాదం విషయంలో రాత్రి వరకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.

ముగిసిన సమాహారం నాటకోత్సవాలు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): ఏప్రిల్ 17 నుంచి 19వరకు రవీంద్రభారతిలో సాగిన సమాహారా నాటకోత్సవాలు శనివారం ముగిశాయి. తనికెళ్ల భరణి రాసిన 'గార్ధభాండం', గండవరపు సుబ్బిరామి రెడ్డి రచించిన 'ఆగండి నేనూ వస్తున్నా' నాటకాలు ఆద్యంతం ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించాయి. వాసిరెడ్డి భాస్కరరావు, సుంకర సత్యనారాయణ 1945లో రాసిన 'ముందడుగు' నాటకాన్ని సమాహారా రత్నశేఖర్ రెడ్డి దర్శకత్వంలో ప్రదర్శించారు. 'ట్వెల్వ్ యాంగ్రి జ్యురోర్స్', 'ది ఇంపార్టెన్స్ ఆఫ్ బీయింగ్ ఎర్నెస్ట్' ఇంగ్లిషు నాటకాలు సైతం ఆలోచింపచేశాయి. విద్యార్థుల జీవితం ఇతివృత్తంగా అంజలీ పార్వతి కోడా రచించిన 'ఫెయిర్వెల్' నాటకం ఆకట్టుకుంది. ఈ నాటకాలన్నింటిలో 25ఏళ్ల లోపు యువత భాగస్వామ్యం కావడం తెలుగు రంగస్థలం పట్ల ఆశాభావాన్ని కలిగిస్తుంది.

వేర్వేరు ప్రాంతాల్లో గంజాయి విక్రేతల అరెస్టు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): వేర్వేరు ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 2.30 కిలోల గంజాయి, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. మాసబ్‌ట్యాంక్ విజయ్‌నగర్ కాలనీలో మహ్మద్ బిన్ బషీర్, హమీద్ జావెద్‌లు కలిసి గంజాయి దందా నిర్వహిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు గోల్కొండ ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ పోలీసులు ఆ ప్రాంతానికి వెళ్లి మహ్మద్ బిన్ బషీర్‌ను అరెస్టు చేశారు. అతని వద్ద బైక్, సెల్‌ఫోన్‌తో పాటు 1.30కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బషీర్‌కు సహకరిస్తున్న హమీద్, జావెద్ పరారీలో ఉన్నట్లు ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ టీం లీడర్ అంజిరెడ్డి తెలిపారు. మరో ఘటనలో కుత్బుల్లాపూర్ ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి, అతడి వద్ద కిలో గంజాయి స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ కిషన్ తెలిపారు.

లోన్ యాప్‌లో రుణం

చెల్లించే స్థోమతలేక ఆత్మహత్య



గణేష్(ఫైల్)

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): లోన్‌యాప్‌లో రుణం తీసుకున్న యువకుడు చెల్లించే స్థోమతలేక ఆత్మహత్య చేసుకున్నాడు. మియాపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లాకు చెందిన భరత్, సుగుణ దంపతుల. కుమారుడు గణేష్(23) కుటుంబంతో కలిసి నగరానికి వచ్చి మియాపూర్ ఎంఏనగర్‌లో నివాసముంటున్నాడు. గణేష్ ఫుడ్ డెలవరీ బాయ్‌గా పనిచేస్తుండగా, తండ్రి వంట పని, తల్లి కూలీ పని చేస్తున్నారు. లోన్ యాప్‌లో రుణం తీసుకుని స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టి పూర్తిగా నష్టపోయాడు. తీసుకున్న రుణం చెల్లించే స్థోమతలేక మనస్థాపం చెందిన అతడు శనివారం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

చంపాపేట్, సీతాఫల్‌మండిలో మహేశ్‌బ్యాంకు ఏటీఎంలు



అప్‌గ్రేడ్ చేసిన ఏటీఎంను ప్రారంభిస్తున్న మహేశ్ బ్యాంకు ఉన్నతాధికారులు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ మహేష్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ సీతాఫల్‌మండి, చంపాపేట్ బ్రాంచిలలో రెండు అప్‌గ్రేడెడ్ ఏటీఎంలను ఏర్పాటు చేసింది. కస్టమర్ల కోసం మరిన్ని భద్రతా లక్షణాలతో నెలకొల్పిన సీతాఫల్‌మండి ఏటీఎంను బ్యాంకు డైరెక్టర్ అరుణ్‌కుమార్ భంగాడియా, బ్రాంచ్ డిపాజిటర్ శివకురార్ లహోటి ప్రారంభించగా, చంపాపేట్ బ్రాంచ్‌లో ఏటీఎంను బ్యాంకు డైరెక్టర్ మురళి మనోహర్ పలోడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ అరవింద్ మాట్లాడుతూ తమ బ్యాంకుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాల్లో కలుపుకొని మొత్తం 45 శాఖలు ఉన్నాయని, 2028లోగా మరో 5 శాఖలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నా మని తెలిపారు.

ఆన్‌లైన్‌లో ఉద్యోగాల పేరుతో మోసం

- యువతి నుంచి రూ.1.49 లక్షలు వసూల్,
- ఢిల్లీలో సైబర్ నేరగాడి అరెస్ట్

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్‌లో ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న నిందితుడని సైబర్ క్రైం పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం సిటీ సైబర్ క్రైమ్ డీసీపీ ధార కవిత వివరాలను వెల్లడించారు. గతేడాది డిసెంబర్‌లో నగరానికి చెందిన 27 ఏళ్ల యువతి ఉద్యోగ ప్రయత్నాల్లో భాగంగా తన రెజ్యూమ్‌ను ఇన్‌డీడ్ జాబ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసింది. తర్వాత గుర్తుతెలియని వ్యక్తి నుంచి ఫోన్ చేసి తాను జాబ్స్ ప్లేస్ డాట్ ఇన్ ప్రతినిధిగా పరిచయం చేసుకున్నాడు. నాలుగైదు కంపెనీల్లో ఉద్యోగాలకు మీ రెజ్యూమ్ సెలక్టు అయిందని, జాబ్ రిజిస్ట్రేషన్ ఫీజు కోసం రూ.3 వేలు చెల్లించాలని చెప్పడంతో యువతి డబ్బులు చెల్లించింది. ఆ తర్వాత బ్యాక్‌గ్రౌండ్ వెరిఫికేషన్‌కు రూ.10,999 చెల్లించాలని సూచించాడు. అందుకు యువతి నిరాకరించగా మీకు కచ్చితంగా ఉద్యోగం వస్తుంది. ఉద్యోగం కన్ఫం అయిన తర్వాత మీరు చెల్లించిన డబ్బులు మొత్తం రీఫండ్ చేస్తారని నమ్మించాడు. దాంతో అతను చెప్పిన విధంగా మెడికల్ ఇన్సూరెన్స్, సెక్యూరిటీ డిపాజిట్స్ ఇలా వివిధ రకాల ఫీజుల పేరుతో మొత్తం రూ. 1.49లక్షలు చెల్లించింది. అనంతరం ఉద్యోగం గురించి ప్రస్తావించగా స్పందించడం మానేశాడు. మోసపోయనని గ్రహించిన యువతి సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇన్‌స్పెక్టర్ మట్టం రాజు నేతృత్వంలోని బృందం రంగంలోకి దిగింది. టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా ఢిల్లీకి చెందిన మనీష్‌గా గుర్తించి శనివారం ఢిల్లీలో అతడిని అరెస్ట్ చేశారు.



హైడ్రా జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తున్న ఆరు కాలనీ ప్రజలు

ఆ ఏడు కాలనీలకు దారి క్లియర్

రోడ్డుకు అడ్డంగా నిర్మించిన ప్రహరీని కూల్చేసిన హైడ్రా

హయత్‌నగర్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా తుర్కయాంజల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ లోని శ్రీరంగాపురంకాలనీలో రహదారులపై అడ్డంగా నిర్మించిన ప్రహరీని హైడ్రా శనివారం తొలగించింది. దీంతో శ్రీరంగాపురంకాలనీతో పాటు మరో ఆరు కాలనీలకు రహదారి క్లియర్ అయింది. లేఔట్‌లోని కొన్ని ప్లాట్లను కబ్జా చేయడంతోపాటు 45 అడుగుల విస్తీర్ణంలో ఉన్న ప్రధాన రహదారిపై ప్రహరీ నిర్మించారని, దీంతో ఏడు కాలనీలకు దారిలేకుండా పోయిందని స్థానికులు ఇటీవల హైడ్రాకు ఫిర్యాదు చేసిన సంగతి విదితమే. సాగర్ హైవేను కలిపే 45 ఫీట్ల రోడ్డు, మరో 25 ఫీట్ల వెడల్పు రోడ్లను కూడా కబ్జా చేశారంటూ గోవింద్‌దాస్ అనే వ్యక్తిపై హైడ్రాకు ఫిర్యాదులందాయి. స్థానికంగా ఉన్న పలుశాఖల అధికారులను మేనేజ్ చేసుకుంటూ, కోర్టు ఉత్తర్వులను లెక్క చేయకుండా ఆక్రమణలకు పాల్పడుతున్నారని పలువురు వారివారి ఫిర్యాదుల్లో ఆరోపించారు. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాత రహదారులపై ఉన్న ఆక్రమణలను హైడ్రా తొలగించింది. నాయకులు, అధికారుల చుట్టూ తిరిగినా పరిష్కారం కాని సమస్య, హైడ్రాకు చేసిన ఫిర్యాదుతో పరిష్కారమైనదని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

గలీజు దందా..

(7వ పేజీ తరువాయి)

ముఠాల ఆటకట్టిస్తున్నారు. గతేడాది హ్యూమన్ ట్రాఫికింగ్‌పై ట్రై కమిషనరేట్స్‌లో పోలీసులు 158 కేసులు నమోదు చేశారు. 223 మంది బాధితులను రక్షించారు. పదుల సంఖ్యలో ట్రాఫికింగ్ ముఠాలను పట్టుకున్న పోలీసులు 363 మంది నేరస్థులను అరెస్టు చేసి కటకటాల్లోకి నెట్టారు.

- ఇటీవల చాదర్‌ఘాట్, ఖైరతాబాద్‌లలో సిటీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి గుట్టుగా ఇళ్లలో అనైతిక (వ్యభిచారం) కార్యకలాపాలు నిర్వహిస్తున్న ముఠాల గుట్టు రట్టు చేశారు. విటులు, దళారులను కలిపి మొత్తం 18 మందిని అరెస్టు చేశారు. కొంతకాలంగా దేశ విదేశాల నుంచి అమ్మాయిలను అక్రమంగా రవాణా చేస్తున్న ముఠాలు గుట్టుగా ఈ గలీజు దందాను నిర్వహిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ముగ్గురు మైనర్లు, నలుగురు యువతులను రక్షించారు.
- పంజాగుట్ట, ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో రెండు ముఠాలను పట్టుకున్న పోలీసులు నలుగురు విదేశీ యువతులను రక్షించారు. వారిని ఎఫ్ఆర్ఆర్‌వో సహకారంతో సురక్షితంగా వారి దేశాలకు పంపించారు. ఇవి మచ్చుకు కొన్ని మాత్రమే. ఇలాంటి ముఠాలను ట్రై కమిషనరేట్ పరిధిలో తరచుగా వెలుగులోకి వస్తున్నాయి.

జలమండలిని దిగ్బంధిస్తాం

తాగునీటి సమస్య పరిష్కరించాలని బీజేపీ ధర్నా

రాజేంద్రనగర్, ఏప్రిల్19 (ఆంధ్రజ్యోతి): రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఉన్న భూములు అమ్మితే తెలంగాణ ప్రభుత్వం నడుస్తుందని, అలాంటి రాజేంద్రనగర్‌లోనే తాగునీటికి కటకట ఉందని దీంతోపాటు డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని బీజేపీ రంగారెడ్డి జిల్లా రూరల్ అధ్యక్షుడు పంతంగి రాజ్‌భూపాల్ గౌడ్ ఆరోపించారు. రాజేంద్రనగర్, అత్తాపూర్, మైలార్‌దేవుపల్లి, సులేమాన్‌నగర్, శాస్త్రీపురం డివిజన్‌లలో ఈ సమస్యలను పరిష్కరించాలంటూ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ పొన్నమోని మల్లేశ్ యాదవ్ అధ్యక్షతన శనివారం బుద్వేల్ జలమండలి కార్యాలయం ఎదుట ఖాళీ కుండలతో ధర్నా నిర్వహించారు. నియోజకవర్గంలో జంట జలాశయాలు ఉన్నాయని, ఎన్నో చెరువులు, కుంటలు ఉన్నప్పటికి తాగునీటి ఇబ్బందులు ఉన్నాయన్నారు. చెరువులు, కుంటలు చాలా వరకు కబ్జా అయ్యాయని ఆరోపించారు. ప్రజలు సమస్యలతో అల్లాడుతుంటే ముఖ్యమంత్రి, మంత్రులు విదేశాలకు వెళుతున్నారని, వారు రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు తేవడానికి వెళ్లడం లేదని, దోచుకున్నది దాచుకోవడానికే వెళుతున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాళా తీయించిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలాగే తయారైందన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యేకు ప్రజా సమస్యల మీద సోయిలేదని, ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీలోకి వెళ్లడమే ఆయన పనిగా పెట్టుకున్నారన్నారు.


ధర్నాలో మాట్లాడుతున్న బీజేపీ రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్‌భూపాల్ గౌడ్


రాజేంద్రనగర్ జలమండలి జీఎం సాయిలక్ష్మికి వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

ఖాళీకుండతో నిరసన

అత్తాపూర్ డివిజన్‌లో మంచినీరు సరిగ్గా రావడం లేదు. లో ప్రెషర్ సమస్య తీవ్రంగా ఉందని అత్తాపూర్ కార్పొరేటర్ మోంద్ర సంగీత ఖాళీకుండతో రాజేంద్రనగర్ జలమండలి కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ధర్నాలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేంరాజ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, కార్యదర్శి ఎం.కొమురయ్య, చేవెళ్ల పార్లమెంటు నాయకులు ఎన్.మల్లారెడ్డి, జోగి రవి, రాష్ట్ర నాయకులు జోగి రవి, కాడెం సుదాకర్, అడికె రాజు, రాజేంద్రనగర్, అత్తాపూర్, మైలార్‌దేవుపల్లి డివిజన్‌ల అధ్యక్షులు గుంజ బాబురావు సులిగె వెంకటేశ్, అడికె జనార్ధన్, రంగారెడ్డి జిల్లా నాయకులు నవారు మురళీధర్‌రెడ్డి, ఎస్.విజయ్‌కుమార్, డి.సత్యనారాయణ ముదిరాజ్, సూరెడ్డి వినయ్‌రెడ్డి, బండారి బాలక్రిష్ణ, పసుపుల సందీప్ ముదిరాజ్, పి.సంతుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.


ఖాళీకుండతో నిరసన వ్యక్తం చేస్తున్న అత్తాపూర్ కార్పొరేటర్ మోంద్ర సంగీత

ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తాం

ఎండాకాలం ప్రారంభం కాకముందే నీటి సమస్యలు ఏర్పడ్డాయని, ఈ సమస్య రాజేంద్రనగర్ సర్కిల్ లోనే కాదని, గండిపేట్ మున్సిపల్ కార్పొరేషన్, మణికొండ మున్సిపాలిటీలలో కూడా ఉంది. అపార్ట్‌మెంట్‌ల నివాసులు రూ.5వేలు పెట్టి ట్యాంకర్లు కొంటున్నారని, ఈ సమస్యలను ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పరిష్కరించాలి. లేకుంటే ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తాం.

- బీజేపీ రాజేంద్రనగర్ ఇన్‌చార్జి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

అభివృద్ధి కోసమే పార్టీలు మారుతున్నానంటున్న ఎమ్మెల్యే తాను అభివృద్ధి చెందడానికే పార్టీలు మారుతున్నారు తప్ప అభివృద్ధిపై ఆయనకు చిత్తశుద్ధి లేదన్నారు. టీడీపీ లో గెలిచి టీఆర్ఎస్ లోకి వెళ్లారని, బీఆర్ఎస్ నుంచి గెలిచి తిరిగి కాంగ్రెస్ లోకి వెళ్లారని ఆరోపించారు. ప్రకాశ్‌గౌడ్ పార్టీ మారడానికి బ్రీఫ్ కేసు, కండువాలు రెడీగా పెట్టుకుని ఉంటారని ఎద్దేవా చేశారు. రాజేంద్రనగర్ లో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ గెలవడం దురదృష్టకరమని, ఆయనకు మైనారిటీలు ఓట్లు వే స్తుండటంతోనే గెలుస్తున్నాడన్నారు. ఇది ఆయనే స్వయంగా చెప్పుకుంటున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. తెలంగాణలో రాబోయే రోజులలో ఏర్పడే ప్రభుత్వం బీజేపీ అని అధికారులు జాగ్రత్తగా పనిచేయాలని సూచించారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడితేనే తెలంగాణలో ఉన్న సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్‌లో నీటి సరఫరా అయ్యే సమయంలో అధికారులు బస్తీలలో పర్యటించి 24 గంటలలోపు సమస్యను పరిష్కరించాలని, లేని పక్షంలో జలమండలి కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని హెచ్చరించారు.

విద్యుత్ షాక్‌తో కార్మికుడి మృతి

రాజేంద్రనగర్, ఏప్రిల్19 (ఆంధ్రజ్యోతి) : విద్యుదాతానికి గురై టైల్స్ పని చేసే ఓ కార్మికుడు శుక్రవారం మరణించాడు. ఎల్‌బీ నగర్ ప్రాంతంలో నివాసం ఉండే ముఖేశ్ (40), స్నేహితుడు మనోజ్ తో కలసి బండ్లగూడ ప్రాంతంలో టైల్స్ పనులు చేస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం వర్షం కురువడంతో బండ్లగూడ మహేశ్వరీ ఆయిల్ మిల్ వద్ద గల రోడ్డుపై వరదనీరు వచ్చి చేరింది. అక్కడ నుంచి ముఖేశ్ తన ద్విచక్ర వాహనాన్ని తోసుకుంటు వెళుతుండగా విద్యుత్ వైర్ల కింద పడి షాక్ కు గురయ్యాడు. ఈ ప్రమాదంలో ముఖేశ్ అక్కడిక్కడే మృతి చెందాడు. మైలార్‌దేవుపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య

రాజేంద్రనగర్, ఏప్రిల్19 (ఆంధ్రజ్యోతి) : అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన శుక్రవారం రాత్రి మైలార్‌దేవుపల్లిలో జరిగింది. మైలార్‌దేవుపల్లికి చెందిన మల్లేశ్ యాదవ్ (35) ఆరు నెలలుగా టీబీ వ్యాధి తో బాధపడుతున్నాడు. దీంతో ఆయన తాగుడుకు అలవాటు పడిపోయాడు. వ్యాధి తగ్గకపోవడంతో మనస్థాపానికి గురైన మల్లేశ్ శుక్రవారం సాయంత్రం పురుగుల మందు తాగాడు. మైలార్‌దేవుపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


కొత్తపేట్‌లో ప్రమాణం చేస్తున్న కాంగ్రెస్ నేతలు షైక్ జహంగీర్, తదితరులు

కాంగ్రెస్ పథకాలపై ఇంటింటి ప్రచారం

పహాడీషరీఫ్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): టీపీసీసీ చేపట్టిన జైబాపు జైభీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేట్ కాలనీలో కాంగ్రెస్ నేతలు, షైక్ జహంగీర్, తయ్యాబ్ దహని, షాకేర్, బారి, తదితరులు పాదయాత్రగా ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం గాంధీజీ, అంబేడ్కర్‌తో పాటు భారత రాజ్యాంగాన్ని సైతం అగౌరవపరుస్తూ అనాగరికంగా వ్యవహరిస్తున్నదని వారు ఆరోపించారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలని, రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని ఆదరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు షాకేర్, అహ్మద్ బామ్, బారి, రిజవాన్, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



చలో దారుస్సలాం సభకు షాహిన్ నగర్ నుంచి ర్యాలీగా బయలుదేరుతున్న మజ్లిస్ నాయకులు, కార్యకర్తలు

దారుస్సలాం సభకు తరలివెళ్లిన మజ్లిస్ నేతలు

పహాడీషరీఫ్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): కేంద్రం వక్ఫ్ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ అల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో మజ్లిస్ ప్రధాన కార్యాలయం దారుస్సలాంలో నిర్వహిస్తున్న సభకు పాత బస్తీలోని చార్మినార్, చంద్రాయాన్ గుట్ట, యాకుత్ పురా నియోజకవర్గాలలోని అన్ని డివిజన్‌ల నుంచి నగర శివారులోని జల్‌పల్లి మున్సిపాలిటీ నుంచి ముస్లింలు భారీగా తరలి వెళ్లారు. ర్యాలీకి మున్సిపాలిటీ ఇన్‌చార్జి అహ్మద్ సాది, మాజీ చైర్మన్ అబ్దుల్లా సాది, మాజీ మండల ఉపాధ్యక్షుడు ఓమర్ బామ్, మాజీ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ర్యాలీగా బయలు దేరారు. ర్యాలీలో వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలని ప్లకార్డులు ప్రదర్శించారు.

ముస్లిమేతర బస్తీలపై సవతితల్లి ప్రేమ

జల్‌పల్లి బీజేపీ అధ్యక్షుడు కపిల్‌గౌడ్

పహాడీ షరీఫ్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేట్ ఓల్డ్ విలేజ్‌లో పాలకులు ప్రజా ప్రతినిధులు ముస్లిమేతర బస్తీలపై సవతితల్లి ప్రేమ చూపిస్తున్నారని జల్‌పల్లి బీజేపీ అధ్యక్షుడు కపిల్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ, మున్సిపాలిటి పరిధిలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చేస్తున్నామని ప్రకటిస్తూ, అందుకు విరుద్ధంగా కొత్తపేట్ ఓల్డ్ విలేజ్‌లో ప్రజా ప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఐదేళ్లు గడుస్తున్నా, ప్యాచ్ వర్క్ పనులు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్ల క్రితం మంచినీటి పైప్‌లైన్ వేసి నేటికీ ప్యాచ్ వర్క్ పనులు చేయలేదని ప్యాచ్‌వర్క్ పనులు చేయడం లేదని ఆరోపించారు.


కొత్తపేట్ ఓల్డ్ విలేజ్‌లో ప్యాచ్‌వర్క్ చేయని రోడ్డు



నృత్య మెలకువలు నేర్చుకుంటున్న కళాకారిణులు

ఉత్సాహభరితం.. నృత్యం

మంగళ్‌హాట్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : శ్రీ కృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయంలో నవ్యనాటక సమితి ఆధ్వర్యంలో ప్రఖ్యాత నర్తకి, పద్మభూషణ్, విదుషి స్వప్నసుందరి నిర్వహిస్తున్న 'చైత్ర చంద్రిక' అభినయ వర్క్‌షాపు ఉత్సహభరితంగా కొనసాగుతోంది. శనివారం రెండోరోజు కార్యక్రమంలో పాల్గొన్న నృత్య గురువులకు, యువ కళాకారులకు స్వప్న సుందరి - ఆలయ సంప్రదాయ కళాకారిణులతో అరుదైన 'జావళి'కి అభినయం చేసే విధానంలోని మెలకువలు, అలాగే అభినయ విద్యలో ప్రతీ సాహిత్య పదానికి పదార్థాభినయం, వాక్యార్థాభినయం, విశేషాభినయం చేసే పద్ధతిని నేర్పించారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు వేమరాజు విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


ఉద్యమకారుల ప్లీనరీ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ చీమ శ్రీనివాస్

ఉద్యమకారులకు గుర్తింపుకార్డులు ఇవ్వాలి

బర్కత్‌పుర, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు జారీచేయాలని, సాంస్కృతిక విభాగంలో కళాకారులకు 1000 ఉద్యోగాలు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఈ నెల 21న జరగనున్న ఉద్యమకారుల ప్లీనరీ వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్‌లు ఇవ్వాలన్నారు. ఉద్యమకారుల సంక్షేమబోర్డును ఏర్పాటుచేయాలని, సంక్షేమ పథకాలలో 20 శాతం ఉద్యమకారులకు కేటాయించాలని కోరారు. విద్యార్థి ఉద్యమకారులకు ఉద్యోగ నియామకాలలో 5 శాతం రిజర్వేషన్‌లు కేటాయించాలని, మార్వాడీల ఆధిపత్యాన్ని తగ్గించాలని, తెలంగాణ సినిమా, విద్య పాలసీలను ప్రకటించాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈనెల 21న సికింద్రాబాద్ సీతాఫల్‌మండిలోని జీహెచ్ఎంసీ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మణికొండలో కాంగ్రెస్ నాయకుల సమావేశం

నార్సింగ్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో సోమవారం నుంచి నిర్వహించే జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ కోరారు. ఈ కార్యక్రమం సోమవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మణికొండలో ప్రారంబిస్తారని ఆయన తెలిపారు. శనివారం రాత్రి పుప్పాల్‌గూడాలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు.

'హుసేనీ ఆలం కళాశాల'లో డాక్యుమెంటరీ ప్రదర్శన

మదీన, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : హుసేనీ ఆలం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో "ఎంపవరింగ్ మైండ్ అండ్ షేపింగ్ ఫ్యూచర్" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విద్యాసంవత్సరంలో చేపట్టిన తరగతుల నిర్వహణ, సెమినార్‌లు, వైజ్ఞానిక ప్రదర్శనలు, సింపోజియంలను డిజిటలైజేషన్ చేశారు. శనివారం కళాశాల సెమినార్ హాల్‌లో డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మౌలానా ఆజాద్ ఉర్దూ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ మహ్మద్ అబ్దుల్ సమీ సిద్దిఖీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అప్పియ చిన్నమ్మ, రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు మహ్మద్‌గౌస్, అధ్యాపకులు ఫర్హానా సుల్తానా, సయ్యద్ జొహ్రా జబీన్, ముబీన్ సుల్తానాతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు పాతబస్తీ ఐటీఐ కళాశాలలో అప్రెంటీస్ మేళా

మదీన, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : పాతబస్తీ జూపార్కు సమీపంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈనెల 21న 'ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటీస్ మేళా' నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రేణుక తెలిపారు. ఉదయం 10.30 గంటలనుంచి 2 గంటలవరకు ఈ మేళా ఉంటుందన్నారు. ఎస్సెస్సీ, ఐటీఐ, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ చేసిన 18 ఏళ్లు పైబడిన యువతీ యువకులు పాల్గొనవచ్చన్నారు. ఆసక్తి గల యువతీ యువకులు తమ బయోడేటాతో విద్యార్హత సర్టిఫికెటుతో హాజరు కావాలని సూచించారు. ఇతర వివరాలను అప్రెంటీస్ సలహాదారు కె.శ్యాంసుందర్‌ను 9394897582 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

సబితమ్మ కృషితోనే జల్‌పల్లి అభివృద్ధి : అఫ్జల్

పహాడీషరీఫ్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కృషితోనే మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందని మాజీ ఎంపీటీసీ షేక్ అఫ్జల్ అన్నారు. జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న వాదే ముస్తాఫా కాలనీలో రూ.67 లక్షల నిధులతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔట్‌లెట్ నిర్మాణ పనులను, రూ.15 లక్షలతో సీసీ రోడ్డు పనులను షేక్ అఫ్జల్ స్థానికులతో కలిసి పరిశీలించారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందిస్తాం

జయశంకర్ వ్యవసాయ వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జానయ్య

రాజేంద్రనగర్, ఏప్రిల్19 (ఆంధ్రజ్యోతి) : నాణ్యమైన విత్తనం - రైతుకు నేస్తం పేరిట జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్రంలోని 12వేల రెవెన్యూ గ్రామాలలో గ్రామానికి ఐదుగురు రైతుల చొప్పున 40వేల మంది రైతులకు వరి, కందులు, పెసలు, మినుములు, జొన్న పంటలకు సంబంధించి నాణ్యమైన విత్తనాలు అందిస్తామని, జయశంకర్ వ్యవసాయ వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్నారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం 116వ అకాడమిక్ కౌన్సిల్ సమావేశం శనివారం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అధ్యక్షతన రాజేంద్రనగర్‌లో జరిగింది. అకాడమిక్ కౌన్సిల్ సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ, యూరియా వాడకం, పురుగుమందుల సక్రమ వినియోగం, నీటి సామర్థ యాజమాన్యం వంటి 5-6 అత్యవసర సాగుకు సంబంధించిన అంశాలపై రైతులలో అవగాహన కల్పించడానికి మే 6 నుంచి జూన్ 13వ తేదీ వరకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు - అన్నదాతల అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయంలో 300 మంది బోధనా సిబ్బంది నియామకాలను చేపట్టడానికి ప్రభుత్వానికి రాయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ముందుగా నేపాల్ కు చెందిన 10 మంది విద్యార్థులకు అవకాశం కల్పిస్తామన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేసిన ప్రతి విద్యార్థికి నెలకు రూ. 30వేల ఉపకార వేతనం ఇస్తు రెండేళ్ల పాటు విశ్వవిద్యాలయంలోనే పోస్టు డాక్టోరల్ అకాడమిక్ అప్రెంటీస్‌షిప్ చేసుకునే అవకాశం ఇస్తు విశ్వవిద్యాలయం వారి సేవలను వినియోగించుకుంటుందన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్, డీన్ అగ్రికల్చర్ డాక్టర్ ఝాన్సీ రాణి, డీన్ పీజీ స్టడీస్ డాక్టర్ కేబీ ఈశ్వరీ, డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, డీన్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ రమణారావు తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ వర్సిటీ అకాడమిక్ కౌన్సిల్ సమావేశంలో ప్రొఫెసర్ జానయ్య

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనతో కంపెనీలకే లాభం

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ప్రైవేటు కంపెనీలకు లాభం చేకూరే విదంగా ఉందని ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్నారు. శనివారం రాజేంద్రనగర్ లో జరిగిన వ్యవసాయ విశ్వవిద్యాలయం 116వ అకాడమిక్ కౌన్సిల్ సమావేశాల అనంతరం విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. ఫసల్ బీమా యోజన కోసం సంవత్సరానికి రూ. 28వేల కోట్ల ప్రీమియం కడితే రైతులకు కేవలం రూ.7వేల కోట్లు మాత్రమే ఇచ్చారని నివేదికలు చెబుతున్నాయని గుర్తు చేశారు. తెలంగాణలో ప్రతి ఎకరం భూమికి బీమా చేయడానికి మొదటి సారి రూ. 3వేల కోట్లు అవుతుందని, ఆ తర్వాత సంవత్సరాలలో కేవలం వెయ్యి కోట్లు మాత్రమే అవుతుందని ఈ పథకాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రిని కోరామన్నారు. తెలంగాణ రైతులకు ఇన్సూరెన్స్ ను కల్పించడానికి అగ్రికల్చరల్ ఇన్సూరెన్స్ కంపెనీలతో కలసి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ఎన్ఐఆర్‌డీపీఆర్‌కు కేంద్రం గ్రాంట్ ఇవ్వాలి : ఉద్యోగులు


ఎంపీల బృందంతో సమావేశమైన ఎన్ఐఆర్‌డీపీఆర్ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు


ఎన్ఐఆర్‌డీపీఆర్ గేటు ముందు విశ్రాంత ఉద్యోగులు

రాజేంద్రనగర్, ఏప్రిల్19 (ఆంధ్రజ్యోతి) : రాజేంద్రనగర్ లో గల జాతీయ గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ సంస్థ (ఎన్ఐఆర్‌డీపీఆర్)కు ప్రతి సంవత్సరం కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ద్వారా కేటాయించే బడ్జెట్ ను యథావిధిగా కేటాయించేటట్లు చూడాలని ఆ సంస్థ ఉద్యోగులు కోరారు. శనివారం ఎన్ఐఆర్‌డీపీఆర్ ను సందర్శించిన పార్లమెంటు స్టాండింగ్ కమిటీ ఎంపీల బృందాన్ని ఆ సంస్థ అకాడమిక్ అసోసియేషన్, ఎంప్లాయిస్ అసోసియేషన్, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి తమ విన్నపాలను తెలియజేశారు. ఎన్ఐఆర్‌డీపీఆర్ కు డైరెక్టర్ జనరల్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్, రిజిస్ట్రార్, ఫైనాన్స్ అడ్వైజర్ నియామకాలను చేపట్టాలన్నారు. దేశంలో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ సంస్కరణలను అమలు చేయడంతో పాటు దేశ విదేశాలకు చెందిన గ్రామీణాభివృద్ధి నిపుణులకు శిక్షణ ఇస్తున్న ఎన్ఐఆర్‌డీపీఆర్ కు ప్రతీసారి ఇస్తున్న మాదిరిగానే ఈ ఆర్థిక సంవత్సరం కూడా రూ. 80 కోట్ల గ్రాంట్ ను కేటాయించాలన్నారు. దానికి పార్లమెంటు స్టాడింగ్ కమిటీ చైర్మన్ సప్తగిరి శంకర్ ఉల్కా నేతృత్వంలోని 10 మంది ఎంపీల బృందం సానుకూలంగా స్పందించినట్లు ఉద్యోగులు తెలిపారు.

విశ్రాంత ఉద్యోగులను అడ్డుకున్న సెక్యూరిటీ

గ్రామీణాభివృద్ధిపై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎన్ఐఆర్‌డీపీఆర్ కు వచ్చారని తెలుసుకుని ఆ సంస్థ విశ్రాంత ఉద్యోగులు ఉదయం 9గంటలకు సంస్థలోకి వెళ్లడానికి ప్రయత్నించగా సెక్యూరిటీ సిబ్బంది పోలీసులతో కలసి అడ్డుకున్నారు. ఈ క్రమంలో పరమేశ్వర్ అనే విశ్రాంత ఉద్యోగి అస్వస్థతకు గురయ్యాడు. దీంతో ఆయనకు వైద్యసేవలను అందించారు. విషయాన్ని కమిటీ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లగా సంస్థలోకి రానియ్యాలని సూచించారు.

రన్ ఫర్ జీసస్..



రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో పాల్గొన్న క్రైస్తవులు

అఫ్జల్‌గంజ్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ పర్వదినాలను పురస్కరించుకుని క్రైస్తవులు శనివారం సికింద్రాబాద్ సెంట్ మేరీస్ చర్చి నుండి ఆబిడ్స్‌లోని జార్జ్ హైస్కూల్ వరకు రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. చర్చిల పాస్టర్లు, క్రైస్తవ సంఘాల నాయకులు పెద్దసంఖ్యలో యేసు క్రీస్తు వారి శిలువ మరణం, పునరుత్థాన సందేశాలను ప్రకటించే సువార్త ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆరాధన టీవీ దేవప్రియ పుల్లా, తదితరులు పాల్గొన్నారు.

పాతబస్తీ క్రైస్తవులు..

మదీన, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : గుడ్‌ఫ్రైడేను పురస్కరించుకుని సికింద్రాబాద్‌లో నిర్వహించిన 'రన్ ఫర్ జీసస్' కార్యక్రమంలో పాతబస్తీకి చెందిన క్రైస్తవులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఓల్డ్ సిటీ చర్చెస్ కన్వీనర్ బురగల్ల ఆనందం ఆధ్వర్యంలో బహదూర్‌పురా, చాంద్రాయణగుట్ట, చార్మినార్, యాకుత్‌పురా, కార్వాన్ నియోజకవర్గాలకు చెందిన క్రైస్తవులు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. సికింద్రాబాద్ నుంచి ఆబిడ్స్‌లోని సెయింట్ జార్జ్ స్కూల్‌వరకు కీర్తనలు ఆలపిస్తూ ర్యాలీ నిర్వహించారు.

బుద్వేల్‌లో...

రాజేంద్రనగర్, ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి) : రాజేంద్రనగర్ సర్కిల్‌లో బుద్వేల్ యునైటెడ్ చర్చిల ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 20వ తేదీన ఉదయం 5 గంటల నుంచి ఏడు గంటల వరకు రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం పక్కన షీడ్జ్ మెమోరియల్ మెథడిస్ట్ చర్చి ఆధ్వర్యంలో ఈస్టర్ అరుణోదయ ఆరాధనలు జరుగనున్నాయి.

సలాం జిందగీ ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభం


ప్రారంభోత్సవంలో పొన్నం రవి చంద్ర, రవీందర్ తదితరులు

రవీంద్రభారతి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ ఫొటోగ్రాఫర్ సన్నీ పల్లె (శ్రీకాంత్) తీసిన చిత్రాలతో కూడిన ఫొటో ఎగ్జిబిషన్ శనివారం ప్రారంభమైంది. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సలాం జిందగీ పేరిట ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్ కు ముఖ్య అతిథులుగా ప్రముఖ రచయిత, నంది అవార్డు గ్రహీత పొన్నం రవిచంద్ర, ప్రముఖ రచయిత కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీతలు పసునూరి రవీందర్, మానస, నటుడు ముని, ఖాజా అఫ్రిది, బత్తిని వినయ్ కుమార్ తదితరులు హాజరై జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం రవి చంద్ర మాట్లాడుతూ.. సన్నీ తీసిన చిత్రాలు జీవం ఉట్టిపడే విధంగా ఉన్నాయన్నారు. పసునూరి రవీందర్ మాట్లాడుతూ.. అక్షరాలతో కవిత్వం రాసినట్లు కెమెరాతో చక్కటి కవిత్వం చెప్పేలా ఫొటోలు తీయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో సినీ హీరో తిరువీర్, హోమ్ టౌన్ వెబ్ సిరీస్ దర్శకుడు పల్లె శ్రీకాంత్ రెడ్డి, నటి శరణ్య, పుష్ప ఫేం పావని కరణం పాల్గొన్నారు.

'ఆంధ్రజ్యోతి' బైక్ విజేతకు చెక్ అందజేత



బైక్ విజేత సిద్దిపేటకు చెందిన వేణుకృష్ణకు చెక్ అందజేస్తున్న హరీశ్‌రావు

సిద్దిపేట కల్చరల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): 'ఆంధ్రజ్యోతి' కార్ అండ్ బైక్ రేస్ లక్కీ డ్రాలో బైక్‌ను గెలుచుకున్న సిద్దిపేటకు చెందిన సొప్పదండి వేణుకృష్ణకు శనివారం చెక్‌ను అందజేశారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు చేతుల మీదుగా వేణుకృష్ణకు ఇందుకు సంబంధించిన చెక్‌ను అందజేశారు. వేణుకృష్ణ సంతోషం వ్యక్తం చేస్తూ, 'ఆంధ్రజ్యోతి' పాఠకుడిగా ఉండటం వల్ల వార్త, విశేషాలు తెలుసుకోవటంతో పాటుగా బహుమతిని గెలుచుకోవటం ఆనందంగా ఉందన్నారు.

వక్ఫ్‌బోర్డు చట్ట సవరణను తిప్పికొట్టాలి

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు



సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకట్‌రెడ్డి

పంజాగుట్ట, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన వక్ఫ్‌బోర్డు చట్ట సవరణను దేశ పౌరులందరూ ఏకమై తిప్పికొట్టాలని పలువురు రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు పిలుపునిచ్చారు. రైతు ఉద్యమం తరహాలో మరో పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు. సీపీఐ హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వక్ఫ్ సవరణ చట్టం ఎవరి కోసం? అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. పార్టీ జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి కమతం యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రం తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా తమ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేశారని తెలిపారు. ఒక వైపు న్యాయపోరాటం, మరో వైపు ప్రజా ఉద్యమాలతో కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగడుతామని చెప్పారు. కేరళలో జరగనున్న పార్టీ జాతీయ కౌన్సిల్ సమావేశంలో వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఓ విధానపరమైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. సామాజిక శాస్త్రవేత మోటూరి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఈ చట్ట సవరణ అదానీ, అంబానీల కోసమేనని, దేశాన్ని గుజరాతీ వ్యాపారుల నుంచి విముక్తి చేసేందుకు ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇటి నర్సింహ, ఎంబీటీ అధికార ప్రతినిధి అహ్మదుల్లా ఖాన్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్, ఇన్సాఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మునీర్ పటేల్, భారత జాతీయవాదుల ఉద్యమం జాతీయ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ అలీ జుబేర్, ముస్లిం సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో వివిధ ముస్లిం సంఘాలు, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు నాయకులు సైబాబా, మౌలానా ఫసియుద్దీన్ ఖాస్మి, మెహబూబ్ మదానీ, మొహమ్మద్ అబ్దుల్ సుభాన్, మౌలానా ఖైరుద్దీన్ సూ, డాక్టర్ ఆసిఫ్ ఉమ్రీ, సయ్యద్ నవీద్, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు ఎన్.శ్రీకాంత్, షంషుద్దీన్, ఎండీ సలీం, సలీం ఖాన్, కాంపల్లి శ్రీనివాస్, జిన్నరేష్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక' పోలింగ్ కేంద్రాల వద్ద ఆంక్షలు

మద్యం దుకాణాలు బంద్ ● ఆదేశాలు జారీ చేసిన నగర సీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నగరంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఆంక్షలతో పాటు మద్యం విక్రయాలపై నిషేధం విధిస్తూ నగర సీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 23న హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికలు, ఈ నెల 25న కౌంటింగ్ తర్వాత ఫలితాలు వెల్లడిస్తారు. ఓటింగ్, కౌంటింగ్ సజావుగా సాగేందుకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేయడంతో పాటు, పోలింగ్ కేంద్రాల వద్ద, కౌంటింగ్ సెంటర్ల వద్ద ఆంక్షలను విధించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడటం, ర్యాలీలు, పార్టీ గుర్తులు చూపడం, లాఠీలు కర్రలు కలిగి ఉండటం, సభలు సమావేశాలపై నిషేధం విధించారు. పోలింగ్ స్టేషన్‌ల వద్ద ఈ నెల 23న ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు తిరిగి కౌంటింగ్ సందర్భంగా ఈనెల 25 ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు. ఈనెల 21 సాయంత్రం 4 గంటల నుంచి 23వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు, కౌంటింగ్ సందర్భంగా ఈనెల 25 ఉదయం 6 గంటల నుంచి రాత్రి 6 గంటల వరకు మద్యం అమ్మకాలపై నిషేధం విధించారు.

టెన్త్, ఇంటర్ ఓపెన్ పరీక్ష కేంద్రాల వద్ద..

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): పదోతరగతి, ఇంటర్ ఓపెన్ పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలను విధిస్తూ సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 20 నుంచి మే 3 వరకు నగరంలో పలు ప్రాంతాల్లో టెన్త్, ఇంటర్ ఓపెన్ స్కూల్ (థియరీ) పరీక్షలు నిర్వహిస్తున్నారు. బీఎన్ఎస్ఎస్ 163 ప్రకారం.. పరీక్ష కేంద్రాల నుంచి 200 మీటర్ల దూరంలో గుంపుగా నిలబడటంపై ఆంక్షలు విధించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయత్రం 5.30 గంటల వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద జీరాక్స్, ఇంటర్నెట్ సెంటర్‌లు మూసివేయాలని సీపీ పేర్కొన్నారు.

సోనియా, రాహుల్‌ను టచ్ చేస్తే బీజేపీ సర్కార్ కుప్ప కూలుతుంది

● మాజీ ఎంపీ వి.హన్మంతరావు

హైదరాబాద్, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): సోనియా, రాహుల్ గాంధీలను టచ్ చేస్తే దేశంలో బీజేపీ ప్రభుత్వం కుప్ప కూలిపోతుందని మాజీ ఎంపీ వి.హన్మంతరావు హెచ్చరించారు. గతంలో జనతా పార్టీ చేసిన తప్పు ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. శనివారం గాంధీభవన్‌లో హన్మంతరావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నేషనల్ హెరాల్డ్ పత్రికలో మనీలాండరింగ్ చేశారని సోనియా, రాహుల్ గాంధీపై కేసులు పెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. మోదీ, అమిత్ షాలు సోనియా, రాహుల్ గాంధీపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. అదానీ, విజయమాల్యాపై ఉన్న మనీలాండరింగ్ కేసులపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

నార్సింగ్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన లావణ్య



నార్సింగ్ పోలీస్‌స్టేషన్ వద్ద లావణ్య

నార్సింగ్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): రాజ్‌తరుణ్ కుటుంబ సభ్యులపై లావణ్య ఇచ్చిన ఫిర్యాదుపై కేసు దర్యాప్తు కోసం లావణ్య నార్సింగ్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. తనపై దాడి జరిగిందని, విచారించాలని పోలీసులను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన అవసరం నిమిత్తం తాను ఉంటున్న ఇంటి డాక్యుమెంట్లు ఓ మంత్రి బంధువు వద్ద గతంలో కుదువపెట్టి రూ.25 లక్షలు తీసుకున్నానని తెలిపారు. ప్రస్తుత లెక్కల ప్రకారం ఆ డబ్బులు కట్టకపోతే ఇల్లు వారి సొంతం అవుతుందని తెలిపారు. ఇకపై తాను ప్రైవేట్ లైఫ్ గడుపుతానని ఆమె పేర్కొన్నారు.

పరిశోధనలను పంచుకోవడం ద్వారా సమగ్రమైన చికిత్స



మాట్లాడుతున్న డాక్టర్ శరత్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): తాజా పరిశోధనలు, అనుభవాలను పంచుకోవడం ద్వారా రోగులకు మరింత సమగ్రమైన, వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా చికిత్సలు అందించగలుగుతామని మెడికవర్ ఆస్పత్రి డైరెక్టర్, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ ఏ.శరత్ రెడ్డి పేర్కొన్నారు. కాలేయ, క్లోమ, పిత్త మార్గాల క్యాన్సర్ ఆధునిక చికిత్సల్లో నూతన పురోగతులు, ఏఐ ప్రభావంపై వైద్య నిపుణులతో మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో హెచ్‌పీబీ-అంకో ఎక్సలెన్ సింపోజియం నిర్వహించారు. శనివారం జూబ్లీహిల్‌లోని హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో వైద్య నిపుణులు పాల్గొని కాలేయం, క్లోమగ్రంథి, పిత్త మార్గాల క్యాన్సర్ల నిర్ధారణ, చికిత్సల్లోని తాజా పురోగతులపై చర్చించారు. డాక్టర్ రవి చంద్ర వెలిగేటి, డాక్టర్ సరితా శ్రీవస్తవ్, డాక్టర్ అమిత్ జోత్వానీ, డాక్టర్ అరుణ్ అరోరా మొదలైన వారు తమ విశిష్టమైన అనుభవాలను పంచుకున్నారు. ఈ సదస్సులో సర్జికల్, మెడికల్ అంకాలజీ, రేడియేషన్ అంకాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, ఇంటర్వెన్షనల్ రేడియాలజీ, న్యూక్లియర్ మెడిసిన్ విభాగాల నుంచి వైద్యులు పాల్గొన్నారు.

సూపర్బ్ షో

రన్‌వే పై అబ్బురపరిచిన శునకరాజాలు





హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఫ్యాషన్ అంటే అందమైన అమ్మాయిలు, అబ్బాయిలు మాత్రమేనా, తమకేం తక్కువంటూ శునకరాజాలు తెగ వయ్యారాలు పోయాయి. డాగ్ వాక్ చేసి తమ యజమానుల మెడలో సత్కారమాలలు వేయించాయి. కూకట్‌పల్లిలోని బీ2ఎం వెటకేర్ హాస్పిటల్ మెగా పెట్ ఫెస్ట్ పేరిట శునకాల కోసం ఓ ఫ్యాషన్ షోను శనివారం నిర్వహించింది. రెయిన్‌బో విస్తాస్ పెట్ లవర్స్ అసోసియేషన్ (ఆర్‌వీపీఎల్ఏ) సహకారంతో నిర్వహించిన ఈ ఫ్యాషన్ షోలో 40కి పైగా పెంపుడు జంతువులు పాల్గొన్నాయి. వీటిలో షిట్జు, ల్యాబ్రడర్, గోల్డెన్ రిట్రీవర్, ఫ్రెంచ్ బుల్‌డాగ్, హస్కీ, పగ్ లాంటి విభిన్న జాతుల శునకాలు ఉన్నాయి. ఈ సందర్భంగా బీ2ఎం వెటకేర్ వ్యవస్థాపకులు సంతోష్ నాయక్ మాట్లాడుతూ మన పెంపుడు జంతువులతో మనం పంచుకునే బంధాన్ని చూపడంతో పాటుగా బాధ్యతాయుతమైన పెట్ పేరెంటింగ్‌ను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ షో చేశామన్నారు.

అవగాహనతో అగ్ని ప్రమాదాలకు అడ్డుకట్ట

● ఫైర్ సేఫ్టీ వారోత్సవాల్లో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్



కార్యక్రమంలో మాట్లాడుతున్న హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): అగ్ని ప్రమాదాల నివారణకు ఏం చేయాలనే అంశంపై అందరిలో అవగాహన అవసరమని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. ఫైర్ సేఫ్టీ వారోత్సవాల్లో భాగంగా హైడ్రా కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఫైర్ సేఫ్టీ విధానాలను అందరూ అనుసరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు ఎక్కడ ఎక్కువగా సంభవిస్తున్నాయి.. అందుకు గల కారణాలేంటి.. ఇలా సమగ్ర సమాచారంతో డేటా ఉంటే.. వాటిని నివారించడానికి మార్గాలు సులభతరం అవుతాయని అన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తూ షార్ట్‌ఫిల్మ్‌లు రావాలని కమిషనర్ సూచించారు. ఆస్పత్రులు, కార్యాలయాలు, పరిశ్రమలు, వాణిజ్య సముదాయాల్లో ఫైర్ సేఫ్టీ విభాగాలకు చెందిన ప్రతినిధులు పాల్గొని పలు సూచనలు చేశారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఉద్దేశించిన పనిముట్లు వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హైడ్రా ఫైర్ విభాగం అదనపు సంచాలకులు పాపయ్య, హైడ్రా ఎస్పీ సుదర్శన్, హైడ్రా ఫైర్ విభాగం రీజనల్ ఆఫీసర్ జయప్రకాష్ పాల్గొన్నారు.



తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు కె.వి.రమణాచారిని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కవిత

కేవీ రమణాచారిని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మోకాలి శస్త్రచికిత్స అనంతరం కోలుకుంటున్న తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కె.వి.రమణాచారిని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శనివారం పరామర్శించారు. మాసాబ్ ట్యాంక్‌లోని రమణాచారి నివాసానికి వెళ్లిన కవిత శస్త్ర చికిత్స అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ కవిత వెంట జాగృతి నాయకులు నవీన్ ఆచారి, బీఆర్ఎస్ నాయకుడు ఆలకుంట హరి ఉన్నారు.

ఇకపై తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు

● నాలుగురోజుల క్రితం గెజిట్ విడుదల

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): సురవరం ప్రతాపరెడ్డి పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టడం అభినందనీయమని విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ప్రొ.వెలుదండ నిత్యానందరావు, రిజిస్ట్రార్ ప్రొ. కోట్ల హనుమంతరావు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ శనివారం సంయుక్త ప్రకటన విడుదల చేశారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంగా మార్చాలని రాష్ట్ర శాసనసభ, శాసనమండలిలో ఇప్పటికే ఆమోదించారు. అనంతరం గవర్నర్‌కు పంపించగా ఈ మేరకు నాలుగురోజుల క్రితం తెలంగాణ గెజిట్‌ను విడుదల చేసింది. ఈ మేరకు వర్సిటీ ఉపాధ్యక్షులు, రిజిస్ట్రార్లు హర్షం వ్యక్తం చేశారు.

రెండు ఐఏఎస్ కుటుంబాల మధ్య అద్దె వివాదం

హిజ్రాలు, రౌడీలతో బెదిరింపులు

బంజారాహిల్స్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): ఇద్దరు ఐఏఎస్ అధికారుల కుటుంబసభ్యుల మధ్య ఓ భవనం అద్దె విషయంలో వివాదం తలెత్తింది. ఇంటి యజమానిపైకి ట్రాన్స్ జెండర్లతో పాటు రౌడీలను పంపించి దౌర్జన్యానికి దిగిన సంఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జూబ్లీహిల్స్‌లోని ప్రశాసన్ నగర్‌లో నివాసం ఉంటున్న మాజీ ఐఏఎస్ అధికారి సతీమణి ఇందుకూరి నిర్మలాదేవికి బంజారాహిల్స్ రోడ్ నెం.14లో ఒక భవనం ఉంది. దీన్ని మరొక మాజీ ఐఏఎస్ కుమారుడు, ఆద్య ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వాకుడు గొబ్బూరి సాయికృష్ణ కిషోర్ అద్దెకు తీసుకొని అందులో ఆధ్యాస్ జూనియర్ కాలేజీని నెలకొల్పాడు. గతేడాది ఏప్రిల్‌లో బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 2లో నిర్మలాదేవికి చెందిన మరో భవనాన్ని కూడా లీజుకు తీసుకున్నాడు. ఇదిలా ఉండగా 16 నెలలుగా రోడ్ నెంబర్ 14లోని భవనానికి అద్దె చెల్లించకపోవడంతో ఈ ఏడాది ఫిబ్రవరిలో కాలేజీని ఖాళీ చేయించారు. అయితే, అప్పటికే ఈ భవనాన్ని ఇంటర్మీడియట్ ఎగ్జామ్ సెంటర్‌గా ప్రకటించడంతో చివరి క్షణంలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కోరడంతో 400 మంది విద్యార్థులను బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 2లో పరీక్షలు రాయించారు. పరీక్షల అనంతరం భవనాన్ని ఖాళీ చేయాలని నిర్మలాదేవి కోరినా పట్టించుకోకపోవడంతో నాలుగురోజుల క్రితం ఆమె వచ్చి తాళాలు వేసుకుంది. ఇదిలా ఉండగా శనివారం మధ్యాహ్నం భవనంలో నిర్మలాదేవి ఉన్న సమయంలో సుమారు 10మంది రౌడీలతో పాటు ట్రాన్స్ జెండర్లు, మరి కొందరు మహిళలు ఒక్కసారిగా భవనంలోకి ప్రవేశించి వీరంగం సృష్టించారు. లోపల ఉన్న నిర్మలాదేవిని బయటకు తరిమివేశారు. దీంతో నిర్మలాదేవి బంజారాహిల్స్ పోలీసులకు సమాచారం ఇవ్వగా పెట్రోలింగ్ పోలీసులు అక్కడకు చేరుకుని ఆరుగురు ట్రాన్స్‌జెండర్లు, మహిళలను అదుపులోకి తీసుకున్నారు. అద్దె విషయంలో ఉన్న వివాదంలోకి రౌడీలను, ట్రాన్స్ జెండర్లను తీసుకువచ్చి తనమీద దాడికి యత్నించారని, భవనంలోకి అక్రమంగా ప్రవేశించారని నిర్మలాదేవి శనివారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల అమలుకు కృషి : ఎమ్మెల్సీ కోదండరాం



తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో నినాదాలు చేస్తున్న ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, నాయకులు

రాంనగర్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారుల ఆకాంక్షలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చే విధంగా తనవంతు ప్రయత్నం చేస్తానని తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. ఉద్యమకారులను గుర్తించాలని చేస్తున్న డిమాండ్ న్యాయమైనదేనని ఆయన పేర్కొన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమన్వయ కమిటీ సమావేశం ఉద్యమకారుడు రామగిరి ప్రకాష్, బొల్లపల్లి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కోదండరాం గౌరవ అతిథిగా పీఓడబ్ల్యూ జాతీయ నాయకురాలు వి సంధ్య హాజరయ్యారు, కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని చెప్పారు. అనంతరం సభకు అధ్యక్షత వహించిన బొల్లపల్లి నాగరాజు మాట్లాడుతూ, వచ్చే జూన్ 2 వరకు ఉద్యమకారుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కారం చేయకపోతే భిక్షాటన చేసి ఉద్యమకారులను ఆదుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ జేఏసీ నాయకులు తెలంగాణ వెంకన్న, ముత్తయ్య యాదవ్, ఎం నర్సయ్య, బండి వెంకట్, లాలయ్య, బీరకాయల మధుసుదన్ పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సీఎండీ డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్ తదితరులు

సికింద్రాబాద్ లలితా జ్యువెలర్స్ షోరూమ్ ప్రారంభం

● ధరలు పోల్చి కొనండి ● సీఎండీ డాక్టర్ కిరణ్ కుమార్

రాంగోపాల్‌పేట్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): 40 సంవత్సరాలుగా దక్షిణ భారతదేశంలో అగ్రగామిగా గుర్తింపు తెచ్చుకున్న లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్ సికింద్రాబాద్ ఆర్‌పీ రోడ్డులో తన నూతన షోరూమ్‌ను ప్రారంభించింది. లలితా జ్యువెల్లరి మార్ట్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్ శనివారం నూతన షోరూమ్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. సికింద్రాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల వారికి మరింత చేరువ కావాలనే ఇక్కడ 61వ షోరూమ్‌ను ఏర్పాటు చేశామని వివరించారు. రాబోయే రోజుల్లో మరిన్ని నూతన డిజైన్లతో మరిన్ని షోరూమ్‌లను ఏర్పాటు చేయనున్నామని వివరించారు. వినియోగదారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, వారు కష్టపడి సంపాదించిన డబ్బు మరింత ఆదా అవ్వాలనే ఉద్దేశ్యంతో ఫ్రీ అండ్ ఫ్లెక్సీ 11 నెలల నగల కొనుగోలు పథకాన్ని ప్రారంభిస్తున్నామని, ఇందులో ఏ నగ తీసుకున్నప్పటికీ 100 శాతం తరుగు ఉండదని వివరించారు. తమ ఏ నగలనైనా ఫొటో తీసుకుని, ఎస్టిమేషన్ స్లిప్ తీసుకొని, 4కాదు.. 400షాపులలో కంపేర్ చేసి ఎక్కడ తక్కువ ధరకు నగలు దొరుకుతాయో అక్కడే తీసుకోండని ఆయన సూచించారు.



ముకుంద జ్యువెలర్స్ షోరూంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

చందానగర్‌లో ముకుంద జ్యువెలర్స్ షోరూం ప్రారంభం

చందానగర్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): చందానగర్ గంగారంలో నూతనంగా ఏర్పాటు చేసిన ముకుంద జ్యువెలర్స్ డైమాండ్, గోల్డ్, సిల్వర్ షోరూంను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు రఘునాథ్‌రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముకుంద జ్యువెలర్స్ 7వ బ్రాంచ్‌ను తన నియోజకవర్గంలో ప్రారంభించడం గర్వంగా ఉందన్నారు. ఎమ్మెల్సీ దయానంద్ మాట్లాడుతూ కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా స్వర్ణాభరణాలను అందుబాటులో ఉంచడంతోనే ముకుంద జ్యువెలర్స్ విజయం సాధించిందని అన్నారు. ముకుంద జ్యువెలర్స్ ఎండీ నరసింహారెడ్డి మాట్లాడుతూ.. వినియోగదారుల మన్ననలతోనే కేపీహెచ్‌బీ, ఖమ్మం, కొత్తగూడ, సోమాజిగూడ, హనుమకొండ, సుచిత్ర బ్రాంచ్‌లలో సక్సెస్ కావడంతో చందానగర్‌లో ఏర్పాటు చేశామని వివరించారు. ఈ నెల 29 వరకు కొనుగోలుపై 20శాతం డిస్కౌంట్ ఆఫర్ ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జ్యువెలర్స్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

రౌడీషీటర్ హత్య కుట్ర భగ్నం

● ఐదుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు

కార్వాన్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పాత కక్షల నేపథ్యంలో రౌడీషీటర్‌ను హత్య చేయాలని పన్నిన కుట్రను లంగర్‌హౌజ్ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు కలిసి భగ్నం చేశారు. ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, రెండు పిస్తోళ్లను, ఓ కారు(క్వాలిస్), ఆరు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. శనివారం మెహిదీపట్నంలోని దక్షిణ పశ్చిమ మండలం డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అదనపు డీసీపీ ఇక్బాల్ సిద్దికీ, టాస్క్‌ఫోర్స్ అదనపు డీసీపీ అందె శ్రీనివాసరావు కేసు వివరాలు వెల్లడించారు. నార్సింగ్ రౌడీషీటర్ మహ్మద్ అష్రాఫ్ అలియాస్ అషు, అతడి సోదరుడు ఇబ్రహీంతో కలిసి మెహిదీపట్నంకు చెందిన సయ్యద్ అఫ్రోజ్(37), మహ్మద్ షా ఒవైస్(29), మహ్మద్ అర్బాజ్‌ఖాన్(22), సయ్యద్ ఫిర్దోస్(34) భూ దందాలు చేస్తుంటారు. వీరి మధ్య ఆర్థిక లావాదేవీలలో తేడాలు రావడంతో 2020 జూన్‌లో అష్రాఫ్ అలియాస్ అషు గోల్కొండ రౌడీషీటర్ మహ్మద్ పైల్వాన్, అతడి మిత్రుడు అబూను దారుణంగా హత్య చేశాడు. అబూ సోదరుడు సయ్యద్ ఇంతియాజ్ అలీ(45) కూడా అఫ్రోజ్‌తో కలిసి అషును కడతేర్చడానికి కుట్ర పన్నాడు. వీరు జాబేర్, జమీల్ అలియాస్ జమ్మూ వద్ద రెండు దేశీ పిస్తోళ్లను కొన్నారు. రౌడీషీటర్ అషును చంపడానికి పథకం పన్నినట్లు లంగర్‌హౌజ్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ ఆదేశాలతో లంగర్‌హౌజ్ దక్షిణ పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్లు రఘుకుమార్, బాలస్వామి శుక్రవారం నిందితులు సయ్యద్ ఇంతియాజ్, సయ్యద్ అఫ్రోజ్, మహ్మద్ షా ఒవైస్, మహ్మద్ అర్బాజ్‌ఖాన్, సయ్యద్ ఫిర్దోస్ ముఠాను అదుపులోకి తీసుకున్నారు. వీరికి పిస్తోల్ అమ్మిన జాబీర్, జమీల్ పరారీలో ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. హత్య కుట్రను భగ్నం చేసిన లంగర్‌హౌజ్, టాస్క్‌ఫోర్స్ పోలీసులను అదనపు డీసీపీలు ఇక్బాల్ సిద్దికీ, అందే శ్రీనివాసరావు అభినందించారు.

ఏపీ టు నగరానికి హాష్ ఆయిల్

ఇద్దరు విక్రేతలు, ఒక కొనుగోలుదారుడు అరెస్ట్

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లోని సీలేరు నుంచి తక్కువ ధరకు గంజాయి, హాష్ ఆయిల్ కొనుగోలు చేసి తాగడంతో పాటు విక్రయిస్తున్న ఇద్దరిని, ఒక కొనుగోలుదారుడిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. రాంనగర్‌గుండు ప్రాంతానికి చెందిన డి.ఎలీషావలి(26), ఆసిఫ్ నగర్‌కు చెందిన గజవెల్లి నిఖిల్(19), చిక్కడపల్లికి చెందిన గోండ అరవింద్ రావు(24) ముగ్గురు స్నేహితులు. ఎలీషావలి డెలివరీ బాయ్, నిఖిల్ ప్రైవేటు ఉద్యోగి, అరవింద్‌రావు కొరియర్ సంస్థలో పనిచేస్తున్నాడు. ఎలీషావలి, నిఖిల్, అరవిందరావు గంజాయి హాష్ ఆయిల్ తాగడానికి అలవాటు పడ్డారు. గంజాయి, హాష్ ఆయిల్ దొరకడం కష్టంగా మారడంతో వీరే కొనుగోలు చేసి తాగడంతో పాటు విక్రయించాలని పథకం వేసుకున్నారు. ఇందులో భాగంగా ఎలీషావలి, నిఖిల్ ఆంధ్రప్రదేశ్‌లోని సీలేరుకు వెళ్లి యేసు అనే వ్యక్తి నుంచి 500 గ్రాముల హాష్ ఆయిల్ కొనుగోలు చేసి నగరానికి తెచ్చారు. ఆ హాష్ ఆయిల్ తాము తాగడంతో పాటు చిన్న చిన్న డబ్బాల్లో వేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అరవిందరావు తరచూ వీరి వద్దకు వచ్చి హాష్ ఆయిల్ కొనుగోలు చేసి తాగేవాడు. వీరి దందాపై పక్కా సమాచారమందుకున్న వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్, చిక్కడపల్లి పోలీసులు కలిసి ఎలీషావలి, నిఖిల్, అరవిందరావులను హాష్ ఆయిల్ తాగుతుండగా పట్టుకున్నారు. వీరి వద్ద నుంచి 380 గ్రాముల హాష్ ఆయిల్, మూడు మొబైల్ ఫోన్లు, యాక్టివా బైక్ స్వాధీనం చేసుకున్నారు.



నేటి మ్యాచ్‌లు

పంజాబ్ x బెంగళూరు	మ.3.30 నుంచి	వేదిక: చండీగఢ్
ముంబై x చెన్నై	రా.7.30 నుంచి	వేదిక: ముంబై

పడగొట్టిన ప్రసిద్ధ్ బాదేసిన బట్లర్

మళ్లీ టాప్‌నకు గుజరాత్ ● 7 వికెట్లతో ఢిల్లీ చిత్తు


ప్రసిద్ధ్ కృష్ణ (4-0-41-4)


బట్లర్ (97 నాటౌట్)

అహ్మదాబాద్: బట్లర్ (54 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్స్‌లతో 97 నాటౌట్) భారీ అర్ధ శతకంతోపాటు ప్రసిద్ధ్ కృష్ణ (4-0-41-4) బంతితో విజృంభించడంతో.. గుజరాత్ టైటాన్స్ మళ్లీ టాప్‌లేపింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ 7 వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించింది. తొలుత ఢిల్లీ 20 ఓవర్లలో 203/8 స్కోరు చేసింది. అక్షర్ (39), అశుతోష్ శర్మ (37), స్టబ్స్ (31), కరుణ్ నాయర్ (31) ఫర్వాలేదనిపించారు. ఛేదనలో గుజరాత్ 19.2 ఓవర్లలో 3 వికెట్లకు 204 పరుగులు చేసి గెలిచింది. సాయి సుదర్శన్ (36), రూథర్‌ఫోర్డ్ (43) అదరగొట్టారు. కుల్దీప్, ముకేశ్ చెరో వికెట్ దక్కించుకొన్నారు. మూడు పరుగుల తేడాతో శతకం చేజార్చుకున్న బట్లర్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు.

అలవోకగా..: ఛేదనలో బట్లర్ జోరుకు ఢిల్లీ బౌలింగ్ బేజారైంది. ఓపెనర్ గిల్ (7) స్వల్ప స్కోరుకే అవుటయ్యాడు. కానీ, మరో ఓపెనర్ సుదర్శన్‌తో కలసి రెండో వికెట్‌కు 60 పరుగులు జోడించిన బట్లర్.. రూథర్‌ఫోర్డ్‌తో కలసి మూడో వికెట్‌కు 119 పరుగుల భాగస్వామ్యంతో జట్టును గెలుపు బాటలో నిలిపాడు. కానీ, శతకం మాత్రం పూర్తి చేసుకోలేకపోయాడు. రూథర్‌ఫోర్డ్‌ను ముకేశ్ వెనక్కిపంపాడు. చివరి ఓవర్‌లో విజయానికి 10 పరుగులు కావాల్సి ఉండగా.. స్టార్క్ గత మ్యాచ్ తరహాలో మరోసారి మ్యాజిక్ చేస్తాడేమోనని భావించారు. కానీ, 6,4 బాదిన రాహుల్ తెవాటియా (11 నాటౌట్).. మరో 4 బంతులు మిగిలుండగానే జట్టును గెలిపించాడు.

కట్టడి చేసిన బౌలర్లు..: ప్రధాన బ్యాటర్లకు శుభారంభాలు దక్కినా.. వాటిని భారీస్కోర్లుగా మలచలేకపోవడం ఢిల్లీని దెబ్బతీసింది. ప్రసిద్ధ్ కృష్ణతో పాటు మిగతా బౌలర్లు సమష్టిగా రాణించడంతో.. ఢిల్లీ 203 పరుగులకు పరిమితమైంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన క్యాపిటల్స్‌కు ఓపెనర్ అభిషేక్ పోరెల్ (18).. తొలి ఓవర్‌లోనే 16 పరుగులతో దూకుడైన ఆరంభాన్నిచ్చాడు. కానీ, ఆ తర్వాతి ఓవర్‌లోనే అర్షద్ బౌలింగ్‌లో అవుటయ్యాడు. అనంతరం రాహుల్ (28).. ఓపెనర్‌గా వచ్చిన నాయర్‌తో కలసి రెండో వికెట్‌కు వేగంగా 35 పరుగులు జోడించాడు. అయితే, రాహుల్‌ను కృష్ణ ఎల్బీగా వెనక్కిపంపాడు. మరోవైపు నాయర్ కొన్ని అద్భుత షాట్లతో అలరించినా.. కృష్ణ బౌలింగ్‌లో అవుటయ్యాడు. దీంతో ఢిల్లీ 9 ఓవర్లలో 93/3తో ఇబ్బందుల్లో పడింది. ఈ దశలో అక్షర్, స్టబ్స్ నాలుగో వికెట్‌కు 53 పరుగులు జోడించడంతో.. స్కోరు బోర్డు దూసుకెళ్లింది. అయితే, స్టబ్స్‌ను సిరాజ్ పెవిలియన్ చేర్చాడు. 17వ ఓవర్‌లో అక్షర్, నిగమ్ (0)ను కృష్ణ వరుస బంతుల్లో అవుట్ చేయడంతో.. డెత్ ఓవర్లలో ఢిల్లీ డీలాపడింది. అశుతోష్ చివరి వరకు క్రీజులో ఉన్నా.. గుజరాత్ బౌలర్లు భారీ షాట్లు ఆడకుండా అతడిని కట్టడి చేశారు.

స్కోరుబోర్డు

ఢిల్లీ: పోరెల్ (సి) సిరాజ్ (బి) అర్షద్ 18, కరుణ్ నాయర్ (సి) అర్షద్ (బి) ప్రసిద్ధ్ 31, రాహుల్ (ఎల్బీ) ప్రసిద్ధ్ 28, అక్షర్ (సి) బట్లర్ (బి) ప్రసిద్ధ్ 39, స్టబ్స్ (సి) ప్రసిద్ధ్ (బి) సిరాజ్ 31, అశుతోష్ (సి/సబ్) లోమ్రోర్ (బి) కిశోర్ 37, విప్రజ్ (సి) బట్లర్ (బి) ప్రసిద్ధ్ 0, ఫెరీరా (సి) కిశోర్ (బి) ఇషాంత్ 1, స్టార్క్ (నాటౌట్) 2, కుల్దీప్ (నాటౌట్) 4; **ఎక్స్‌ట్రాలు: 12; మొత్తం: 20 ఓవర్లలో 203/8; వికెట్ల పతనం:** 1-23, 2-58, 3-93, 4-146, 5-173, 6-173, 7-191, 8-199; **బౌలింగ్:** సిరాజ్ 4-0-47-1, అర్షద్ 4-0-46-1, ప్రసిద్ధ్ కృష్ణ 4-0-41-4, రషీద్ 4-0-38-0, ఇషాంత్ 3-0-19-1, సాయి కిశోర్ 1-0-9-1.

గుజరాత్: సాయి సుదర్శన్ (సి) స్టబ్స్ (బి) కుల్దీప్ 36, గిల్ (రనౌట్) 7, బట్లర్ (నాటౌట్) 97, రూథర్‌ఫోర్డ్ (సి) స్టార్క్ (బి) ముకేశ్ 43, తెవాటియా (నాటౌట్) 11; **ఎక్స్‌ట్రాలు: 10; మొత్తం: 19.2 ఓవర్లలో 204/3; వికెట్ల పతనం:** 1-14, 2-74, 3-193; **బౌలింగ్:** స్టార్క్ 3.2-0-49-0, ముకేశ్ 4-0-40-1, అక్షర్ 2-0-18-0, విప్రజ్ నిగమ్ 4-0-34-0, కుల్దీప్ 4-0-30-1, మోహిత్ 2-0-28-0.

ఐపీఎల్‌లో వేగంగా 200 సిక్సర్ల మైలురాయిని చేరిన భారత ఆటగాడిగా రాహుల్ (129 ఇన్నింగ్స్). శాంసన్ (159 ఇన్నింగ్స్)ను రాహుల్ వెనక్కినెట్టాడు. ఓవరాల్‌గా క్రిస్ గేల్ (69 ఇన్నింగ్స్), రస్సెల్ (97 ఇన్నింగ్స్) టాప్‌లో ఉన్నారు.

ఛ్.. రాజస్థాన్

ఆఖరి ఓవర్‌లో ఓటమి

లఖ్‌నవూను గెలిపించిన అవేశ్


అవేశ్ ఖాన్ (3/37)

జైపూర్: రాజస్థాన్ రాయల్స్‌కు మరోసారి ఆఖరి ఓవర్‌లోనే భంగపాటు ఎదురైంది. గత మ్యాచ్‌లో ఢిల్లీ చేతిలో 9 పరుగులను సాధించలేక సూపర్ ఓవర్‌కు వెళ్లి ఓడగా.. ఈసారి లఖ్‌నవూపై 9 పరుగులు చేయలేక చతికిలపడింది. ఫలితంగా శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో 2 పరుగుల తేడాతో ఆర్ఆర్ ఓటమి పాలైంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, పేసర్ అవేశ్ ఖాన్ (3/37) చివరి ఓవర్‌లో లఖ్‌నవూను గట్టెక్కించాడు. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ 20 ఓవర్లలో 5 వికెట్లకు 180 పరుగులు చేసింది. మార్‌క్రమ్ (66), బదోని (50), సమద్ (30 నాటౌట్) రాణించారు. హసరంగకు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో రాజస్థాన్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 178 పరుగులు చేసి ఓడింది. జైస్వాల్ (74) అదరగొట్టగా.. పరాగ్ (39), వైభవ్ (34) ఫర్వాలేదనిపించారు.

చివర్లో తడబాటు: ఛేదనలో రాజస్థాన్ ఇన్నింగ్స్ వేగంగా ఆరంభమైంది. ఓపెనర్‌గా వచ్చిన 14 ఏళ్ల వైభవ్ అరంగేట్ర మ్యాచ్‌లో అదుర్స్ అనిపించాడు. తొలి ఓవర్‌లో తానెదుర్కొన్న మొదటి బంతినే సిక్సర్‌గా మలిచాడు. ఆ వెంటనే అవేశ్ ఓవర్‌లోనూ 6,4తో జోరు చూపాడు. అటు జైస్వాల్ మరింత దూకుడుతో బౌండరీలు రాబట్టడంతో పవర్‌ప్లేలో జట్టు 61 పరుగులు సాధించింది. 31 బంతుల్లో జైస్వాల్ హ్యాట్రిక్ హాఫ్ సెంచరీ పూర్తి చేయగా, మార్‌క్రమ్ ఓవర్‌లో వైభవ్ స్టంపయ్యాడు. దీంతో తొలి వికెట్‌కు 84 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ వెంటనే రాణా (8) శార్దూల్‌కు చిక్కాడు. 18వ ఓవర్‌లో జైస్వాల్, పరాగ్‌లను అవేశ్ అవుట్ చేశాడు. ఇక 12 బంతుల్లో 20 రన్స్ కావాల్సిన వేళ కాస్త ఒత్తిడి నెలకొన్నా, హెట్‌మయెర్ (12) రెండు ఫోర్లతో ఆరు బంతుల్లో 9 రన్స్ అవసరమయ్యాయి. కానీ చివరి ఓవర్‌లో హైడ్రామా నెలకొంది. మూడో బంతికి హెట్‌మయెర్‌ను అవుట్ చేసిన అవేశ్ ఆరు పరుగులే ఇవ్వడంతో లఖ్‌నవూ సంబరాల్లో మునిగింది.

ఆఖరి ఓవర్‌లో హల్‌చల్: వికెట్ పొడిగా ఉండడంతో టాస్ గెలిచిన లఖ్‌నవూ బ్యాటింగ్ ఎంచుకుంది. మార్‌క్రమ్, బదోని నిలదొక్కుకున్నా ఆశించిన వేగం కనిపించలేదు. కానీ అబ్దుల్ సమద్ పుణ్యమా అని జట్టు సవాల్ విసిరే స్కోరందుకుంది. ఓపెనర్ మార్ష్ (4), పూరన్ (11) పవర్‌ప్లేలోనే వెనుదిరగ్గా.. కెప్టెన్ పంత్ (3) ఊపు గత మ్యాచ్‌కే పరిమితమైంది. స్పిన్నర్ హసరంగ అతడిని ఎనిమిదో ఓవర్‌లో దెబ్బతీశాడు. అయితే 54/3 స్కోరుతో కష్టాల్లో పడిన జట్టుకు ఓపెనర్ మార్‌క్రమ్ అండగా నిలిచాడు. అటు బదోని కూడా అతడికి సహకరించాడు. నత్త నడకన సాగిన ఇన్నింగ్స్‌కు సమద్ ఆఖరి ఓవర్‌లో ఊపు తెచ్చాడు. సందీప్ వేసిన ఈ ఓవర్‌లో అతడు నాలుగు సిక్సర్లతో 27 రన్స్ సాధించగా జట్టు స్కోరు 153 నుంచి 180కి చేరింది.

14 ఏళ్లకే బరిలోకి..



బిహార్‌కు చెందిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్‌లో చరిత్ర సృష్టించాడు. అత్యంత పిన్న వయస్సులోనే ఈ లీగ్‌లో అరంగేట్రం చేసిన తొలి ప్లేయర్‌గా నిలిచాడు. దీంతో ఇన్నాళ్లు ప్రయాస్ రే బర్మన్ (16) పేరిట ఉన్న రికార్డును అధిగమించాడు. కెప్టెన్ శాంసన్ గాయం కారణంగా లఖ్‌నవూతో మ్యాచ్‌కు దూరం కావడంతో ఇంపాక్ట్ ప్లేయర్‌గా వైభవ్‌ను ఓపెనర్‌గా ఆడించారు. అలాగే ఎలాంటి బెరుకు లేకుండా ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్‌గా మలిచి ఆకట్టుకున్నాడు.

స్కోరుబోర్డు

లఖ్‌నవూ: మార్ష్ (సి) హెట్‌మయెర్ (బి) ఆర్చర్ 4, మార్‌క్రమ్ (సి) పరాగ్ (బి) హసరంగ 66, పూరన్ (ఎల్బీ) సందీప్ 11, పంత్ (సి) జురెల్ (బి) హసరంగ 3, బదోని (సి) దూబే (బి) దేశ్‌పాండే 50, మిల్లర్ (నాటౌట్) 7, అబ్దుల్ (నాటౌట్) 30, **ఎక్స్‌ట్రాలు: 9; మొత్తం: 20 ఓవర్లలో 180/5; వికెట్ల పతనం:** 1-16, 2-46, 3-54, 4-130, 5-143; **బౌలింగ్:** ఆర్చర్ 4-0-32-1, తీక్షణ 4-0-32-0, సందీప్ 4-0-55-1, తుషార్ దేశ్‌పాండే 4-0-26-1, హసరంగ 4-0-31-2.

రాజస్థాన్: జైస్వాల్ (బి) అవేశ్ 74, వైభవ్ సూర్యవంశీ (స్టంప్డ్) పంత్ (బి) మార్‌క్రమ్ 34, నితీశ్ (సి) అవేశ్ (బి) శార్దూల్ 8, పరాగ్ (ఎల్బీ) అవేశ్ 39, జురెల్ (నాటౌట్) 6, హెట్‌మయెర్ (సి) శార్దూల్ (బి) అవేశ్ 12, శుభమ్ దూబే (నాటౌట్) 3. **ఎక్స్‌ట్రాలు: 2; మొత్తం: 20 ఓవర్లలో 178/5; వికెట్ల పతనం:** 1-85, 2-94, 3-156, 4-161, 5-175, **బౌలింగ్:** శార్దూల్ 3-0-34-1, అవేశ్ 4-0-37-3, దిగ్వేశ్ 4-0-30-0, మార్‌క్రమ్ 2-0-18-1, ప్రిన్స్ 4-0-39-0, రవి బిష్ణోయ్ 3-0-19-0.

అజర్ స్టాండ్ తొలగించండి

హెచ్‌సీఏకు అంబుడ్స్‌మన్ ఆదేశాలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఉప్పల్ స్టేడియంలో ఉత్తర భాగం స్టాండ్స్‌కు ఉన్న మాజీ కెప్టెన్ అజరుద్దీన్ పేరును తక్షణమే తొలగించాలని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అంబుడ్స్‌మన్ జస్టిస్ ఈశ్వరయ్య ఉత్తర్వులు జారీ చేశారు. 2019లో అజర్ తన పేరు పెట్టుకునే క్రమంలో అవలంబించాల్సిన పద్ధతులను పాటించలేదని హెచ్‌సీఏకి అనుబంధంగా ఉన్న లార్డ్స్ క్రికెట్ క్లబ్ అంబుడ్స్‌మన్‌కు ఫిర్యాదు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన అంబుడ్స్‌మన్ శనివారం తుది తీర్పును వెలువరించారు. అజరుద్దీన్ చర్య పరస్పర విరుద్ధ ప్రయోజనాల కిందకు వస్తుందని తెలిపారు. స్టాండ్స్‌కు పేరు పెట్టే విషయాన్ని హెచ్‌సీఏ సర్వసభ్య సమావేశంలో తీర్మానించలేదని పేర్కొన్నారు. ఇకనుంచి జరిగే మ్యాచ్ టిక్కెట్ల ముద్రణపై కూడా అజర్ పేరు ఉండకూడదని అంబుడ్స్‌మన్ ఆదేశించారు.

పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	ఫ.తే	పా	నె.రరే
గుజరాత్	7	5	2	0	10	0.984
ఢిల్లీ	7	5	2	0	10	0.589
పంజాబ్	7	5	2	0	10	0.308
లఖ్‌నవూ	8	5	3	0	10	0.088
బెంగళూరు	7	4	3	0	8	0.446
కోల్‌కతా	7	3	4	0	6	0.547
ముంబై	7	3	4	0	6	0.239
రాజస్థాన్	8	2	6	0	4	-0.633
హైదరాబాద్	7	2	5	0	4	-1.217
చెన్నై	7	2	5	0	4	-1.276

గమనిక: ఆ: ఆడినవి; గె: గెల్చినవి; ఓ: ఓడినవి; ఫ.తే: ఫలితం తేలనివి; పా: పాయింట్లు; నె.రరే: నెట్ రన్‌రేట్

మా జట్టు భారత్ వెళ్లదు: పీసీబీ

లాహోర్: భారత్ ఆతిథ్యమిచ్చే వన్డే వరల్డ్ కప్‌లో పాల్గొనేందుకు తమ మహిళల జట్టు ఆ దేశం వెళ్లబోదని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) చైర్మన్ మొహిసిన్ నక్వీ స్పష్టంజేశాడు. వచ్చే సెప్టెంబరు-అక్టోబరులో ఈ మెగా టోర్నమెంట్ జరగనుంది. ఈ ఏడాది ఆరంభంలో కుదిరిన ఒప్పందం మేరకు భారత్ ఆతిథ్యమిచ్చే ఐసీసీ టోర్నమెంట్‌ను హైబ్రిడ్ విధానంలో నిర్వహించాల్సి ఉంటుందని నక్వీ గుర్తు చేశాడు.

కేకేఆర్ చెంతకు అభిషేక్ నాయర్



న్యూఢిల్లీ: భారత క్రికెట్ జట్టు మాజీ సహాయ కోచ్ అభిషేక్ నాయర్ తిరిగి కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టులో చేరాడు. టీమిండియా ఇటీవలి వరుస వైఫల్యాల నేపథ్యంలో సహాయక సిబ్బందిపై బీసీసీఐ ఆగ్రహంగా ఉంది. దీంతో నాయర్ సహా పలువురిపై వేటు వేసింది. అలాగే సీనియర్ ఆటగాళ్లతోనూ నాయర్‌కు అంతగా సఖ్యత లేదనే కథనాలు వినిపించాయి. అయితే బీసీసీఐ వేటు వేయడమే ఆలస్యం కేకేఆర్ అభిషేక్‌ను తమ సహాయక బృందంలో చేర్చుకుంది. శనివారమే తను జట్టులో చేరాడు. గతేడాది కోల్‌కతాకు గంభీర్ మెంటార్‌గా ఉన్నప్పుడు నాయర్ అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరించాడు.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లాభంలో 7% వృద్ధి

- క్యూ4 లాభం రూ.18,835 కోట్లు
- ఒక్కో షేరుకు రూ.22 డివిడెండ్

ముంబై: గడచిన ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన చివరి త్రైమాసికం (క్యూ4)లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆకర్షణీయమైన ఫలితాలను ప్రకటించింది. ఈ కాలానికి గాను బ్యాంక్ కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ.18,835 కోట్ల నికర లాభం ఆర్జించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే ఇది 7 శాతం ఎక్కువ. కాగా స్టాండ్‌ఎలోన్ ప్రాతిపదికన ఈ కాలంలో రూ.17,616 కోట్ల లాభాన్ని నమోదు చేసింది. కాగా సమీక్షా త్రైమాసికంలో స్టాండ్‌ఎలోన్ ప్రాతిపదికన మొత్తం ఆదాయం మాత్రం రూ.80,639 కోట్ల నుంచి రూ.89,488 కోట్లకు తగ్గింది. స్థూల మొండి బకాయిలు (ఎన్‌పీఏ) 1.24 శాతం నుంచి 1.33 శాతానికి పెరగగా నికర ఎన్‌పీఏలు కూడా 0.33 శాతం నుంచి 0.43 శాతానికి పెరిగాయి. కాగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.1 ముఖ విలువ కలిగిన ప్రతి షేరుకు రూ.22 చొప్పున (2,200 శాతం) డివిడెండ్‌ను బ్యాంక్ డైరెక్టర్ల బోర్డు సిఫారసు చేసింది.

ఐసీఐసీఐ బ్యాంక్ లాభం రూ.13,502 కోట్లు

ముంబై: ప్రైవేట్ రంగంలోని ఐసీఐసీఐ బ్యాంక్ మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికంలో మంచి ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. జనవరి-మార్చి త్రైమాసికానికి గాను బ్యాంక్ రూ.13,502 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని ఆర్జించింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో పోలిస్తే ఇది 15.7 శాతం ఎక్కువ. కాగా స్టాండ్‌ఎలోన్ ప్రాతిపదికన బ్యాంక్ నికర లాభం ఏకంగా 18 శాతం వృద్ధి చెంది రూ.12,630 కోట్లకు చేరింది. ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉండటంతో ఒక్కో షేరుకు రూ.11 డివిడెండ్‌ను బ్యాంక్ బోర్డు సిఫారసు చేసింది.

బిజినెస్ ప్లస్

వడ్డీ రేట్లు దిగొస్తున్నాయ్..

దేశంలో వడ్డీ రేట్లు దిగొస్తున్నాయి. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) ఇటీవల రెపో రేటు మరో పావు శాతం తగ్గించి ఆరు శాతానికి కుదించింది. పరిస్థితులు అనుకూలిస్తే ఈ ఏడాది చివరికల్లా రెపో రేటు మరో అర శాతం తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ అవకాశాన్ని గృహ రుణ భారం తగ్గించుకునేందుకు ఎలా ఉపయోగించుకోవచ్చో చూద్దాం...

అప్పుల భారం తగ్గించుకోండి..



చలన (ఫ్లోటింగ్) వడ్డీ రేటుతో గృహ రుణాలు తీసుకున్న వారికి ఆర్‌బీఐ ఇటీవల మరోసారి శుభవార్త చెప్పింది. బ్యాంకులకు తాను ఇచ్చే స్వల్పకాలిక రుణాపై వసూలు చేసే రెపో రేటును మరో పావు (0.25) శాతం కుదించింది. దీంతో దాదాపు అన్ని బ్యాంకులు తమ రెపో ఆధారిత లేదా ఏదైనా ఇతర ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ ఆధారిత గృహ రుణాల వడ్డీ రేట్లనూ కుదిస్తున్నాయి. దాంతో ఈ రుణాల నెలవారీ వాయిదాలు (ఈఎంఐ) దిగి వస్తున్నాయి. దీన్ని అప్పుల భారం తగ్గించుకునేందుకు ఎలా ఉపయోగించుకోవచ్చో తెలుసుకుందాం.

పాక్షిక చెల్లింపు

ఒకవేళ చేతిలో మిగులు నిధులు ఉంటే మీ గృహ రుణంలో కొంత మొత్తాన్ని ముందే పాక్షికంగా చెల్లించడం మంచిది. కాకపోతే ఈ చెల్లింపు మీ నెలవారీ బడ్జెట్‌ను దెబ్బతీయకుండా చూసుకోవాలి. దీనివల్ల ఈఎంఐ భారం తగ్గడంతో పాటు రుణ చెల్లింపు కాల పరిమితి త్వరగా పూర్తవుతుంది.

ఈఎంఐల కొనసాగింపు

వడ్డీ రేటు తగ్గడంతో ఈఎంఐల భారమూ తగుతుంది. దీనికి మురిసిపోయి ఈఎంఐని కుదించుకోవద్దు. గతంలోలానే ఈఎంఐని కొనసాగించండి. దీంతో అదనంగా చెల్లించే ఈఎంఐ అసలు కింద జమ చేయబడుతుంది. రుణ చెల్లింపు కాల పరిమితి తగ్గుతుంది.

చర వడ్డీ రేట్లు

గృహ రుణం తీసుకునేటప్పుడే చర వడ్డీ రేటును ఎంచుకోవాలి. దీనివల్ల మన దగ్గర మిగులు నిధులు ఉన్నపుడు కొంత రుణాన్ని ముందుగానే చెల్లించవచ్చు. దీనిపై బ్యాంకులు ఎలాంటి పెనాల్టీ చార్జీలు వసూలు చేయవు. ఏటా ఇలా రెండు మూడు చెల్లింపులు చేసినా.. చెప్పుకోదగ్గ స్థాయిలో వడ్డీ ఖర్చులు ఆదా అవుతాయి.

రీఫైనాన్స్‌కు వెళ్లడం

ఆర్‌బీఐ తగ్గించిన రెపో రేటుతో దాదాపు అన్ని బ్యాంకులు, హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు (హెచ్‌ఎఫ్‌సీ) కూడా వడ్డీ రేట్లు తగ్గిస్తాయి. ఒకవేళ మీకు గృహ రుణం ఇచ్చిన బ్యాంకు ఆ పని చేయకపోతే.. మీ గృహ రుణాన్ని తక్కువ వడ్డీ రేటు ఆఫర్ చేసే వేరే బ్యాంకు లేదా హెచ్‌ఎఫ్‌సీకి మార్చుకోవడం మంచిది. కాకపోతే ఇందుకు మిగిలిన రుణ మొత్తంపై పావు శాతం నుంచి ఒక శాతం వరకు ఖర్చులవుతాయి. టెక్నికల్, లీగల్ చార్జీల కింద రూ.5,000 నుంచి రూ.15,000, అడ్మినిస్ట్రేటివ్ ఫీజు కింద మరో రూ.1,000 నుంచి రూ.5,000 వసూలు చేస్తారు. సరిగ్గా బేరమాడగలిగితే కొత్త రుణదాతకు ఈ చార్జీలను కొంత వరకు తగ్గించే అవకాశం ఉంది. ఒకవేళ పాత రుణ దాతలు కూడా అదే వడ్డీ రేటుకు సిద్ధపడితే.. రీఫైనాన్స్ ప్రయత్నం పక్కన పెట్టడం మంచిది.

పన్ను ప్రయోజనాలు

రుణాన్ని ముందుగానే చెల్లించడం వల్ల పన్ను ప్రయోజనాలు పోతాయనే బెంగ అవసరం లేదు. పాత పన్ను విధానంలో సెక్షన్ 80సీ కింద యధావిధిగా ఏటా రూ.1.5 లక్షల అసలు, సెక్షన్ 24 (బీ) కింద రూ.2 లక్షల వడ్డీ చెల్లింపులకు పన్ను మినహాయింపులు పొందవచ్చు. అయితే ఇందు కోసం చేతిలో డబ్బులు ఉన్నాయి కదాని ఒకేసారి ముందస్తు చెల్లింపులు చేయవద్దు. ఏటా పన్ను పోటు తగ్గేలా కొద్ది కొద్దిగా ముందస్తు చెల్లింపులు చేయడం మంచిది.

పొదుపు

వడ్డీ రేట్లు తగ్గడం మన నెలవారీ బడ్జెట్‌ను కూడా ఆదా చేస్తుంది. దీన్ని తెలివిగా గృహ రుణ భారం తగ్గించుకునేందుకు వినియోగించుకోవాలి. అంతే తప్ప, తగ్గే ఈఎంఐల భారాన్ని వేరే ఖర్చులకు మళ్లించకూడదు.

బిల్ టు, షిప్ టు అంటే?

ఇదీ GST


రాంబాబు గొండాల

కిరణ్ ఖమ్మంలో ఒక ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ దుకాణం నిర్వహిస్తున్నాడు. సాధారణంగా తనకు కావాల్సిన సరుకును హైదరాబాద్‌లోని హోల్‌సేల్ వ్యాపారి నుంచి తెప్పించుకుంటాడు. సదరు హోల్‌సేల్ వ్యాపారి సాధారణంగా సరుకును తమ వద్ద నుంచే కిరణ్‌కు నేరుగా పంపుతుంటాడు. ఒక సందర్భంలో కిరణ్ కొంత సరుకును అత్యవసరంగా పంపాలని కోరటం జరిగింది. సమయానికి సదరు హోల్‌సేల్ వ్యాపారి వద్ద కిరణ్ అడిగిన వస్తువులు అందుబాటులో లేవు. సాధారణంగా వ్యాపారస్తులు తమ కస్టమర్లు అడిగిన సరుకు తమ వద్ద లేకపోతే వేరే చోట నుంచి తామే తెప్పించి ఇస్తుంటారు. అంతేగానీ ఆర్డర్‌ను రద్దు చేసుకోరు. సరుకు అదే ఊరిలోని వేరే దుకాణంలో కొన్నప్పటికీ ముందుగా తమ వద్దకు తెచ్చుకుని తమ ద్వారానే రవాణా జరిగేట్లు చూసుకుంటారు. అయితే ఈసారి ఆర్డర్‌లోని వస్తువులు తమ వద్ద లేకపోవటంతో పాటుగా డెలివరీ అత్యవసరం కావటంతో హైదరాబాద్ వ్యాపారి ఆ సరుకును విజయవాడలో తనకు పరిచయం ఉన్న మరొక హోల్‌సేల్ దుకాణం నుంచి సర్దుబాటు చేయటం జరిగింది. అంటే కిరణ్ ఆర్డర్ పెట్టింది హైదరాబాద్ వ్యాపారికి. కాగా సరుకు విజయవాడ నుంచి వస్తుంది. అయితే, కిరణ్‌కు విజయవాడ వ్యాపారికి ఎలాంటి సంబంధం లేదు. తాను చెల్లించాల్సిన మొత్తం హైదరాబాద్ వ్యాపారికే చెల్లిస్తాడు. తనకు సరుకు అందించాల్సిన బాధ్యత కూడా హైదరాబాద్ వ్యాపారిదే. కాబట్టి సరుకు విజయవాడ నుంచి వచ్చినప్పటికీ, కిరణ్‌కు ఇవ్వాల్సిన ఇన్వాయిస్ హైదరాబాద్ వ్యాపారే ఇవ్వాలి. అలాగే విజయవాడ వ్యాపారికి సంబంధించి తనకు కిరణ్‌తో ఎలాంటి సంబంధం లేదు. తనకు రావాల్సిన మొత్తం హైదరాబాద్ వ్యాపారి నుంచే రావాలి. ఇన్వాయిస్ కూడా హైదరాబాద్ వ్యాపారి పేరు మీదే ఇస్తాడు. మరి ఇలాంటప్పుడు సరుకు ఎలా పంపాలి?

అంటే విజయవాడ నుంచి హైదరాబాద్ పోయి అక్కడి నుంచి తిరిగి ఖమ్మం రావటానికి రవాణా ఖర్చులు అధికం కావటమే కాకుండా సమయం కూడా వృథా అవుతుంది. కాబట్టి హైదరాబాద్ వ్యాపారి ఆ సరుకును నేరుగా ఖమ్మం పంపేటట్లు విజయవాడ వ్యాపారికి తగు ఆదేశాలు ఇచ్చాడు. మరి ఈ లావాదేవీని జీఎస్‌టీలో ఎలా చూపాలి?

ఈ విధమైన లావాదేవీలు వ్యాపార వర్గాల్లో సర్వసాధారణం. అంటే ఆర్డర్ ఒకరికి ఇస్తే సరుకు వేరొక చోటు నుంచి రావచ్చు. ఒక్కొక్కసారి సరుకు నేరుగా అంతిమ కొనుగోలుదారునికి డెలివరీ జరిగినప్పటికీ మధ్యలో చాలా మంది ఉండవచ్చు. ఇలాంటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని జీఎస్‌టీలో ఒక వెసులుబాటు కల్పించటం జరిగింది. దీన్నే 'బిల్ టు, షిప్ టు' అని అంటారు. అంటే సరుకు ఎవరికి అమ్ముతున్నారో బిల్ లేదా ఇన్వాయిస్ వారి పేరు మీద ఇవ్వటం జరుగుతుంది. దాన్ని 'బిల్ టు' అంటారు. సరుకు డెలివరీ జరిగే ప్రదేశాన్ని 'షిప్ టు' అంటారు. అయితే దీన్ని జాగ్రత్తగా అమలు చేయాల్సి ఉంటుంది.

అంటే ఈ విధానంలో ముందుగా ఒక లావాదేవీకి సంబంధించి నిజమైన అమ్మకందారుడు, కొనుగోలుదారుడిని గుర్తించాలి. దాన్ని బట్టి ఆ సరఫరా రాష్ట్ర అంతర్గత సరఫరా లేదా అంతర్ రాష్ట్ర సరఫరానా అనేది గుర్తించాలి. ఎందుకంటే దాన్ని బట్టే వర్తకుడు ఐజీఎస్‌టీ చెల్లించాలా లేదా సీజీఎస్‌టీ, ఎస్‌జీఎస్‌టీ చెల్లించాలా? అనేది దీన్ని బట్టే నిర్ణయించాలి.

పై ఉదాహరణలో సరుకు విజయవాడ నుంచి వచ్చినప్పటికీ, కిరణ్‌కు సంబంధించి అమ్మకందారుడు హైదరాబాద్ వ్యాపారే. అంటే హైదరాబాద్ వ్యాపారి.. ఖమ్మంలోని కిరణ్‌కు సరుకు అమ్ముతున్నట్లు లెక్క (సరుకు ఎక్కడ నుంచి వచ్చినప్పటికీ). కాబట్టి, హైదరాబాద్ వ్యాపారి ఖమ్మంలోని కిరణ్ పేరు మీద ఇన్వాయిస్ జారీ చేయాలి. ఈ రెండు ప్రదేశాలు తెలంగాణలోనే ఉన్నాయి కాబట్టి ఈ సరఫరా రాష్ట్ర అంతర్గత సరఫరా కింద భావించి సీజీఎస్‌టీ, ఎస్‌జీఎస్‌టీ చెల్లించాల్సి ఉంటుంది. అలాగే విజయవాడ వ్యాపారికి సంబంధించి కొనుగోలుదారుడు హైదరాబాద్ వ్యాపారి అవుతాడు (సరుకు ఎక్కడకు పంపినప్పటికీ). కాబట్టి హైదరాబాద్ వ్యాపారి పేరు మీద ఇన్వాయిస్ జారీ చేయాలి. అంటే లెక్క ప్రకారం సరుకు విజయవాడ నుంచి హైదరాబాద్‌కు వస్తున్నట్లుగా భావించాలి. ఈ రెండు ప్రదేశాలు వేర్వేరు రాష్ట్రాల్లో ఉన్నాయి. కాబట్టి ఐజీఎస్‌టీ చెల్లించాలి. తాను ఇచ్చే ఇన్వాయిస్ మీద 'బిల్ టు' లో హైదరాబాద్ వ్యాపారి పేరు, చిరునామా చూపాలి. 'షిప్ టు'లో కిరణ్ చిరునామా చూపాలి. అలాగే ఈ-వే బిల్ జారీ చేయాల్సి వస్తే, అందులో కూడా బిల్ టు, షిప్ టు విధిగా చూపాలి. విజయవాడ వ్యాపారి ఇచ్చిన ఇన్వాయిస్ ఆధారంగా హైదరాబాద్ వ్యాపారి ఐటీసీ తీసుకోవాల్సి ఉండగా, హైదరాబాద్ వ్యాపారి ఇచ్చిన ఇన్వాయిస్ ఆధారంగా కిరణ్ ఐటీసీ తీసుకోవాల్సి ఉంటుంది.

గమనిక: కేవలం అవగాహన కల్పించటం కోసం మాత్రమే ఇందులో కొన్ని ముఖ్య విషయాలను ప్రస్తావించటం జరిగింది. పూర్తి వివరాలకు సంబంధిత చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించాలి.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



20వ తేదీ			
హైదరాబాద్	405	విజయవాడ	420
వరంగల్	407	గోదావరి	395
చిత్తూరు	460	విశాఖపట్నం	425
		దజను గుడ్లు రూ. 60	

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్




హైదరాబాద్	120	విజయవాడ	120
వరంగల్	120	గుంటూరు	120
కరీంనగర్	120	ఒంగోలు	120
మహబూబ్‌నగర్	120	చిత్తూరు	77
కర్నూలు	120	నెల్లూరు	82
విశాఖపట్నం	109	అనంతపురం	82
గోదావరి	120		

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)



	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	97,550 ▼	89,400 ▼	1,10,000 ▲
విజయవాడ	98,500 ▼	90,000 ▼	98,500 ▲
విశాఖపట్నం	98,490 ▲	89,450 ▼	1,10,000 ▼
రాజమండ్రి	97,580 ▲	89,450 ▲	98,400 ▲
ప్రొద్దుటూరు	95,900 ▲	88,230 ▲	98,500 ▲
ముంబై	94,910 ▲	86,940 ▲	95,150 ▼

ఒక సంకల్పానికి వజ్రోత్సవం



నేడు చంద్రబాబు 75వ పుట్టిన రోజు

'నారా వారి' కుర్రోడు! చిన్న పల్లెలో పుట్టాడు! ఇంతింతై ఎదిగాడు! ఇతరులు అందుకోలేనంత ఎత్తున నిలిచాడు! 'ఒక సామాన్యుడు ఇంత స్థాయికి రాగలడు' అనేందుకు నిదర్శనంగా నిలిచాడు. ఆయనే... నారా చంద్రబాబు నాయుడు! ఉమ్మడి రాష్ట్రానికి రెండు సార్లు, విభజిత రాష్ట్రానికి రెండుసార్లు ఆయన ముఖ్యమంత్రి! అందరూ 1996లో ఉన్నప్పుడు ఆయన '2020' గురించి కలగన్నారు.. ఇప్పుడు 2025లో ఉంటూ... '2047'ను దర్శిస్తున్నారు. ఆయనొక స్వాప్నికుడు! రాజకీయాల్లో సాహసికుడు! లోతైన ఆలోచనల అపర 'చాణక్యుడు'! ఎవరికీ లొంగని మొండివాడు! అంతటి చంద్రబాబు నాయుడు నేడు తన జీవితంలో 'వజ్రోత్సవం'లో అడుగు పెడుతున్నారు. పైకి కనిపించే చంద్రబాబు వేరు! లోపల ఉండే చంద్రబాబు వేరు! బాల్యం, విద్యార్థి దశతో మొదలుకుని ఇప్పటిదాకా చంద్రబాబు జీవితంలో అనేక ఆసక్తికరమైన అంశాలున్నాయి! చంద్రబాబు స్నేహితులు, బంధువులు, ఆయనను సన్నిహితంగా చూసిన వారెందరినో పలకరించి, నాటి జ్ఞాపకాలను కదిలించి 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం...

1950 ఏప్రిల్ 20వ తేదీ.. అంటే, డెబ్బై అయిదేళ్ల కిందట... ఇదే రోజు! ఖర్జూరనాయుడు, అమ్మణ్నమ్మ దంపతులకు నారా చంద్రబాబు నాయుడు జన్మించారు. ఖర్జూర నాయుడు మహా మొండిఘటం! ఏదైనా అనుకుంటే... అది అయ్యేదాకా విడవని లక్షణం! అమ్మణ్నమ్మ విపరీతమైన కష్టజీవి! ఈ రెండు లక్షణాలను పుణికిపుచ్చుకున్న సంతానం... చంద్రబాబు నాయుడు. చంద్రబాబు తండ్రి ఖర్జూర నాయుడిది నారావారిపల్లి. తల్లిది... కందులవారి పల్లి. ఇవి రెండూ పక్కపక్క ఊళ్లే. మధ్యలో రెండు ఫర్లాంగుల దూరం అంతే! దీంతో చంద్రబాబు బాల్యమంతా ఈ రెండు గ్రామాల మధ్య తిరిగింది. తోట బావుల్లో ఈతలు, చుట్టు పక్కల ఊళ్లలో జల్లికట్టు పోటీలు, అల్లరి ఆటలు... చంద్రబాబు బాల్యమంతా సందడిగానే గడిచింది. అమ్మమ్మ ఇంటికి అదే పరుగున వెళ్లడం... పొద్దుగూకే సరికి నారావారి పల్లికి చేరడం! ఇదో నిత్యకృత్యం. అప్పట్లో ఖర్జూరనాయుడు ఇల్లు పిల్లలు, బంధువులతోపాటు గొడ్డూగోదతో కళకళలాడేది. పది ఆవులు, గేదెలు, గొర్రెలు, పొట్టేళ్లూ ఉండేవి. 'రెండెకరాలు... రెండెకరాలు' అని రాజకీయ ప్రత్యర్థులు చంద్రబాబును ఒక దశలో ఎద్దేవా చేసిన సంగతి తెలిసిందే. కానీ... అప్పట్లోనే ఖర్జూర నాయుడుకు 15 ఎకరాల పెద్ద సేద్యం. ఇరుగుపొరుగు రైతులు అవసరానికి అడిగితే అప్పు కూడా ఇచ్చేవారు. పొలం పనుల్లోనూ చంద్రబాబు చురుగ్గా పాల్గొనేవారు. చెరకు సాగుకు మడక దున్నడం, కోతలయ్యాక వాది కట్టడం, చెరుకు గానుగా ఆడటం ఇలాంటి పనులు ఇష్టంగా చేసేవారు. నారావారిపల్లి దగ్గర్లోనే ఉన్న శేషాపురం బడిలో చంద్రబాబు 1 నుంచి 5వ తరగతి వరకు చదువుకున్నారు. హైస్కూలు... చంద్రగిరిలో! అప్పట్లో ఆరు కిలోమీటర్లు నడిచి... చంద్రగిరి హైస్కూలుకు వెళ్లేవాడు. ఆ తర్వాత తిరుపతిలోని టీపీపీఎం హైస్కూలులో చేరారు. అప్పుడే... వాళ్ల నాన్న ఆయనకు సైకిల్ కొనిచ్చారు.

రాజకీయాల్లో కొత్త ఒరవడి

చంద్రబాబు 1977లో పీహెచ్‌డీ చేస్తుండగానే రాజకీయాల్లో అడుగు పెట్టారు. పులిచర్ల సమితికి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడయ్యారు. అదే సమయంలో దివిసీమ ఉప్పెన విధ్వంసం సృష్టించింది. చంద్రబాబు, తన మిత్ర బృందంతో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా పర్యటించి... నగదును, సహాయ సామగ్రిని సేకరించి నేరుగా దివిసీమకు వెళ్లి బాధితులకు అందించారు. 'వరకట్న నిషేధిత ప్రతిజ్ఞ'లు చేయించి... ఆ ప్రతులను నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావుకు అందించారు. 1978లో చంద్రబాబు తొలిసారి ఎన్నికల బరిలో నిలిచినప్పుడు... వర్సిటీలోని తన మిత్ర బృందమే ప్రచారానికి నేతృత్వం వహించింది. ఎస్వీ యూనివర్సిటీకి చెందిన వందలాదిమంది విద్యార్థులు చంద్రగిరి నియోజకవర్గంలో చంద్రబాబు కోసం ప్రచారం చేసి... గెలిపించారు. చంద్రబాబు తొలిసారి ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు ఆయన తండ్రి పొట్టేళ్లు అమ్మిన సొమ్ము రూ.60 వేలు ఇచ్చి... 'ఎన్నికల్లో ఖర్చు పెట్టుకో' అని ఇచ్చారట! అప్పటిదాకా అభ్యర్థులు ఇలా ప్రతి ఊరికీ, ప్రతి ఇంటికీ వెళ్లి ఓట్లు అడిగే సంప్రదాయం ఉండేది కాదు. ఊరి పెద్దలను మాత్రం కలిసి వెళ్లేవారు. తొలిసారిగా చంద్రబాబు... ప్రతి ఇంటి గడపా తొక్కి, ఓట్లు అడిగారు.


1995లో తొలిసారి సీఎంగా..


2024లో సీఎంగా..

యువకుడు: కొత్తతరం నాయకుడు

'నాయకత్వ లక్షణాలు' పుట్టుకతో వస్తాయా? లేక... నేర్చుకుంటే వస్తాయా? చంద్రబాబు విషయానికి వస్తే... పుట్టుకతో వచ్చిన లక్షణాలకు పెరిగి పెద్దయ్యే కొద్దీ మరింత పదును పెట్టారని చెప్పవచ్చు. చంద్రబాబు ఎక్కడుంటే అక్కడ సందడే! బాల్యంలో బడి నుంచి యూనివర్సిటీలో పీజీ విద్యార్థి దాకా ఇదే జోష్! పీయూసీ రోజుల్లోనే చంద్రబాబు వెయ్యి కోళ్లతో నారావారిపల్లిలో ఫారం పెట్టారు. ఆ వ్యాపారంలో వచ్చిన డబ్బునంతా స్నేహితులకోసమే ఖర్చు పెట్టేవారు. వారంలో రెండు రోజులైనా స్నేహితులతో కలిసి 'శీనయ్య మెస్'కు వెళ్లాల్సిందే. ఎక్కువ సందర్భాల్లో బిల్లు చంద్రబాబుదే! ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రవేశపెట్టిన 'శ్రమదానం' ఎంత పేరు తెచ్చుకుందో అందరికీ తెలిసిందే. నిజానికి... పీయూసీలోనే ఆయన తన మిత్రులతో కలిసి 'శ్రమదానం' మొదలుపెట్టారు. కొంటి కాలువ, బాపన కాలువలో పూడికలు తొలగించారు. డిగ్రీలో తిరుపతిలోని పొర్ల వీధిలో క్లాస్‌మేట్స్‌తో కలిసి రూమ్‌లో ఉండేవారు. పరీక్షలకు రెండు నెలల ముందు మాత్రం తిరుపతి ఆకుతోట వీధిలో రూమ్ తీసుకుని ఒక్కడే చదువుకునేవారు. చదివేది రెండు నెలలే! కానీ, మార్కులు 50శాతానికి తగ్గేవి కావు. చంద్రబాబులోని అసలైన 'నాయకుడు' ఎస్వీ యూనివర్సిటీలో బయటికొచ్చాడు. 1973-74లో 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనమిక్స్' స్టూడెంట్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. యూనివర్సిటీ హాస్టల్, మెస్ జనరల్ సెక్రటరీగా కూడా ఎన్నికయ్యారు. అప్పట్లోనే సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమల సందర్శనలకు సహ విద్యార్థులను తీసుకెళ్లేవారు. అప్పట్లో ఎ.రంగంపేటలో అప్పర్ ప్రైమరీ స్కూలు మాత్రమే ఉండేది. దానిని హైస్కూలుగా అప్‌గ్రేడ్ చేయాలని జనం కోరితే... రూ.8వేలు కార్పస్ ఫండ్ కడితే చేస్తామని అధికారులు చెప్పారు. దీంతో... చంద్రబాబు చుట్టుపక్కల ఊళ్లలో తన మిత్రులతో కలిసి తిరిగి రూ.5వేల చందాలు పోగేసి... జడ్పీకి చెల్లించారు. దీంతో ఆ బడి హైస్కూలుగా మారింది. తనకు తెలిసిన వారి మధ్య గొడవలు జరిగితే పోలీసు స్టేషన్ దాకా వెళ్లకుండా ఇరుపక్షాలకు ఆమోదయోగ్యంగా రాజీ కుదిర్చేవారు. ఆయన పీజీ చేస్తున్నప్పుడు ఎప్పుడు చూసినా వెంట పదీ ఇరవైమంది ఉండేవాళ్లు. 'నలుగురిలో నా కొడుకు దర్జాగా ఉండాలి' అంటూ అప్పట్లోనే చంద్రబాబుకు ఆయన తండ్రి ఎజ్డీ డబుల్ ఇంజిన్ బైక్ కొనిచ్చారు.

అందరి వాడు...

చంద్రబాబు ఏ వర్గాన్నీ దూరం చేసుకోరు. తాను అందరికీ చెందినవాడిగా ఉండటమే కాదు... అది ప్రజలందరికీ తెలిసేలా కూడా చేస్తారు. ఆయన మంత్రివర్గ కూర్పు, పదవుల పంపిణీ దీనికి నిదర్శనం. చివరికి... ఆయన మీడియాతో మాట్లాడుతున్నప్పుడు కూడా అటూ ఇటూ వేర్వేరు సామాజిక వర్గాలకు చెందిన నేతలను కూర్చోబెట్టుకుంటారు. ఇది ఉద్దేశపూర్వకం కాదని చెప్పవచ్చు. ఎందుకంటే... చదువుకునేటప్పటి నుంచీ ఆయనకు ఇదే అలవాటు. ఆయన యూనివర్సిటీలో ఉన్నప్పుడు చంద్రబాబు సన్నిహిత మిత్ర బృందంలో తొండవాడ గిరిధర్ రెడ్డి, రంగంపేట సుబ్బరామిరెడ్డి, విక్టర్, పీఎస్ మునిరత్నం, షరీఫ్, కరీం... ఇలా అన్ని వర్గాలకు చెందినవారు ఉండేవారు. అందరూ మిత్రులు కాకపోవచ్చు. కానీ... శత్రువులు మాత్రం ఉండొద్దని, వీలైనంత వరకు తన వాళ్లుగా చేసుకోవాలన్నది చంద్రబాబు విధానం. ఎప్పుడు, ఎవరితో ఎలాంటి అవసరం వస్తుందో తెలియదు కదా! అందుకే... అందరితో బాగుండాలని భావిస్తారు. అప్పుడూ అంతే, ఇప్పుడూ అంతే! కఠినమైన నిర్ణయాలు తీసుకునేందుకు ఒకటికి పదిసార్లు ఆలోచిస్తారు. చిన్నస్థాయి వ్యక్తే అయినా, అమెరికా అధ్యక్షుడే అయినా... ఎవరినీ నిర్లక్ష్యం చేయరు. బ్యూరోక్రాట్ల విషయంలో ఇంకా జాగ్రత్తగా, లెక్కప్రకారం వెళతారు. 'ఫలానా అధికారికి అనవసరమైన ప్రాధాన్యం ఇచ్చారు' అని పైకి అనిపించినప్పటికీ... లోపల మరేదైనా కారణం ఉండే ఉంటుంది. విపక్షంలో ఉన్నప్పుడు కూడా ఢిల్లీకి వెళ్లినప్పుడు ఆయన కేంద్ర అధికారులతో మాట్లాడేవారు. ఏదో ఒక సమయంలో రాష్ట్రం కోసం పనికిరాకపోతారా... అనేదే ఆయన ఉద్దేశం.

చేసిన సాయం... చెప్పాలా?

'చంద్రబాబు ఎవరికీ సహాయం చేయడు'... అని చాలా మందిలో ఒక అభిప్రాయం ఉంది. అదే సమయంలో... వైఎస్ రాజశేఖర్ రెడ్డి 'దాన కర్ణుడు' అనే ప్రచారం కూడా జరుగుతుంది. అయితే... వైఎస్ చేసే సహాయం బయటికి తెలుస్తుంది. చంద్రబాబు కుడిచేత్తో ఇచ్చేది ఎడమ చేతికి కూడా తెలియదు. ఆయన తెలియనివ్వడు. విద్యా సంస్థల్లో సీట్లు, ఆస్పత్రి ఖర్చులు, చదువుల కోసం డబ్బులు... ఇలా చంద్రబాబు నుంచి రకరకాలుగా సహాయం పొందిన వారు ఎందరో! విచిత్రం ఏమిటంటే... చంద్రబాబు నుంచి సహాయం పొందిన వాళ్లు కూడా ఆ విషయాన్ని గట్టిగా చెప్పుకోరు. ఇక... సీఎంఆర్ఎఫ్ నిధులను వైఎస్‌తో పోల్చితే అనేకరెట్లు ఎక్కువగా చంద్రబాబు మంజూరు చేశారు, చేస్తున్నారు. చివరికి... తనకు వ్యతిరేకంగా ప్రచారం చేసిన వ్యక్తులు సాయం కోరి వచ్చినా, ఇచ్చిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అయితే, అధికార దుర్వినియోగమవుతుందని, తనకు చెడ్డపేరు వస్తుందని ఏమాత్రం అనిపించినా... సాయం చేయరు. - ఆంధ్రజ్యోతి, తిరుపతి/అమరావతి

ఆహారం... ఆరోగ్యం!

75 ఏళ్ల వయసులోనూ చంద్రబాబులో ఏమాత్రం ఉత్సాహం తగ్గకపోవడానికి కారణం... క్రమశిక్షణతో కూడిన జీవన శైలి! తెల్లవారుజామునే నిద్ర లేస్తారు. యోగా చేస్తారు. ఆహారం విషయంలో అత్యంత కఠినంగా ఉంటారు. వైద్యులు ఎంత సూచిస్తారో అంతే తింటారు. ఈ వయసులోనూ ఎంతసేపైనా నిల్చుని పనిచేయగలగడం ఆయన ప్రత్యేకత. జనంలోకి వెళ్లినప్పుడు, కార్యకర్తలను కలిసినప్పుడు అలా నిలబడే అందరితో ఓపిగ్గా ఫొటోలు దిగడం ఆయనకు అలవాటు. ఆమధ్య తిరుమల కొండకు చకచకా నడిచి వెళ్లారు. 'చంద్రబాబుకు అనారోగ్యం, అస్వస్థత' అన్న వార్తలు విన్న సందర్భాలు అత్యంత అరుదు! ఇతర రాజకీయ నాయకుల్లాగా తరచూ పర్యటనలకు వెళ్లే అలవాటు లేదు. ఏడాదికోసారి మాత్రమే కుటుంబ సభ్యులతో కలిసి ఎటైనా వెళ్లేవారు. మనవడు దేవాన్ష్ పుట్టాక ఆయన కుటుంబ సభ్యులతో కలిసి విహార యాత్రలకు వెళ్లడం కాస్త ఎక్కువైందని చెప్పవచ్చు.


మనవడితో సరదాగా...

గండాలు దాటుతూ...


అలిపిరిలో గాయపడి...

చంద్రబాబు ఉమ్మడి రాష్ట్ర సీఎంగా ఉండగా జరిగిన 'అలిపిరి పేలుడు' ఘటన గురించి అందరికీ తెలుసు! వేంకటేశ్వర స్వామి దయవల్లే బతికానని ఆయన ఎప్పుడూ చెప్పుకొంటూ ఉంటారు. అయితే... బాల్యంలోనూ ఆయన పలు గండాలు దాటి బయటపడ్డారు. ఊహతెలియని వయసులో అమ్మమ్మ గారి ఇంట్లో చాప మీద పడుకుని ఉండగా... ఇంట్లోకి నాగుపాము వచ్చింది. రెండేళ్ల వయసులో చంద్రబాబు నీళ్ల తొట్టిలో పడిపోతే వాళ్ల చిన్నాన్న చూసి బయటికి లాగారు. కొబ్బరి చిప్ప తగిలి ఆయన నొసటన గాయమైన మచ్చ ఇప్పటికీ కనిపిస్తుంది.

ఈ ఏడాది చివర్లో భారత్‌లో మస్క్ పర్యటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: ఈ ఏడాది చివరిలో తాను భారత్‌లో పర్యటించనున్నట్లు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ శనివారం వెల్లడించారు. ప్రధాని మోదీతో శుక్రవారం ఫోన్‌లో సంభాషించిన తర్వాత మస్క్ నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం. మస్క్ సంస్థ టెస్లా భారత్‌లో విద్యుత్ వాహనాలను విడుదల చేయడానికి సిద్ధం అవుతున్న వేళ ఆయన ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ప్రధాని మోదీతో సంభాషించడాన్ని గౌరవంగా భావిస్తున్నట్లు మస్క్ శనివారం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ(డోజ్)లో ఆయన కీలక పాత్ర వహిస్తోన్న విషయం తెలిసిందే. కాగా సుదీర్ఘ కాలంగా భారత మార్కెట్లో ప్రవేశించేందుకు ఎదురుచూస్తోన్న మస్క్ సంస్థ టెస్లా అందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ముంబయికి దగ్గరలోని ఒక ఓడరేవుకు టెస్లా కొన్ని వేల విద్యుత్ వాహనాలను మరి కొద్ది నెలల్లో రవాణా చేయనుందని బ్లూమ్‌బర్గ్ ఒక కథనంలో పేర్కొంది. టెస్లా ఈ ఏడాది మూడో త్రైమాసికంలో ముంబయి, ఢిల్లీ, బెంగళూరు వంటి ముఖ్య నగరాల్లో విక్రయాలు కూడా ప్రారంభించనున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్‌ల మోత, ఎగుమతులు, దిగుమతుల్లో కల్లోలం నేపథ్యంలో.. భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు జరగనున్నాయి. అమెరికాలోని వాషింగ్టన్‌లో ఈ నెల 23 నుంచి మూడు రోజుల పాటు జరిగే ఈ చర్చల్లో సుంకాలు, ఇతర సమస్యలు, కస్టమ్స్ ఏర్పాట్లు సహా 19 అంశాలపై ఇరు దేశాల ఉన్నతాధికారులు చర్చించనున్నారు. ఈ చర్చల్లో భారత బృందానికి కేంద్ర వాణిజ్య శాఖ అదనపు కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ నేతృత్వం వహిస్తారు.

'జంధ్యం వివాదం'లో ఇద్దరు హోంగార్డుల సస్పెన్షన్

బెంగళూరు, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): వృత్తివిద్యా కోర్సులలో ప్రవేశానికి నిర్వహించిన సీఈటీ పరీక్షలు రాసేందుకు వెళ్లిన విద్యార్థుల జంధ్యం తొలగించాలని ఆంక్షలు విధించిన వ్యవహారంపై జిల్లా అధికారి గురుదత్త హెగ్డే స్పందించారు. శివమొగ్గలోని ఆదిచుంచనగిరి పీయూ కళాశాల పరీక్షా కేంద్రం వద్ద విధులు నిర్వహిస్తూ, జంధ్యాన్ని తొలగించాలని సూచించిన ఇద్దరు హోంగార్డులను సస్పెండ్ చేశారు. ఈ వివాదంపై కర్ణాటక బ్రాహ్మణ సభ ప్రతినిధి నటరాజ్ భాగవత్ ఫిర్యాదు మేరకు పోలీసులు శుక్రవారం ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇద్దరు విద్యార్థులకు జంధ్యం తొలగించాలని సూచించగా, ఒక విద్యార్థి తొలగించుకుని పరీక్ష రాశారు. మరో విద్యార్థి కాసేపు వేచి ఉండి, ప్రిన్సిపాల్ అనుమతితో పరీక్ష రాశారు. బీదర్‌లో విద్యార్థి సుచివ్రత్ జంధ్యం తొలగించడం ఇష్టంలేక పరీక్ష రాయకుండా వెనుదిరిగారు. విషయం తెలుసుకున్న బ్రాహ్మణ మహాసభ శనివారం ఆందోళనకు దిగింది.

దేశంలో అంతర్యుద్ధాలకు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నాదే బాధ్యత

మత యుద్ధాలు రేగితే సుప్రీంకోర్టు బాధ్యత వహించాల్సి ఉంటుంది

- సుప్రీంకోర్టు పరిధి దాటుతోంది
- కోర్టే చట్టాలు చేసేట్టు అయితే పార్లమెంట్ ఎందుకు, మూసేద్దాం
- బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: రాష్ట్రపతికి బిల్లుల ఆమోదంపై గడువు విధించడం, వక్ఫ్ సవరణ చట్టంపై విచారణ నేపథ్యంలో సుప్రీంకోర్టుపై బీజేపీ జార్ఖండ్ ఎంపీ నిశికాంత్ దూబే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశంలో మత యుద్ధాలు రేగితే అందుకు సుప్రీంకోర్టు బాధ్యత వహించాల్సి ఉంటుందని.. దేశంలో అన్ని అంతర్యుద్ధాలకు సుప్రీం చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా బాధ్యుడని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తన పరిధి దాటి వ్యవహరిస్తోందని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన శనివారం ఎక్స్‌లో పోస్టు చేయడంతోపాటు మీడియాతో మాట్లాడారు. "ఎవరైనా ప్రతిదానికి సుప్రీంకోర్టుకు వెళ్లాల్సి వస్తే, సుప్రీంకోర్టే చట్టాలు చేసేట్టు అయితే ఇక పార్లమెంటు ఎందుకు? అలాంటప్పుడు పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీను మూసేయాలి" అని నిశికాంత్ దూబే పేర్కొన్నారు. సుప్రీం చీఫ్ జస్టిస్‌ను రాష్ట్రపతి నియమిస్తారని, అలాంటి రాష్ట్రపతికి ఎలా ఆదేశాలు ఇస్తారని ప్రశ్నించారు. దేశానికి సంబంధించిన అన్ని చట్టాలను చేసే పార్లమెంటును కోర్టు ఎలా నిర్దేశిస్తుందని నిలదీశారు. రాష్ట్రపతికి మూడు నెలల గడువు విధించాలని ఏ చట్టంలో ఉందని నిశికాంత్ దూబే ప్రశ్నించారు. సుప్రీంకోర్టు దేశాన్ని అరాచకత్వం వైపు నడిపించాలని చూస్తోందని మండిపడ్డారు. పార్లమెంటు సమావేశాలు జరిగినప్పుడు ఈ అంశంపై విస్తృతంగా చర్చిస్తామని చెప్పారు.



చట్టాలు చేసే అధికారం పార్లమెంటుదే..

"స్వలింగ సంపర్కం పెద్ద నేరమని ఐపీసీ సెక్షన్ 377 చెబుతుంది. హిందూ, ముస్లిం, బౌద్ధులు, జైనులు, సిక్కులు ఏ మతం వారైనా సరే అది నేరమనే నమ్ముతారు. కానీ సుప్రీంకోర్టు మాత్రం అది నేరం కాదంటుంది. ఇక రాజ్యాంగంలోని ఆర్టికల్ 141 ప్రకారం పార్లమెంటు చేసే చట్టాలు, ఇచ్చే ఆదేశాలను కింది కోర్టు నుంచి సుప్రీంకోర్టు దాకా పాటించాలి. ఆర్టికల్ 368 ప్రకారం.. దేశంలో చట్టాలు చేసే అధికారం పార్లమెంటుది అయితే సుప్రీంకోర్టుకు దానిపై వ్యాఖ్యానించే హక్కు మాత్రమే ఉంది" అని నిశికాంత్ దూబే పేర్కొన్నారు. దేశంలో మత యుద్ధాలు రేగితే అందుకు సుప్రీం కోర్టు బాధ్యత వహించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు.

బంగ్లాదేశ్‌లో హిందూనేత భబేశ్ చంద్ర హత్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): బంగ్లాదేశ్‌లో ప్రముఖ హిందూ మైనారిటీ నాయకుడు భబేశ్ చంద్ర రాయ్(58) హత్యకు గురయ్యారు. దీంతో ఆ దేశంలోని యూనస్ పాలనపై భారత్ తీవ్రంగా ధ్వజమెత్తింది. మైనారిటీ ప్రజలకు రక్షణ కల్పించడంలో బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వం విఫలమైందని విమర్శించింది. 'ఈ ఘటనను మేం ఖండిస్తున్నాం. సాకులు చెప్పకుండా, భేదభావం లేకుండా హిందువులు సహా మైనారిటీలందరినీ రక్షించే బాధ్యతను తాత్కాలిక ప్రభుత్వానికి మరోసారి గుర్తుచేస్తున్నాం' అంటూ కఠిన పదాలతో విదేశాంగశాఖ ప్రకటన విడుదల చేసింది. దినాజ్‌పూర్ జిల్లాకు చెందిన చంద్ర రాయ్‌కు బుధవారం సాయంత్రం 4.30గంటలకు తెలిసిన వ్యక్తుల నుంచి ఫోన్ కాల్ వచ్చింది. అనంతరం నలుగురు వ్యక్తులు రెండు బైక్‌లపై ఆయన ఇంటికి వచ్చారు. వారు ఆయనను కిడ్నాప్ చేసి సమీపంలోని నరబరి గ్రామానికి తీసుకెళ్లి దాడికి పాల్పడ్డారు. అనంతరం ఇంటికి చేరుకున్న చంద్రరాయ్ అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. కుటుంబసభ్యులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మరణించినట్టు వైద్యులు తెలిపారు.

లోకం తీరు

నాపని నన్ను చేసుకోనివ్వండి : ట్రంప్



వంట నూనె వాడకాన్ని 10% తగ్గిద్దాం: మోదీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడంలో భాగంగా వంట నూనె వాడకాన్ని పది శాతం తగ్గించుకోవడం అనే చిన్న చర్యతో పెద్ద మార్పును చూస్తామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఊబకాయంపై మరింత అవగాహన పెంపొందించడం ద్వారా ఆరోగ్యవంతమైన భారతదేశాన్ని నిర్మించుకుందామని దేశ ప్రజలకు ఎక్స్ వేదికగా పిలుపునిచ్చారు. ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఎక్స్‌లో శుక్రవారం చేసిన పోస్టుకు మోదీ ఈ మేరకు స్పందించారు. కాగా, ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవడంలో భాగంగా రోజు తీసుకునే ఆహారం తయారీలో వాడే వంట నూనె వినియోగాన్ని పది శాతం తగ్గిస్తామని కాలేయ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేద్దామని ప్రజలకు పిలుపునిస్తూ నడ్డా ఎక్స్‌లో ఓ పోస్టు చేశారు.

2026 సెప్టెంబరు నాటికి పీఎఫ్‌బీఆర్ ప్లాంట్ రెడీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: తమిళనాడులోని కల్పాక్కంలో సిద్ధమవుతున్న భారతదేశపు మొట్టమొదటి ప్రోటోటైప్ ఫాస్ట్-బ్రీడర్ రియాక్టర్ (పీఎఫ్‌బీఆర్) వచ్చే ఏడాది సెప్టెంబరు నాటికి అందుబాటులోకి రానుంది. అణుశక్తి నియంత్రణ మండలి (ఏఈఆర్‌బీ) నుంచి అనుమతి లభించిన దాదాపు రెండేళ్ల తర్వాత.. దీన్ని వచ్చే ఏడాది ప్రారంభించనున్నట్టు అధికారులు తెలిపారు. భారత అణుశక్తి లక్ష్యానికి ప్రోటోటైప్ ఫాస్ట్-బ్రీడర్ రియాక్టర్ చాలా ముఖ్యం. ఇది అందుబాటులోకి వస్తే ఇంధన వనరులను సమర్థవంతంగా వాడుకోవచ్చు. అణు వ్యర్థాలను తగ్గించవచ్చు. కల్పాక్కంలో ఏర్పాటుచేస్తున్న పీఎఫ్‌బీఆర్.. ప్లూటోనియం ఆధారిత మిశ్రమ ఆక్సైడ్‌ను ఇంధనంగా, ద్రవ సోడియంను శీతలకారిగా ఉపయోగించే మొట్టమొదటి అణు రియాక్టర్.

మరమనుషుల హాఫ్ మారథాన్

- ప్రపంచంలోనే తొలిసారిగా చైనాలో రోబోల పరుగు పందెం



బీజింగ్, ఏప్రిల్ 19 : రోబోటిక్స్‌లో అమెరికాతో పోటీపడుతున్న చైనా.. కృత్రిమ మేధ రంగంలో తన ఆధిపత్యాన్ని ప్రపంచానికి చాటేలా ఓ అద్భుతాన్ని ప్రదర్శించింది. ప్రపంచంలోనే తొలిసారిగా హ్యూమనాయిడ్ రోబోలకు పరుగు పందెం.. అది కూడా హాఫ్ మారథాన్‌ను శనివారం విజయవంతంగా నిర్వహించి.. ఔరా అనిపించింది. బీజింగ్ ఈ-టౌన్‌గా పిలువబడే బీజింగ్ ఎకనమిక్ - టెక్నలాజికల్ డెవలప్‌మెంట్ ఏరియా ఈ అద్భుతానికి వేదికైంది. 21 కిలోమీటర్ల పరుగు పందెం(హాఫ్ మారథాన్)లో 21 హ్యూమనాయిడ్ రోబోలు పోటీ పడి పరుగు తీశాయి. వేర్వేరు విశ్వవిద్యాలయాలు, సంస్థలు అభివృద్ధి చేసిన, దేనికదే ఆకారంలో ప్రత్యేకంగా ఉండే రోబోలు పోటీలో పాల్గొన్నాయి. రోబోలను అభివృద్ధి చేసిన సాంకేతిక బృందాల సభ్యులు కూడా తమతమ రోబోలతో కలిసి పరుగు పెడుతూ అవి గమ్యస్థానాన్ని చేరుకునేలా చేశారు. ఈ హాఫ్ మారథాన్‌లో తియంగాంగ్ జట్టుకు చెందిన తియంగాంగ్ అల్ట్రా రోబో 2 గంటల 40 నిమిషాల్లో రేసును పూర్తి చేసి విజేతగా నిలిచింది.

చూసేకి అగ్గిరవ్వ మాదిరి..

- కూతురు నిశ్చితార్థ వేడుకలో పుష్ప సినిమా పాటకు కేజ్రీవాల్ దంపతుల డ్యాన్స్



న్యూఢిల్లీ, ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్, ఆయన సతీమణి సునీత కేజ్రీవాల్ పుష్ప సినిమా పాటపై హుషారుగా నృత్యం చేశారు! ఇటీవల ఢిల్లీలోని ఓ విలాసవంతమైన ఐదు నక్షత్రాల హోటల్లో కేజ్రీవాల్ దంపతుల కూతురు హర్షిత కేజ్రీవాల్ వివాహ నిశ్చితార్థం ఆమె కాలేజీ స్నేహితుడు సంభవ్ జైన్‌తో జరిగింది. ఈ కార్యక్రమంలో వేదికపై 'అంగారోంకా అంబర్ సా.. ' (తెలుగులో.. 'చూసేకి అగ్గిరవ్వ మాదిరి) పాట వస్తోంటే కేజ్రీవాల్ దంపతులు లయబద్ధంగా పదం పదం కలపడంతో ఆహూతులు చప్పట్లతో అభినందించారు. ఈ వీడియోను ఎక్స్‌లో పోస్ట్ చేయడంతో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఈ వేడుకలో పంజాబ్ సీఎం భగవంత్ మన్ యమాజోష్‌గా భాంగ్రా నృత్యంతో అలరించారు. కాగా, శుక్రవారం హర్షిత, సంభవ్‌ల వివాహం ఘనంగా జరిగింది.

కొప్పుల ఈశ్వర్ 'ఒక ప్రస్థానం'
పుస్తకావిష్కరణ నేడు

» ఆవిష్కరించనున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



హైదరాబాద్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ నేత కొప్పుల ఈశ్వర్ జీవితంపై 'ఒక ప్రస్థానం' పేరిట పుస్తకావిష్కరణ జరగనుంది. ఆదివారం సాయంత్రం 5 గంటలకు జలవిహార్‌లో జరిగే కార్యక్రమంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఈ పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారు. మాజీ మంత్రి టి. హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరుకానుండగా, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ ఛైర్మన్ జూలూరు గౌరీశంకర్ కార్యక్రమానికి అధ్యక్షత వహించనున్నారు. సీపీఐ ఎంఎల్ అనుబంధంగా ఏర్పాటు చేసిన గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం వ్యవస్థాపక సభ్యుల్లో ఈశ్వర్ ఒకరు. తొలుత తెలుగుదేశం పార్టీలో చేరి ఎన్టీఆర్ దృష్టిని ఆకర్షించారు. ఆ తర్వాత కేసీఆర్ ఆహ్వానం మేరకు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2004 నుంచి ఈశ్వర్ వరుసగా ఆరుసార్లు (ఒక ఉప ఎన్నికతో కలిపి)ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వివిధ కేసుల్లో ఆరుసార్లు జైలుకు వెళ్లారు.

గాంధీ కుటుంబానిది త్యాగాల చరిత్ర.. దేశం కోసం బీజేపీ ఏం చేసింది?: ఆది శ్రీనివాస్

హైదరాబాద్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): దేశం కోసం త్యాగం చేసిన చరిత్ర గాంధీ కుటుంబానిదని.. అది తెలియక కేంద్ర మంత్రి బండి సంజయ్ మతి తప్పి మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. దేశం కోసం నెహ్రూ జైలుకు వెళ్లారని, ఆస్తినంతా ధారపోశారని తెలిపారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు ప్రాణాలు ఇచ్చారని.. సోనియా గాంధీ ప్రధాని పదవిని త్యాగం చేశారని, రాహుల్ గాంధీ నిస్వార్థంగా దేశం కోసం పని చేస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి త్యాగాల కుటుంబాన్ని డూప్లికేట్ గాంధీ కుటుంబం అని అనడం దారుణమన్నారు. ఈ దేశం కోసం బీజేపీ నాయకులు ఏం చేశారని ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ఒక్క బీజేపీ నాయకుడిని చూపించాలని బండి సంజయ్‌ని డిమాండ్ చేశారు.

ఆ ఉద్యోగులను మల్టీజోన్-1కు పంపించాలి

మల్టీజోన్-2లో రాష్ట్రపతి ఉత్తర్వులు, స్థానికతకు విరుద్ధంగా పనిచేస్తున్న ఉద్యోగులందరినీ మల్టీజోన్-1కు బదిలీ చేయాలని హైదరాబాద్ ఇంజనీర్ల సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు నీటిపారుదలశాఖ ఈఎన్‌సీ(అడ్మిన్) జి.అనిల్‌కుమార్‌కు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్, కె.చక్రధర్ వినతిపత్రాన్ని అందించారు. తాజాగా నియమితులైన 73 మంది అసిస్టెంట్ ఇంజనీర్లకు స్థానికత ఆధారంగా మల్టీ జోన్-2లో పోస్టింగ్ ఇవ్వడానికి ఖాళీల్లేవని ఈఎన్‌సీ కార్యాలయం ప్రభుత్వానికి లేఖ రాసింది. ఈ నేపథ్యంలో మల్టీ జోన్-2లో పనిచేస్తున్న 210 మంది మల్టీజోన్-1కు చెందిన ఏఈ/ఏఈఈలలో స్పౌస్, ఆరోగ్య కారణాలతో ఉన్నవారిని వదిలి, మిగిలిన వారిని మల్టీ జోన్-1కు బదిలీ చేయాలని కోరారు.

నేడు ఇంద్రవెల్లి అమరవీరుల సంస్మరణ దినం

» తొలిసారి అధికారికంగా నిర్వహణ, హాజరవ్వనున్న సీతక్క

ఆదిలాబాద్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఇంద్రవెల్లి అమరవీరుల సంస్మరణ దినం.. ఆదివారం, తొలిసారిగా అధికారికంగా జరగనుంది. ఇంద్రవెల్లి అమరవీరులకు నివాళులర్పించడంపై 44 ఏళ్లుగా ఉన్న నిషేధం, నిర్బంధాలను రాష్ట్ర ప్రభుత్వం ఎత్తేసింది. దీంతో గిరిజనులు అమరవీరులకు స్వేచ్ఛగా నివాళులర్పించనున్నారు. ఇంద్రవెల్లిలోని అమరవీరుల స్థూపం వద్ద జరగనున్న ఈ సంస్మరణ కార్యక్రమంలో మంత్రి సీతక్క కూడా పాల్గొననున్నారు. 1981, ఏప్రిల్ 20న రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో ఇంద్రవెల్లిలో జరిగిన సమావేశాన్ని అడ్డుకున్న పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 13 మంది ఆదివాసీలు మరణించారని నాటి ప్రభుత్వం ప్రకటించింది. మృతుల సంఖ్య ఇంకా ఎక్కువ ఉంటుందని ఆదివాసీలు చెబుతుంటారు. నాడు మరణించిన వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రతీ ఏటా ఏప్రిల్ 20న ఇంద్రవెల్లి మండలం హీరాపూర్‌లో ఆదివాసీలు సంస్మరణ దినోత్సవం నిర్వహిస్తుంటారు. అయితే, ఉమ్మడి రాష్ట్రంలో ఈ సంస్మరణ కార్యక్రమంపై నిషేధం ఉండేది. తెలంగాణ ఏర్పాటయ్యాక గత ప్రభుత్వం సంస్మరణ కార్యక్రమంపై ఉన్న ఆంక్షలను సడలించింది. ప్రస్తుత ప్రభుత్వం నిషేధాన్ని పూర్తిగా ఎత్తేసింది. కాగా, ఇంద్రవెల్లి ఘటనలో అమరులైన కుటుంబాలను ఆదుకుంటామని ఎన్నికలప్పుడు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ దానిని నిలబెట్టుకుంటోంది. ఒక్కో కుటుంబానికి రూ.10లక్షల చొప్పున ట్రైకార్ రుణాలు అందిస్తోంది. ఇందుకు గాను రూ.1.50కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. వీటితో పాటు బాధిత కుటుంబాలకు ఇళ్ల పట్టాలు ఇవ్వనుంది. ఆదివారం జరిగే కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సీతక్క ఆయా పత్రాలను లబ్ధిదారులకు అందజేయనున్నారు.

టీజీఆర్‌జేసీ-సెట్ దరఖాస్తుకు 23 వరకు గడువు

హైదరాబాద్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 35 గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీజీఆర్‌జేసీ-సెట్ పరీక్షల దరఖాస్తుకు 23 ఆఖరు తేదీ అని తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ తెలిపింది. ఆసక్తిగల విద్యార్థులు http://tgrjc.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా 200 రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని కోరింది. ఇప్పటివరకు 60వేల మంది దరఖాస్తు చేసుకున్నారని, పరీక్షలో ప్రతిభ, రిజర్వేషన్ల ఆధారంగా ప్రవేశాలు భర్తీ చేస్తామని అధికారులు తెలిపారు.



ఈడీ కార్యాలయం ముట్టడికి ర్యాలీగా వస్తున్న యూత్ కాంగ్రెస్ నేతలు

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో..
ఈడీ కార్యాలయం ముట్టడి

» సోనియా, రాహుల్ గాంధీపై కేసులకు నిరసన

» కేసుల ఉపసంహరణకు డిమాండ్

హైదరాబాద్, రాంనగర్/బర్కత్‌పుర, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చార్జ్‌షీట్‌లో చేర్చడంపై తెలంగాణ యూత్ కాంగ్రెస్ భగ్గుమంది. ఈడీ తీరును నిరసిస్తూ హైదరాబాద్, బషీర్‌బాగ్‌లో ఉన్న ఆ సంస్థ కార్యాలయాన్ని శనివారం ముట్టడించింది. పెద్ద సంఖ్యలో యూత్ కాంగ్రెస్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈడీ కార్యాలయం వద్ద రహదారిపై బైఠాయించి నిరసనకు దిగారు. అయితే, నిరసనకారులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. నిరసనకారులను అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించడమే కాక ఈడీ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర ఇన్‌చార్జి ఖలీద్, రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ మాట్లాడుతూ దేశంలో బీజేపీ గుండాయిజం చేస్తుందని ఆరోపించారు. అక్రమ కేసులతో ప్రతిపక్ష పార్టీ నేతలను వేధింపులకు గురి చేస్తుందని మండిపడ్డారు. రాహుల్‌గాంధీకి దేశవ్యాప్తంగా పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే కేంద్ర ప్రభుత్వం ఆయనపై అక్రమ కేసులు బనాయించిందని పేర్కొన్నారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఓడిపోతే ఆ ప్రభావం దేశవ్యాప్తంగా ఉంటుందనే భయంతోనే అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులను బేషరతుగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

22న ఇంటర్ ఫలితాలు

హైదరాబాద్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు ఈనెల 22న విడుదల కానున్నాయి. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫలితాలను విడుదల చేస్తారని విద్యాశాఖ కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. విద్యార్థులు తమ ఫలితాలను బోర్డు అధికారిక వెబ్‌సైట్ నుంచి పొందవచ్చన్నారు. మార్చి 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 9,96,971 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. అందులో 4,88,448 మంది ప్రథమ, 5,08,523 మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులున్నారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో మహిళా కమాండోల గస్తీ

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇకనుంచి భద్రత విధుల్లో మహిళా కమాండోల సేవలను ఉపయోగించుకోనున్నట్లు జీఎంఆర్ అధికారులు తెలిపారు. ఎయిర్‌పోర్టులో ఇప్పటివరకు సీఐఎస్ఎఫ్ మహిళా కమాండోలు పాస్‌పోర్టు, లగేజీ తనిఖీలు వంటి విధులు నిర్వహించేవారు. ఇప్పుడు గన్స్ పట్టుకుని గస్తీ కాయనున్నారు. శనివారం 15 మంది సీఐఎస్ఎఫ్ మహిళా కమాండోలు విధుల్లో చేరారు. ఎయిర్‌పోర్టులో మొదటిసారిగా మహిళా కమాండోలు వెపన్స్ పట్టుకుంటున్నారని జీఎంఆర్ పేర్కొంది.



శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విధులు నిర్వహిస్తున్న సీఐఎస్ఎఫ్ మహిళ కమాండోలు

ప్రజా రక్షణకు ఆడ సింహాలు!

నిర్మల్ జిల్లాలో 'టీం సివంగి' ప్రారంభం.. సేవలను ప్రారంభించిన మంత్రి సీతక్క

» రాష్ట్రంలోనే తొలిసారి మహిళా కమాండోలు

» అన్ని జిల్లాల్లో టీం సివంగి: మంత్రి సీతక్క

» ఎస్పీ జానకి షర్మిలకు అభినందనలు



మహిళా కమాండోల బృందం 'టీం సివంగి'ని ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క; సివంగి బృందంతో.. నిర్మల్ ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల

నిర్మల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): సాయుధ బలగాల్లోనూ మహిళలు దూసుకుపోతున్నారు. నిత్యం చేతుల్లో ఆయుధాలను ధరించి, ప్రజాభద్రత, వీవీఐపీల భద్రత, అల్లర్ల సమయంలో మూకలను అడ్డుకునే బాధ్యతలు ఏఆర్ విభాగం ప్రధాన విధులు. గత దశాబ్దన్నర కాలంగా ఏఆర్ విభాగాల్లోనూ మహిళల రిక్రూట్‌మెంట్లు ఊపందుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పోలీసు నియామకాల్లో మహిళలకు 33% కోటాను ప్రకటించాక.. ఏటా కొత్త రిక్రూటీల సంఖ్య పెరుగుతోంది. సివిల్ పోలీసు విధుల్లో భాగంగా క్రైమ్, లా అండ్ ఆర్డర్ విధుల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొంటున్నా.. ఏఆర్ విభాగానికి వచ్చేసరికి సెంట్రీ డ్యూటీలు, బందోబస్తులకే పరిమితమవుతున్నారు. దీంతో.. ఏఆర్ అంటే అప్రాధాన్య విభాగమనే భావన నెలకొంటోంది. ఈ నేపథ్యంలో ఏఆర్ మహిళా కానిస్టేబుళ్లకు కమాండో శిక్షణనిచ్చి.. వారిని 'టీం సివంగి' పేరుతో ఆడ సింహాల్లా తయారు చేశారు. నిర్మల్ ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల. శనివారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సీతక్క 'టీం సివంగి' సేవలను లాంఛనంగా ప్రారంభించారు. ఇదివరకే 'నారీశక్తి' పేరుతో మహిళా పోలీసులు(సివిల్) అన్ని విభాగాల్లో పనిచేసేలా తర్ఫీదునిచ్చిన నిర్మల్ జిల్లా.. ఇప్పుడు మరో ముందడుగు వేసిందంటూ మంత్రి అభినందించారు.

మంత్రి సీతక్క అభినందనలు

వినూత్న ఆలోచనతో ఏర్పాటైన 'టీం సివంగి' విన్యాసాలను వీక్షించిన మంత్రి సీతక్క, జిల్లా ఎస్పీ జానకి షర్మిలను అభినందించారు. నిర్మల్ జిల్లా పోలీసుల స్ఫూర్తితో 'టీం సివంగి'ని అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆకాంక్షించారు. "ఇటీవల తునికాకు సేకరణకు మామడ అడవులకు వెళ్లి, తప్పిపోయిన నలుగురు మహిళలను టీం సివంగి కాపాడింది. అడవుల్లో సాహసోపేతంగా గాలింపు చేపట్టి, వారిని రక్షించింది" అని వివరించారు. నిర్మల్ జిల్లాలో మహిళా శక్తిని ప్రపంచానికి చాటేలా చేస్తున్న కార్యక్రమాలు ఆదర్శప్రాయంగా ఉన్నాయన్నారు.

45 రోజుల ప్రత్యేక శిక్షణ

ఏఆర్ కానిస్టేబుళ్లకు సివిల్, స్పెషల్ పోలీసు సర్వీసుల మాదిరిగానే ఏడాది శిక్షణ ఉంటుంది. ముఖ్యంగా ఏఆర్ విభాగంలో పనిచేసేవారికి షార్ట్‌వెపన్‌తోపాటు.. ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, ఏకే-47 వంటి ఆయుధాల్లో ప్రత్యేక శిక్షణనిస్తారు. ఇంతటి కఠోర శిక్షణను పూర్తిచేసుకున్నాక కూడా మహిళా ఏఆర్ కానిస్టేబుళ్లను సెంట్రీ విధులు, బందోబస్తులకే వినియోగించడం.. వారిలో అసంతృప్తి నెలకొనడం గుర్తించిన జానకి షర్మిల.. కమాండో తరహా శిక్షణకు శ్రీకారం చుట్టారు. పురుషులతో సమానంగా కూంబింగ్, రెస్క్యూ ఆపరేషన్లలో వారికి 45 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. వర్టికల్ రోప్ క్లైంబింగ్, యుద్ధతంత్రాలు, పేలుడు పదార్థాలను గుర్తించి, నిర్వీర్యం చేయడం, నిఘా వంటి అంశాల్లో తర్ఫీదునిచ్చారు. ఒకవిధంగా చెప్పాలంటే.. గ్రేహౌండ్స్ స్థాయిలో మహిళా కమాండోలు ప్రత్యేక శిక్షణ పొందారు. "ఏఆర్‌లో పనిచేసే చాలా మంది మహిళా పోలీసులు రొటీన్ డ్యూటీలతో విసిగిపోయి.. ఉన్నత కొలువుల కోసం సన్నద్ధమవుతుండడాన్ని గమనించాను. కొందరు పోటీ పరీక్షలను సాధించి, ఉద్యోగం మారారు. ఇందుకు కారణాలను అన్వేషించాను. ఈ క్రమంలోనే.. పురుషులతో సమాన విధులుంటే వృత్తి పట్ల మరింత ఆసక్తి ఉంటుందని భావించాను. టీం సివంగికి శ్రీకారం చుట్టాను" అని జానకి షర్మిల 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. హైదరాబాద్‌లో క్విక్ రెస్పాన్స్ టీమ్స్(క్యూఆర్‌టీ) మాదిరిగా.. నిర్మల్ జిల్లాలో 'టీం సివంగి' పనిచేస్తుందని ఆమె వివరించారు.

ఆన్‌లైన్ గేమ్‌కు ఉసిగొల్పి..
డబ్బులు పోగొట్టాడని
స్నేహితుడిని హత్యచేసిన యువకుడు

» నిందితుడి అరెస్టు.. రంగారెడ్డి జిల్లాలో ఘటన

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ జూదంలో తాను లక్షల్లో డబ్బు కోల్పోయినందుకు స్నేహితుడే కారణం అని అతడిని నిర్దాక్షిణ్యంగా చంపాడో యువకుడు. ఈ మేరకు ఈ నెల 12న రంగారెడ్డి జిల్లా ఫరుక్‌నగర్ మండలం లింగారెడ్డిగూడ సమీపంలో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైన ఘటనకు సంబంధించి కేసును పోలీసులు ఛేదించారు. హతుడిని ఏపీలోని నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం దేవులపురం గ్రామానికి చెందిన కిలరి సాయి రాహుల్ (23)గా గుర్తించారు. సాయి రాహుల్, అదే గ్రామానికి చెందిన శంకమురి వెంకటేశ్ స్నేహితులు. ఇద్దరూ హైదరాబాద్‌లోని ఓ హాస్టల్లో ఉంటూ ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నారు. సాయిరాహుల్ నిరుడు వెంకటేశ్‌ను 'లెవన్ విన్నర్ ఆన్‌లైన్ క్యాసినో గేమ్'ను చూపించి ప్రోత్సహించాడు. అందులో డబ్బులు పెట్టిన వెంకటేశ్ దాదాపు రూ.15 లక్షలు పోగొట్టుకున్నాడు. వెంకటేశ్ వద్ద మరో రూ.3 లక్షలు ఉన్నట్లు గుర్తించిన సాయిరాహుల్ మరోసారి బెట్టింగ్ పెడితే పోయిన డబ్బులన్నీ వస్తాయని ఆశ పెట్టాడు. చెప్పినట్లే చేసిన వెంకటేశ్.. ఆ డబ్బులూ పోగొట్టుకున్నాడు. డబ్బులొస్తాయని చెబితేనే రూ.18 లక్షలు పెట్టి పోగొట్టుకున్నానని.. అందుకు సాయి రాహులే కారణం అని అతడితో వెంకటేశ్ గొడవ పెట్టుకున్నాడు. అయితే.. నిర్లక్ష్యంగా మాట్లాడిన సాయి రాహుల్.. వెంకటేశ్‌ను చంపేస్తాననీ బెదిరించాడు. దీన్ని మనసులో పెట్టుకున్న వెంకటేశ్ తన స్నేహితులకి జరిగిన విషయం చెప్పి కుత్బులాపూర్‌లో మూడు కత్తులు కొన్నాడు. ఈ నెల 12న అర్ధరాత్రి రాహుల్‌ను తన కారులో ఎక్కించుకొని ఫరూక్‌నగర్ మండలం లింగారెడ్డి గూడసమీపంలో నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లాడు. అక్కడ మద్యం తాగారు. అనంతరం వెంకటేశ్, అతడి స్నేహితులు.. సాయి రాహుల్‌ను గొంతుపై, కడుపులో విచక్షణారహితంగా పొడిచి హత్య చేసి పరారయ్యారు. షాద్‌నగర్, ఎస్‌వోటీ పోలీసులు నిందితుడు వెంకటేశ్‌ను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. వెంకటేశ్‌కు సహకరించిన అతడి స్నేహితులు ఐదుగురిని త్వరలో అరెస్టు చేస్తామని తెలిపారు.



బాలికను ఓదార్చుతూ కన్నీళ్లు తుడుచుకుంటున్న హరీశ్

బాలిక దుఃఖం చూసి
హరీశ్ కన్నీరు!

» సిద్దిపేటలో విద్యార్థుల సదస్సులో ఘటన

» కుటుంబం కష్టాలు చెబుతూ ఓ విద్యార్థిని ఆవేదన

» చిన్నారిని ఓదార్చుతూ హరీశ్ కంటతడి

» వేసవి సెలవులను సరిగా వినియోగించుకోవాలని పిల్లలకు హితవు

సిద్దిపేట/సిద్దిపేట కల్చరల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఓ విద్యార్థిని తమ కుటుంబం ఎదుర్కొంటున్న సమస్యలు చెబుతూ కన్నీళ్లు పెట్టుకోగా.. ఆ కార్యక్రమంలో పాల్గొంటున్న బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే హరీశ్‌రావు కూడా భావోద్వేగానికి గురయ్యారు. ఉబికివస్తున్న కన్నీటిని ఆపుకొన్నారు. శనివారం సిద్దిపేటలో ఈ ఘటన జరిగింది. వేసవి సెలవుల్లో పిల్లలు చేయాల్సిన పనులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి స్థానిక మెట్రోగార్డెన్‌లో 'భద్రంగా ఉండాలి.. భవిష్యత్తులో ఎదగాలి' పేరిట ఓ సదస్సును నిర్వహించారు. హరీశ్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సాత్విక అనే ఏడో తరగతి విద్యార్థిని మాట్లాడుతూ.. తనకు రెండేళ్ల వయస్సు ఉన్నప్పుడే తన తండ్రి చనిపోయాడని పేర్కొంది. తల్లి పడుతున్న కష్టాలను చెబుతూ ఏడ్వసాగింది. వేదిక మీద ఉన్న హరీశ్‌రావు.. ఆ బాలికను తన పక్కనే కూర్చోబెట్టుకొని ఓదారుస్తూ.. తానూ భావోద్వేగానికి గురయ్యారు. చిన్నారి మాట్లాడుతుంటే తన తల్లిదండ్రులు గుర్తుకొచ్చారని తెలిపారు. తల్లిదండ్రుల కష్టాలను పిల్లలు గుర్తించాలన్నారు. కాగా, ఈ సదస్సులో విద్యార్థులను ఉద్దేశించి హరీశ్ మాట్లాడుతూ.. తెలుగు మాట్లాడితే చాలదని, తెలుగులో రాయడం, చదవడం రావాలని సూచించారు. వేసవి సెలవుల్లో తెలుగు పుస్తకాలు, పత్రికలు చదవాలన్నారు. సెలవుల్లో అమ్మానాన్నలకు చెప్పకుండా ఎటువంటి సాహసాలకు పాల్పడవద్దని, ప్రాణాలు భద్రంగా కాపాడుకుంటేనే భవిష్యత్తులో ఎదుగుతారని హితవు పలికారు.

మా నాన్న క్యాన్సర్ బాధితుడే!

కిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటైన ఉచిత క్యాన్సర్ పరీక్ష, వైద్య శిబిరానికి హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్యాన్సర్ జబ్బు వ్యాధి పీడితులనే కాకుండా, వారి కుటుంబసభ్యులను కూడా కుంగదీస్తుందన్నారు. తన తండ్రి కూడా క్యాన్సర్ బాధితుడేనని, ఒక కొడుకుగా ఆ బాధ ఎలా ఉంటుందో తనకు తెలుసన్నారు. క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తిస్తే నివారించవచ్చని, మధ్యవయస్సు వచ్చిన వారందరూ తప్పనిసరిగా తరచూ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

ఎన్నికలను బహిష్కరించాలనేది నక్సలైట్లే..

» వారి వారసులే బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు

» ఎమ్మెల్సీ ఎన్నికకు దూరంగా ఉండటం సిగ్గుచేటు

» ఆ పార్టీల కార్పొరేటర్లు మజ్లిస్‌ను ఓడించాలి: సంజయ్



హైదరాబాద్ సిటీ, బర్కత్‌పుర, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): "ఎన్నికలను బహిష్కరించాలని చెప్పేదెవరు? నక్సలైట్లు మాత్రమే. ఆ నక్సలైట్ల వారసులే ఈ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు. రాష్ట్రంలో 10 ఏళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్, 15 నెలలుగా అధికారాన్ని అనుభవిస్తున్న కాంగ్రెస్. రాష్ట్ర రాజధాని నడిబొడ్డున జరిగే ఎన్నికలకు దూరంగా ఉండటం సిగ్గు చేటు" అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. శనివారం సాయంత్రం హైదరాబాద్ బర్కత్‌పురాలోని బీజేపీ సెంట్రల్ జిల్లా కార్యాలయంలో కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో బండి సంజయ్ సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఎన్నికలపై, ప్రజాస్వామ్యంపై నమ్మకమున్న ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని.. కానీ 24 మంది కార్పొరేటర్లు ఉన్న బీఆర్ఎస్ హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా దూరంగా ఉండటం హాస్యాస్పదమని బండి సంజయ్ విమర్శించారు. ఓటింగ్ దూరంగా ఉండాలంటూ బీఆర్ఎస్ కార్పొరేటర్లకు విప్ జారీ చేయనున్న విషయాన్ని మీడియా ప్రస్తావించగా.. "విప్‌లు, గిప్‌లు ఏమీ పనిచేయవు. జీహెచ్ఎంసీ పాలక మండలికి ఉన్న గడువు ఇంకా 6 నెలలే. పార్టీల విప్‌కు భయపడి మజ్లిస్‌కు ఓటేసినా, ఎన్నికలకు దూరంగా ఉన్నా వాళ్ల పని ఖతమైనట్టే.." అని పేర్కొన్నారు. ఈ ఎన్నికలో మజ్లిస్‌ను ఓడిస్తే మిమ్మల్ని అక్కున చేర్చుకుని గెలిపించే బాధ్యతను తీసుకుంటామని బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లకు బండి సంజయ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్మూ, ధైర్యముంటే తెలంగాణలో వక్ఫ్ ఆస్తులెన్ని? ఎన్ని అన్యాక్రాంతమయ్యాయి? వక్ఫ్ ఆస్తుల ద్వారా ఎంత ఆదాయం వస్తోంది? అందులో పేదలకు ఎంత ఖర్చు చేస్తున్నారనే వివరాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 48 సీట్లు గెలిచామని, ఈసారి జీహెచ్ఎంసీ మేయర్ పీఠంపై కాషాయ జెండా ఎగరవేయడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి, డాక్టర్ మనోహర్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, గౌతమ్‌రావు, రాంచంద్రరావు, లంకల దీపక్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, గుండగోని భరత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ 'స్థానిక' ఎమ్మెల్సీ ఎన్నికను బహిష్కరిస్తున్నాం

» బీఆర్ఎస్ కౌన్సిలర్లకు విప్ జారీ చేస్తాం

» ధిక్కరించిన వారిపై కఠిన చర్యలు: కేటీఆర్



హైదరాబాద్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): త్వరలో జరగబోయే హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికను బహిష్కరిస్తున్నట్టు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ప్రకటించారు. దీనిపై తమ పార్టీ కౌన్సిలర్లకు విప్ జారీ చేస్తామని.. ధిక్కరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం తెలంగాణ భవన్‌లో గ్రేటర్ హైదరాబాద్ నేతలు, కార్యకర్తలతో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. హైదరాబాద్‌వ్యాప్తంగా కాలనీలు, బస్తీల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేసి ఈ నెల 27న జరిగే ఆవిర్భావ సభకు దండులా కదిలి రావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆ సభ తెలంగాణ ప్రజల ఇంటి పండుగ అని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిచ్చి పనులతో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో అసహ్యం పెరుగుతోందని.. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తుఫానులా ఎగిరేది గులాబీ జెండానేని చెప్పారు. కాంగ్రెస్‌కు హైదరాబాద్‌లో ఒక్క అసెంబ్లీ సీటు కూడా దక్కలేదని, ఇక్కడి ప్రజల ముందు కాంగ్రెస్, బీజేపీల మాయమాటలు పనిచేయలేదని పేర్కొన్నారు. ఆ రెండు పార్టీల కంటే బీఆర్ఎస్ బలంగా ఉందన్నారు. త్వరలోనే రాష్ట్రంలో ఉప ఎన్నికలు కచ్చితంగా వస్తాయని పేర్కొన్నారు.

కేంద్ర మంత్రులతో నయాపైసా లాభం లేదు

కేంద్రంలో ఒకరు సహాయమంత్రిగా, ఇంకొకరు నిస్సహాయ మంత్రిగా బీజేపీ ఎంపీలున్నారని.. వారితో తెలంగాణకు నయా పైసా లాభం లేదని కేటీఆర్ విమర్శించారు. హెచ్‌సీయూ భూములను కబ్జా పెట్టాలనుకున్న రేవంత్ ప్రయత్నాలను అక్కడి విద్యార్థులు వీరోచితంగా ఎదుర్కొన్నారని చెప్పారు. ఆ భూముల తనఖా విషయంలో భారీ ఆర్థిక మోసం జరిగిందని, దాని వెనుక బీజేపీ ఎంపీ ఉన్నారని ఆరోపించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌లపై ఈడీ చార్జిషీట్ వేసినా.. సీఎం రేవంత్ రెడ్డి బీజేపీకి వ్యతిరేకంగా ఒక్క మాట మాట్లాడలేదేమని ప్రశ్నించారు.

బీజేపీతో బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం

» అవినీతి కేసుల నుంచి తప్పించుకునేందుకే

» టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపణ

హైదరాబాద్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): దొంగలముఠా వలే రాష్ట్రాన్ని పదేళ్లపాటు దోచుకున్న బీఆర్ఎస్ నేతలు అవినీతి కేసుల నుంచి తప్పించుకునేందుకే బీజేపీతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. తమ అక్రమాలపై కేంద్రం చర్యలు తీసుకోకుండా ఉండేందుకే మోదీకి దాసోహమయ్యారని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ బలహీనతలను ఆసరాగా తీసుకున్న బీజేపీ రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన వాటాలను, నిధులను ఇవ్వకుండా అన్యాయం చేసిందని మహేశ్‌కుమార్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. సొంత ప్రయోజనాలకే పెద్దపీట వేసిన బీఆర్ఎస్ నేతలు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడంతో తెలంగాణ అన్నిరంగాల్లోనూ వెనుకబడి పోయిందన్నారు. గడిచిన పదేళ్లలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ ప్రవేశపెట్టిన అన్నిబిల్లులకు బీఆర్ఎస్ మద్దతునిచ్చిన విషయాన్ని మరిచిపోయారా అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. మోదీ తీసుకున్న అనాలోచిత నిర్ణయాలన్నింటికీ మద్దతిచ్చిన బీఆర్ఎస్ ఇప్పుడు కాంగ్రెస్‌ను ప్రశ్నించడం హాస్యాస్పదమన్నారు. కవితను లిక్కర్ స్కాం నుంచి కాపాడడానికి బీజేపీకి ఊడిగం చేసింది నిజం కాదా? అని నిలదీశారు. బీజేపీకి కట్టు బానిసలా కేటీఆర్ పనిచేస్తున్నారని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. బీజేపీపై బీఆర్ఎస్‌కున్న ప్రేమతోనే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై రెండు పార్టీల నేతల దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. సంఖ్యాబలం లేని బీజేపీ ఎవరి అండ చూసుకుని హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని ప్రశ్నించారు. ఆ ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు కేటీఆర్ తాపత్రయపడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల స్వల్పకాలంలోనే రికార్డు స్థాయిలో పెద్దఎత్తున ఉద్యోగాల భర్తీ, రైతు, మహిళా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలుచేస్తున్నట్టు ఆయన వివరించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ, పేదలకు సన్న బియ్యం వంటి గొప్ప పనులను రేవంత్‌రెడ్డి సర్కార్ చేపట్టినా, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం కేటీఆర్ అజ్ఞానానికి నిదర్శనమని మహేష్‌కుమార్ గౌడ్ మండిపడ్డారు.



నర్సింగ్ హాస్టల్‌లో కిచెన్‌ను పరిశీలిస్తున్న మంత్రి దామోదర్

వసతిగృహాల్లో మంత్రి ఆకస్మిక తనిఖీ

» భోజనంలో నాణ్యత తగ్గితే జైలుకే: దామోదర రాజనర్సింహా

జోగిపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి జిల్లా అందోలు పట్టణంలోని నర్సింగ్, మహిళా పాలిటెక్నిక్, కేజీబీవీ కళాశాలల్లో శనివారం మంత్రి దామోదర రాజనర్సింహా ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఆయా కాలేజీల్లోని వసతి గృహాల్లో కిచెన్లను పరిశీలించి సిబ్బంది తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టళ్లలో నాణ్యమైన భోజనం అందజేయాలని, నాణ్యత తగ్గితే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని, కాంట్రాక్టర్లను హెచ్చరించారు. నిర్లక్ష్యంగా, ఇష్టం వచ్చినట్లు భోజనం వండి పెడితే చూస్తూ ఊరుకోబోనన్నారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలపై ఆరా తీశారు. కళాశాలల ఆవరణలో పరిసరాలన్నీ అపరిశుభ్రంగా ఉండడం చూసి కోపంతో ఊగిపోయారు. వారం రోజుల్లో మళ్లీ వస్తానని, అప్పటికీ తీరు మారకపోతే తన తడాఖా ఏంటో చూపిస్తానని సిబ్బందిని హెచ్చరించారు. అనంతరం నర్సింగ్ కళాశాల ఆవరణలో కొనసాగుతున్న 100 పడకల ఆస్పత్రి, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం అభివృద్ధి పనులను మంత్రి పరిశీలించారు. నెలరోజుల్లోగా నిర్మాణపనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఆ రెండు వేల మందిపై చర్యలు తీసుకుంటారా?

» వారిని విచారించకుంటే నన్ను టార్గెట్ చేసినట్లే

» పోలీసులకు సహకరించా: ఐఏఎస్ స్మితా సబర్వాల్



హైదరాబాద్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): తనకు గచ్చిబౌలి పోలీసులు నోటీసులు జారీ చేయడంపై సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ స్పందించారు. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత(బీఎన్ఎస్ఎస్) వంటి చట్టాలకు కట్టుబడిన వ్యక్తిగా గచ్చిబౌలి పోలీసులకు పూర్తి స్థాయిలో సహకరించానని, తన స్టేట్‌మెంట్‌ను కూడా ఇచ్చానని ఎక్స్ వేదికగా ఆమె తెలిపారు. అయితే.. కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కృత్రిమ మేధ(ఏఐ) ఫొటోను రెండు వేల మంది రీపోస్టు చేశారని, వారందరిపై ఇలాంటి చర్యలే తీసుకుంటారా అని ప్రశ్నించారు. ఒకవేళ వారందరినీ విచారించకుంటే.. తనను టార్గెట్ చేసినట్లవుతుందని, సహజ న్యాయ సూత్రాలు, సమానత్వ విలువలను పాటించనట్లవుతుందని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలిలోని భూమిలో రాక్ దగ్గర గిబ్లీ ఇమేజ్‌తో జింకలు, నెమళ్లు ఉన్న ఏఐ ఫొటోను స్మితా సబర్వాల్ రీట్వీట్ చేయడంతో పోలీసులు ఆమెకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే.. స్మితా సబర్వాల్ ట్వీట్‌పై ముఖ్యమంత్రి కార్యాలయ సీపీఆర్‌వో అయోధ్యరెడ్డి స్పందించారు. ఐఏఎస్ అధికారిణి(స్మితా సబర్వాల్) దృష్టికోణంలో మార్పు ఎందుకొచ్చిందని, అధికార మార్పిడి జరిగితే అభిప్రాయాలు మారొచ్చా అని ప్రశ్నించారు. అప్పుడు ఎలాంటి అనుమతులు లేకుండా అడవులను నరికేయించి, వన్యప్రాణులను తరిమిన(సీఎంవోలో ఇరిగేషన్ బాధ్యతలు నిర్వహించిన) వీరే.. ఇప్పుడు తప్పు పట్టడంలో మర్మం ఏమిటని అని అన్నారు.

పేరు రావాలన్నా.. పోవాలన్నా మీదే బాధ్యత

» పోలీసు ఇన్‌స్పెక్టర్లకు డీజీపీ దిశానిర్దేశం

హైదరాబాద్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పోలీసు శాఖకు మంచి పేరు రావాలన్నా.. ఉన్న పేరు పోవాలన్నా.. ఠాణాల స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో/ఇన్‌స్పెక్టర్)ల పనితీరే కీలకమని డీజీపీ జితేందర్ అభిప్రాయపడ్డారు. గడిచిన కొన్ని రోజులుగా విడతల వారీగా ఎస్‌హెచ్‌వోలతో భేటీ అవుతున్న డీజీపీ..60 మంది ఇన్‌స్పెక్టర్లతో సమావేశమై, వారికి దిశానిర్దేశం చేశారు. 'ఇండియా జస్టిస్-2025' నివేదికలో పోలీసింగ్ విభాగంలో తెలంగాణ పోలీసులు తొలిస్థానంలో ఉన్నారని, ఈ ఘనత వెనక సమష్టి కృషి ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ గౌరవాన్ని కాపాడుకోవాలంటే.. పని తీరు మరింత మెరుగుపడాలని సూచించారు. సమావేశంలో అదనపు డీజీపీ(శాంతిభద్రతలు) మహేశ్ భగవత్, సీనియర్ ఐపీఎస్‌లు పాల్గొన్నారు.

'గోదావరి'పై భేటీ వాయిదా వేయండి

» సీడబ్ల్యూసీకి తెలంగాణ ఈఎన్‌సీ లేఖ

హైదరాబాద్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): గోదావరిలో నీటి లభ్యతపై ఏపీ లేవనెత్తిన అంశాలపై చర్చించేందుకు ఈనెల 21న ఢిల్లీలో నిర్వహించతలపెట్టిన సమావేశాన్ని వాయిదా వేయాలని తెలంగాణ కోరింది. ఈ మేరకు సీడబ్ల్యూసీ చైర్మన్ ముకేశ్‌కుమార్‌సిన్హాకు తెలంగాణ ఈఎన్‌సీ (జనరల్) జి.అనిల్‌కుమార్ శనివారం లేఖ రాశారు. 24వ తేదీ తర్వాత ఎప్పుడు నిర్వహించినా.. తమకు సమ్మతమేనని తెలిపారు. గోదావరిలో నీటి లభ్యత తేలే దాకా తెలంగాణ సమర్పించిన ప్రాజెక్టుల డీపీఆర్‌లకు అనుమతి ఇవ్వరాదంటూ అటు సీడబ్ల్యూసీకి, ఇటు గోదావరి బోర్డుకు ఏపీ పలుమార్లు లేఖలు రాసింది. ప్రాణహిత, ఇంద్రావతి, లోయర్ గోదావరిలో నీటి లభ్యత లెక్కలు శాస్త్రీయంగా లేవని, మళ్లీ అధ్యయనం జరగాలని వాదించింది. ఈ అంశంపై చర్చించడానికి ఈనెల 21వ తేదీన(సోమవారం) మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం నిర్వహించాలని సీడబ్ల్యూసీ నిర్ణయించింది. అయితే, ఈనెల 24న సీతారామ ఎత్తిపోతల పథకం/సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీముఖర్జీ నేతృత్వంలో టెక్నికల్ అడ్వైజరీ కమిటీ(టీఏసీ) సమావేశం ఉన్నందున...సోమవారం నిర్వహించ తలపెట్టిన సమావేశం వాయిదా వేయాలని తెలంగాణ కోరింది.

అగ్ని ప్రమాదాల నియంత్రణ అందరి బాధ్యత

హోం శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రవిగుప్తా

అగ్ని ప్రమాదాల నియంత్రణ అందరి బాధ్యత అని హోం శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రవిగుప్తా పేర్కొన్నారు. అగ్నిమాపక శాఖ వారోత్సవాల్లో భాగంగా ఆ శాఖ ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రదర్శన ఏర్పాటు చేసింది. ఈ ప్రదర్శనను అగ్నిమాపక శాఖ డీజీ వై. నాగిరెడ్డితో కలిసి రవిగుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రమాదాల సమయంలో ఏ ఒక్కర్ని కాపాడినా.. మొత్తం కుటుంబాన్ని కాపాడినట్లే అవుతుందని చెప్పారు. అనుకోని ప్రమాదం జరిగినప్పుడు ఆందోళనకు గురికాకుండా ఎలా ఎదుర్కోవాలనేది అవగాహన కలిగి ఉంటే వాటి నుంచి తప్పించుకోవచ్చని రవిగుప్తా వివరించారు. అగ్నిమాపక శాఖ ఏర్పాటు చేసిన ప్రదర్శన సామాన్య ప్రజలకు, మరీ ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా డీజీ నాగిరెడ్డి మాట్లాడుతూ.. వేసవి కాలంలో అగ్నిప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ సమయంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ అగ్నిమాపక శాఖ వద్ద అత్యాధునిక పరికరాలు ఉన్నాయని, ఎలాంటి విపత్కర పరిస్థితుల్లోనైనా బాధితుల్ని సురక్షితంగా బయటకు తీసుకురాగలమని చెప్పారు.

ఏపీలో 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ

» నేడు నోటిఫికేషన్ జారీ

అమరావతి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎన్నికల హామీని నిలబెట్టుకుంటూ 16,347 పోస్టులతో మెగా డీఎస్సీకి షెడ్యూల్ విడుదల చేసింది. ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి పాఠశాల విద్యాశాఖ 20న నోటిఫికేషన్ జారీ చేయనుంది. మూడు నెలల్లో డీఎస్సీ ప్రక్రియను పూర్తిచేసేలా షెడ్యూలు రూపొందించింది. సీఎం చంద్రబాబు పుట్టినరోజు నాడే ఈ మేరకు ప్రకటన వెలువడనుండటం విశేషం. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపల్ పాఠశాలల్లో 13,192 పోస్టులు భర్తీ చేయనున్నట్లు పాఠశాల విద్యాశాఖ పేర్కొంది. ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్‌తో పాటు 52 ప్రిన్సిపాల్, 273 పీజీటీ, 1718 టీజీటీ పోస్టులను రాష్ట్ర, జోన్ స్థాయి కోటాలో భర్తీ చేయనుంది. జూన్ 6న ప్రారంభమయ్యే పరీక్షలు జూలై 6 వరకు కొనసాగుతాయి.

గత ప్రభుత్వంలో పేదల నోట్లో మన్ను

» సన్న బియ్యంతో కడుపు నింపుతున్న కాంగ్రెస్

» వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): గత ప్రభుత్వ హయాంలో పేదల నోట్లో మట్టి కొట్టారని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి, పేదల నోట్లో మన్ను కొట్టి, నోట్ల కట్టలతో బియ్యం మాఫియా లాభపడిందని మండిపడ్డారు. ఈ పరిస్థితిని గుర్తించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సన్న బియ్యం పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం బూడిదెంపాడులో సన్న బియ్యం లబ్ధిదారుడు గుడిబండ్ల రాజారావు ఇంట్లో ఖమ్మం ఇన్‌చార్జ్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ, సీపీ సునీల్‌దత్‌తో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భోజనం చేశారు. ఈ సందర్భంగా రాజారావుతో మాట్లాడి కుటుంబ పరిస్థితులను తెలుసుకున్నారు. తమకు ఇల్లు కూడా లేదని రాజారావు చెప్పడంతో.. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నట్టు తుమ్మల ప్రకటించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే ఉద్దేశంతో రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ ఇచ్చి మరీ సన్న ధాన్యం సాగును ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. గతంలో సన్న రకాల సాగు 20 శాతం ఉండగా రైతులకు బోనస్ ఇవ్వడం వల్ల వానాకాలంలో 60 శాతం, యాసంగిలో 80 శాతం సన్న ధాన్యం సాగయిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజారావు దంపతులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతన వస్త్రాలను అందించారు.



బూడిదెంపాడులో సన్నబియ్యం లబ్ధిదారు రాజారావు ఇంట్లో భోజనం చేస్తున్న మంత్రి తుమ్మల, ఖమ్మం ఇన్‌చార్జ్ కలెక్టర్ శ్రీజ

తెలంగాణ యువతకు ..

జపాన్‌లో ఉద్యోగావకాశాలు

(మొదటిపేజీ తరువాయి)

కుదుర్చుకుంది. తెలంగాణలో నైపుణ్యం ఉన్న నిపుణులకు జపాన్‌లోని అధిక డిమాండ్ ఉన్న రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ రైజింగ్ బృందం.. ఆ రెండు సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపి ఈ ఒప్పందాలు చేసుకుంది. కాగా, టెర్న్ గ్రూప్.. టోక్యోలో ప్రాంతీయ కార్యాలయంతో పాటు సాఫ్ట్‌వేర్, ఇంజినీరింగ్, నైపుణ్య మానవ వనరుల (స్కిల్డ్ వర్కర్) రంగాల్లో అంతర్జాతీయ నియామకాలు చేపడుతుంది. రాజ్ గ్రూప్.. జపాన్‌లో పేరొందిన నర్సింగ్ కేర్ సంస్థ త్సుకయి కార్పొరేషన్ లిమిటెడ్ భాగస్వామ్యంతో గతంలో టామ్‌కామ్‌తో కలిసి పనిచేసింది. కొత్త ఒప్పందంతో హెల్త్‌కేర్ రంగంతోపాటు ఇతర రంగాల్లోనూ తన సహకారాన్ని విస్తరించనుంది. ఈ రెండు సంస్థలు రాబోయే ఒకటి రెండేళ్లలో సుమారు 500 ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నాయి. హెల్త్‌కేర్, నర్సింగ్ రంగంలో 200 ఉద్యోగాలు, ఇంజినీరింగ్ విభాగం (ఆటోమోటివ్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ)లో 100, హాస్పిటాలిటీ రంగంలో 100, నిర్మాణ రంగం(సివిల్ ఇంజినీరింగ్, భవన నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సామగ్రి నిర్వహణ, ఇతర నిర్వహణ)లో 100 ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. యువతకు నైపుణ్యాల శిక్షణతో పాటు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యాలకు ఈ ఒప్పందాలు అద్దం పట్టాయని ముఖ్యమంత్రి కార్యాలయం శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.



జపాన్ కంపెనీ ప్రతినిధితో సీఎం రేవంత్ కరచాలనం

తెలంగాణ అభివృద్ధికి సహకరించండి..

"తెలంగాణ అభివృద్ధిలో మీ అందరి సహకారం అవసరం. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం ఏమిటో మీకు తెలుసు. మీ ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జపాన్‌లో ఉన్న తెలంగాణ వాసులకు పిలుపునిచ్చారు. శనివారం జపాన్ తెలుగు సమాఖ్య నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో పరిశ్రమలు పెరగాలి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్), రేడియల్ రోడ్లు తెలంగాణ పురోగతికి అత్యంత కీలకమైన అంశాలని అన్నారు. రాష్ట్రంలో ఐటీ, ఫార్మా రంగంలో ప్రగతి సాధించామని, డ్రై పోర్టును కూడా ఏర్పాటు చేసుకోబోతున్నామని తెలిపారు. టోక్యోలో అభివృద్ధి చేసిన రివర్ ఫ్రంట్‌ను పరిశీలించానని, తెలంగాణ ప్రభుత్వం కూడా మూసీ నదిని ప్రక్షాళన చేయాలని నిర్ణయించిందని, కానీ.. అందుకు కొంత మంది అడ్డుపడుతున్నారని అన్నారు. ఢిల్లీలో కాలుష్యంతో అన్ని సంస్థలకు సెలవులు ఇస్తున్న పరిస్థితి నెలకొందని, దాని నుంచి మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం లేదా? అని ప్రశ్నించారు. అందుకే హైదరాబాద్‌లో ఉన్న మూసీ నదిని ప్రక్షాళన చేయాలంటున్నానని చెప్పారు. కాగా "ఏ దేశమేగినా.. ఎందు కాలిడినా.. మన వాళ్ల అస్తిత్వం, మన ప్రాంత సంస్కృతి స్వాగతం పలుకుతోంది. జపాన్ తెలుగు సమాఖ్య నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యాను" అంటూ సీఎం రేవంత్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు.



సీఎం రేవంత్‌ను సత్కరిస్తున్న జపాన్ తెలుగు సమాఖ్య ప్రతినిధులు

నాగార్జునసాగర్, ఎస్సారెస్పీలనూ పరిశీలించండి

ఎన్‌డీఎస్ఏను కోరిన తెలంగాణ అధికారులు

హైదరాబాద్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ)లను కూడా పరిశీలించి, డ్యామ్‌ల భద్రతపై తగిన సూచనలు చేయాలని జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్‌డీఎస్ఏ)ను తెలంగాణ ఉన్నతాధికారులు కోరారు. ఈ మేరకు ఎన్‌డీఎస్ఏ చైర్మన్ అనిల్ జైన్‌కు తెలంగాణ ఈఎన్‌సీ, స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (ఎస్‌డీఎస్‌వో) చైర్మన్ జి.అనిల్‌కుమార్ లేఖ రాశారు. ఆయా ప్రాజెక్టుల సందర్శనకు రోడ్డుమార్గంలో ఇబ్బందులు ఉంటే.. హెలికాప్టర్‌ను సమకూరుస్తామని పేర్కొన్నారు. ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు ప్రధానంగా శ్రీశైలం డ్యామ్ భద్రతపై చర్చించడానికి వీలుగా ఎన్‌డీఎస్ఏ చైర్మన్ తెలుగు రాష్ట్రాల్లో పర్యటించనున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో శ్రీశైలంతో పాటు సాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులనూ పరిశీలించాలని తెలంగాణ కోరింది. తెలుగు రాష్ట్రాల ఉమ్మడి ప్రాజెక్టు శ్రీశైలంతో పాటు నాగార్జునసాగర్‌ను జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ(ఎన్‌డీఎస్ఏ) నిపుణుల కమిటీ 2024 ఫిబ్రవరిలో పరిశీలించింది. సాగర్‌పై పలు సూచనలు చేసింది. అయితే సాగర్ కన్నా శ్రీశైలం ప్రాజెక్టు ప్రమాదంలో ఉందని నిపుణుల కమిటీ తేల్చింది. దాంతో వచ్చే వానాకాలంలోపే శ్రీశైలం ప్రాజెక్టుకు మరమ్మతులు చేయాలని ఇదివరకే ఎన్‌డీఎస్ఏ.. కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ), ఏపీకి సూచించింది. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి నిపుణుల కమిటీ పలు సూచనలు చేసింది.

సాగర్‌పై నిపుణుల కమిటీ సిఫారసులు ఇవీ.

- గేట్లను ఎత్తడానికి వీలుగా ఉన్న కౌంటర్ వెయిట్‌ల వద్ద పిల్లర్లలో కొన్ని పగుళ్లు ఉన్నాయి. అన్ని పిల్లర్లను సమగ్రంగా పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలి.
- గేట్లు తెరిచిన తర్వాత స్పిల్‌వేలో అసాధారణ రంధ్రాలు గుర్తించాం. ఆ రంధ్రాలను కాంక్రీట్‌తో నింపాలి.
- స్పిల్‌వే దిగువ భాగంలో రాళ్లు బయటికి తేలి కనిపిస్తున్నాయి. ప్రాజెక్టులో నీటినిల్వలు లేని సమయంలో ఆ రాళ్లను సరిచేసి, మరమ్మతులు చేయాలి. వానాకాలం లోపు ఈ పనులన్నీ పూర్తిచేయాలి.
- గ్యాలరీ(కట్ట కడుపు భాగం)లో సీపేజీలను ప్రత్యేకంగా అంచనా వేయాలి. పునాది నుంచి వస్తున్న సీపేజీల్లో ఏయే అంశాలున్నాయనేది తేల్చాలి.

యాసంగిలో 127.50లక్షల టన్నుల ధాన్యం దిగుబడి!

» రాష్ట్ర ప్రభుత్వం అంచనా.. 70.13లక్షల టన్నులు కొనాలని లక్ష్యం

» 8,329 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు!

» మొదలైన ధాన్యం కొనుగోళ్లు.. కలెక్టర్లతో మంత్రి ఉత్తమ్ సమీక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఈ యాసంగిలో దాదాపు 127.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు. ఇందులో 70.13లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. యాసంగిలో 57లక్షల ఎకరాల్లో రైతులు వరిపంట వేశారని తెలిపారు. ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడించారు.



శనివారం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్‌లోని పౌరసరఫరాల శాఖ కేంద్ర కార్యాలయం నుంచి శాఖ ముఖ్య కార్యదర్శి చౌహాన్‌తో కలిసి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఆదిలాబాద్ నుంచి మంత్రి సీతక్క కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 8,329 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని నిర్ణయించినట్లు, ఇందులో ఇప్పటికే 7,337 కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 8.51 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిందని చెప్పారు. ఇందులో 5.77 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, ఇందులో సన్నరకం 3.79 లక్షల టన్నులు, దొడ్డు రకం 1.98 లక్షల టన్నులు ఉందన్నారు. సన్నధాన్యం రైతులకు బోనస్ రూ.500(క్వింటాల్‌కు) ఎప్పటికప్పుడు వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని ఉత్తమ్ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గోదాముల్లో 25లక్షల టన్నుల ధాన్యాన్ని నిల్వ చేసేందుకు అవకాశం ఉందని, మిగిలిన ధాన్యం నిల్వ కోసం వ్యవసాయ మార్కెట్ కమిటీ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ, ప్రైవేట్ గోదాముల్లో ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. సన్నాలకు రూ.500 రూపాయల బోనస్ ఇస్తుండటంతో సరిహద్దు రాష్ట్రాల నుంచి ధాన్యం అక్రమంగా వచ్చే అవకాశాలున్నాయని, ఈ నేపథ్యంలో సరిహద్దుల్లో చెక్‌పోస్టుల దగ్గర సీసీటీవీ కెమెరాలతో గట్టి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామని ఉత్తమ్ చెప్పారు. ఇదిలా ఉండగా, ప్రభుత్వం అమలుచేస్తున్న సన్న బియ్యం పంపిణీలో 25% నూకలు ఉండటం భారత ఆహార సంస్థ(ఎఫ్‌సీఐ) నిబంధనల్లో భాగమేనని ఉత్తమ్ స్పష్టం చేశారు. ఫిలిప్పీన్స్‌తో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం లక్ష టన్నుల ధాన్యం ఎగుమతి చేయాల్సి ఉండగా, మొదటి దశలో 12,500 టన్నులు పంపించామని చెప్పారు. ఈ సంవత్సరం తెలంగాణలో వానాకాలం, యాసంగి.. రెండు సీజన్లలో కలిపి 281 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తోందని, ఇదొక రికార్డు అని ఉత్తమ్ తెలిపారు.

ధరణి పేరుతో కోట్లు కొల్లగొట్టారు

» నాలుగు గోడల మధ్య చట్టం చేశారు

» బీఆర్ఎస్ హయాంలో అంతా అవినీతే

» 'భూ భారతి'తో భూ సమస్యలకు పరిష్కారం: మంత్రి పొంగులేటి

గద్వాల/నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): "నలుగురు వ్యక్తులు నాలుగు గోడల మధ్య వారి కుటుంబం కోసం తయారు చేసిన చట్టం ధరణి. ఇది ప్రజలు, రైతులను అధఃపాతాళానికి తొక్కింది. ధరణి పేరుతో కోట్లు కొల్లగొట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అంతా అవినీతే. అలాంటి అక్రమాలకు తావు లేకుండా మేము భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం" అని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం జోగుళాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రం, నాగర్‌కర్నూల్ జిల్లా గగ్గలపల్లిలలో జరిగిన భూభారతి అవగాహన సదస్సులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటే పేదవాడి ప్రభుత్వమని, అభివృద్ధి సంక్షేమంలో ముందుంటుందని చెప్పారు. భూ సమస్యలకు భూభారతి తప్పక పరిష్కారం చూపిస్తుందని తెలిపారు. ప్రతీ మనిషికి ఆధార్ కార్డు ఎలా ఉన్నదో భవిష్యత్‌లో భూమికి కూడా భూదార్ కార్డును ఇస్తామన్నారు. ధరణి చట్టంలోని లోపాల వల్ల 9,26,000 సాదాబైనామా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, అందులోని అర్హులైన వారికి పరిష్కారం చూపిస్తామని చెప్పారు. గులాబీ చొక్కా వేసుకున్న వారికి లేని భూమిని సృష్టించి రైతు బంధు పేరిట ప్రజాధనాన్ని కొల్లగొట్టారని ఆరోపించారు. నాడు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 18 లక్షల ఎకరాల భూమిని పార్ట్ బీ లో పెట్టారని, బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. ఆ భూములను కబ్జా చేయాలనేది వారి వ్యూహమని అన్నారు.



నాగర్‌కర్నూల్ జిల్లా గగ్గలపల్లిలో జరిగిన భూభారతి అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి; చిత్రంలో మంత్రి జూపల్లి, ఎంపీ మల్లు రవి తదితరులు

పొంగులేటికి త్రుటిలో తప్పిన ప్రమాదం

భూభారతి అవగాహన సదస్సులో పాల్గొనడానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మధ్యాహ్నం 12:28 గంటలకు నాగర్‌కర్నూల్ చేరుకున్నారు. ఆయన వచ్చిన హెలికాప్టర్ గాలిలో చక్కర్లు కొడుతున్న క్రమంలో పోలీస్ సిబ్బంది ల్యాండింగ్ సిగ్నల్ ఇచ్చేందుకు ఎప్పటిలాగే ఫైర్‌బాల్స్‌ను వినియోగించారు. అయితే వాటి రవ్వలు నేలమీద పడటం అక్కడ ఎండుగడ్డి ఉండటంతో మంటలు వ్యాపించాయి. హెలికాప్టర్ సురక్షితంగా ల్యాండింగ్ అవుతుందా లేదా అనే ఆందోళన నెలకొంది. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన పరుగెత్తి మంటలను ఆర్పేశారు. 12:29 గ టలకు హెలికాప్టర్ సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. మంటలను అదుపులోకి తెచ్చేందుకు దాదాపు అర్ధగంట సమయం పట్టింది.

వక్ఫ్ సవరణ చట్టంపై పోరాటం

» అంబేద్కర్ కాలి ధూళికి కూడా మోదీ సమానం కాదు

» మజ్లిస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ

హైదరాబాద్, ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): వక్ఫ్ సవరణ నల్ల చట్టాన్ని ఉపసంహరించే వరకు కేంద్రంపై తమ పోరాటం కొనసాగుతుందని మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ స్పష్టం చేశారు. ముస్లిం మైనారిటీలకు చెందాల్సిన ఆస్తులను కాజేసేందుకే మోదీ రాజ్యాంగ వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు. హిందూ, సిక్కు వర్గాలను కూడా సమన్వయం చేసుకుంటూ దేశ వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఆలిండియా ముస్లిం పర్సనల్‌లా బోర్డు ఆధ్వర్యంలో దారుల్‌సలాం మైదానంలో నిర్వహించిన నిరసన సభలో ఒవైసీ ప్రసంగించారు. రాజ్యాంగాన్ని రూపొందించే సమయంలో అంబేద్కర్ మత పరమైన విధానాలు, సంప్రదాయాలను గౌరవించాలని స్పష్టం చేశారని గుర్తు చేశారు. అయితే తానే గొప్ప మేధావినని భావిస్తూ వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చిన మోదీ... అంబేద్కర్ కాలి ధూళితో కూడా సమానం కాదని ఒవైసీ వ్యాఖ్యానించారు.





దారుల్‌సలాం మైదానంలో నిర్వహించిన నిరసన సభకు హాజరైన జనం, ప్రసంగిస్తున్న ఒవైసీ

11 ఏళ్లుగా అణచివేత

ప్రధానిగా మోదీ పదకొండేళ్లుగా దేశంలో ముస్లింలను అణిచివేయడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని ఒవైసీ ఆరోపించారు. వక్ఫ్ సవరణ చట్టంతో పాటు ఇతర నల్ల చట్టాల వల్ల దేశం బలహీనంగా మారుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. త్రిపుల్ తలాఖ్, సీఏఏ నల్లచట్టాలను తీసుకువచ్చి ముస్లింలను అణిచివేస్తున్నారని ఆరోపించారు. దావూద్ బోహ్రా వర్గం గతంలోనే వక్ఫ్ బిల్లు నుంచి తమను మినహాయించాలని కోరినట్టు తెలిపారు. అయితే వక్ఫ్ సవరణ చట్టంపై దావూద్ బోహ్రా వర్గం సంతృప్తిగా ఉన్నట్టు మోదీ ఫొటోలకు ఫోజులిస్తున్నారని ఎద్దేవా చేశారు. వక్ఫ్ సవరణ చట్టం తర్వాత యూనిఫాం సివిల్‌కోడ్ తీసుకురావడానికి మోదీ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కోర్టులపై తమకు విశ్వాసం ఉందని, తప్పకుండా గెలుస్తామని అన్నారు.

కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికే

ముస్లింల ఆస్తులను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికే ఇలాంటి నల్లచట్టాలను తీసుకువస్తున్నారని ఒవైసీ ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లుతో మసీదులు, ఆస్తులను కాజేయడానికి ప్రయత్నిస్తున్నారని, ఇప్పటికే ఉత్తరప్రదేశ్‌లో 500కు పైగా వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వ పరం చేశారని చెప్పారు. నల్లచట్టాలను ఉపసంహరించే వరకు ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. ఆలిండియా ముస్లిం పర్సనల్‌లా బోర్డు అధ్యక్షుడు మౌలానా ఖాలిద్ సైఫుల్లా రెహ్మానీ అధ్యక్షతన జరిగిన సభలో డీఎంకే ఎంపీ మహ్మద్ అబ్దుల్లా, మాజీ ఎమ్మెల్యే మహ్మద్ హఫీజ్‌ఖాన్, బీఆర్ఎస్ నేత మహమూద్ అలీ, నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు

నారాయణ విద్యార్థుల జయకేతనం

» జేఈఈ మెయిన్‌లో 10లోపు 2 ర్యాంకులు

హైదరాబాద్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్ ఫలితాల్లో టాప్ ర్యాంకులతో తమ విద్యార్థులు సత్తా చాటారని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ పి.సింధూర నారాయణ పి.శరణి నారాయణ తెలిపారు. ఆలిండియా ఓపెన్ క్యాటగిరీలో బణిబ్రత మాజీ 1వ ర్యాంకు, టి.శివేన్ వికాస్ 9వ ర్యాంకు, సౌరవ్ 12వ ర్యాంకు, అర్చిస్మాన్ నంది 13, సన్నధ్య షరాఫ్ 19, ఆయుష్ సింఘాల్ 20వ ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. ఆలిండియా ఓపెన్ క్యాటగిరీలో తమ విద్యార్థులు 100లోపు 25 టాప్ ర్యాంకులు, వెయ్యిలోపు 165 ర్యాంకులు సాధించారని వెల్లడించారు. గత ఆరేళ్లలో ఓపెన్ క్యాటగిరిలో మూడుసార్లు ఆలిండియా ఫస్ట్ ర్యాంకులు సాధించామని వివరించారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను వారు ప్రత్యేకంగా అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మశ్రీ

శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం

» జేఈఈ మెయిన్‌లో 10లోపు 4 ర్యాంకులు

హైదరాబాద్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్ ఫలితాల్లో ఓపెన్ క్యాటగిరీలో తమ విద్యార్థి వంగాల అజయ్ రెడ్డి ఫస్ట్ ర్యాంకు సాధించి చరిత్ర సృష్టించాడని శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మశ్రీ శనివారం తెలిపారు. ఆలిండియా ఓపెన్ క్యాటగిరిలో దేవదత్త మాజీ మొదటి ర్యాంకు, తోష్నివాల్ శివేన్ 9వ ర్యాంకు, సక్షం జిందాల్ 10వ ర్యాంకు సాధించారని పేర్కొన్నారు. ఓపెన్ క్యాటగిరీలో 10లోపు 4, వంద లోపు 27, వెయ్యి లోపు 150కి పైగా ర్యాంకులు సాధించడం ద్వారా తమ విద్యార్థులు రికార్డు బద్దలు కొట్టారని వివరించారు. తెలుగు రాష్ట్రాల నుంచి గత మూడేళ్లుగా 300కి 300 మార్కులు సాధిస్తూ తమ విద్యార్థులు హ్యాట్రిక్ సాధించారన్నారు. ఒకే సంవత్సరం మూడు జాతీయస్థాయి పరీక్షల్లోనూ తమ విద్యార్థులు టాపర్లుగా నిలిచారని డైరెక్టర్ సుష్మశ్రీ హర్షం వ్యక్తం చేశారు.



నాగసిద్ధార్థ



పాటిల్ సాక్షి



ఎం.అరుణ్



రవి చంద్రారెడ్డి

ఎస్ఆర్ విద్యార్థులకు అత్యుత్తమ ర్యాంకులు



బాదావత్ సురేష్



యాదా భరణి శంకర్

హనుమకొండ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్ ఫలితాల్లో ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఓపెన్, ఇతర కేటగిరీలు కలిపి జాతీయ స్థాయిలో ఎస్ఆర్ విద్యా సంస్థలకు చెందిన వి.నాగ సిద్ధార్థ 5వ ర్యాంకు, పాటిల్ సాక్షి 48వ ర్యాంకు, ఎం.అరుణ్ 60వ ర్యాంకు, వై.భరణి శంకర్ 88వ ర్యాంకు, బి.సురేష్ 98వ ర్యాంకుతో సత్తా చాటారు. వీరితో పాటు దాసరి ఫణీంద్ర 116, మోదెల వెంకట కౌషిక్ 141, ఈర్ల బిందుశ్రీ 142, గుట్ట దిలీప్ రెడ్డి 190, భూక్య వినోద్ 246, సీహెచ్ శణ్ముఖ సాయి 274, బి.ధనశణ్ముఖ శ్రీ 410, కాగితపు దీపక్ 491, పుత్తూరు ఉజ్వల్ 509 ర్యాంకులు సాధించారని ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎ.వరదారెడ్డి తెలిపారు. విద్యార్థుల విజయాల పట్ల ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.



విద్యార్థులను అభినందిస్తున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్‌రెడ్డి

అల్ఫోర్స్‌కు ర్యాంకుల పంట

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్ ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ కేటగిరీల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించారని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి తెలిపారు. కరీంనగర్‌లోని అల్ఫోర్స్ కళాశాలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను శనివారం ఆయన అభినందించారు. వివిధ కేటగిరీల్లో తమ విద్యాసంస్థలకు చెందిన ఎస్.శరణ్య 49, పి శ్రీహర్ష 244 ర్యాంకు, ఎన్.అనిరుధ్‌సాయి 272, డి.విశాల్ 329, జె.వామిక 350, టి.ప్రణతి 456, ఇ.అంకిత్‌సాయి 574, బి.ఆదిత్య 630, టి.శివాత్మిక 646, వి.హృషికేష్ 703, మహ్మద్ అబ్దుల్ 968తోపాటు పవార్ జస్పాల్, ఆర్ సుమిత్‌కుమార్, డి కార్తీక్‌రెడ్డి, మహ్మద్ గుల్షన్, బి.విష్ణు అత్యుత్తమ ర్యాంకులు సాధించారన్నారు. రానున్న అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత సాధించిన విద్యార్థులకు అత్యుత్తమ అధ్యాపక బృందంతో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు.



ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న భాష్యం రామకృష్ణ

సత్తాచాటిన భాష్యం విద్యార్థులు

» 100 పర్సంటైల్ విద్యార్థిని సాయిమనోజ్ఞ

గుంటూరు(విద్య), ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్ ఫలితాల్లో తమ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. విద్యార్థిని జి.సాయిమనోజ్ఞ 100 పర్సంటైల్ సాధించి చరిత్ర సృష్టించిందన్నారు. ఫిమేల్ కేటగిరీలో ఆలిండియా టాపర్‌గా నిలవడంతోపాటు ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 18వ ర్యాంకు సాధించిందన్నారు. వివిధ కేటగిరీల్లో కె.సాయి షణ్ముఖ రెడ్డి 2, డి.సుభాష్ 8, పి.లక్ష్మీనారాయణ 11, కె.యశ్వంత్ ఆలిండియా 13, కె.పార్థసారథి 20, డి. జశ్వంత్ బాలాజీ 22, సీహెచ్.దివ్యశ్రీ ఆలిండియా 31, ఎన్.ఆకాష్ 32, షేక్ అబ్దుల్ రహీమ్ 40, ఎస్.వెంకటసాయి చక్రి 48, కె.ఎస్.సాయిరెడ్డి 52, జి.రాధాశ్యామ్ 52, టి.విక్రమ్ లెవి 57, సిహెచ్.మణికంఠ 64, కె.సాహిత్ 71 ర్యాంకులు సాధించారని తెలిపారు. 200లోపు 28 ర్యాంకులు, 500లోపు 60 ర్యాంకులు, 1000లోపు 82 ర్యాంకులు కైవసం చేసుకున్నామని తెలిపారు.

జేఈఈ టాపర్లలో

మనోళ్లు నలుగురు

(మొదటిపేజీ తరువాయి)

చేరింది. వంద పర్సంటైల్ సాధించిన తెలంగాణ విద్యార్థుల్లో హర్ష్ ఎ.గుప్తా, వంగాల అజయ్‌రెడ్డి, బానిబ్రతా మాజీ ఉన్నారు. హైదరాబాద్‌కు చెందిన బానిబ్రతా మాజీ.. సెషన్-1లోనూ 100 పర్సంటైల్ సాధించారు. కాగా, హైదరాబాద్ విద్యార్థి వంగాల అజయ్‌రెడ్డి ఈడబ్ల్యూఎస్ విభాగంలో టాపర్‌గా నిలిచాడు. మొదటి విడతలో వంద పర్సంటైల్ సాధించిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాయిమనోజ్ఞ గుత్తికొండ రెండో విడతలోనూ అదే స్థాయిలో సత్తా చాటింది. మొత్తంగా వంద పర్సంటైల్ సాధించిన 24 మందిలో ఏడుగురితో రాజస్థాన్ రాష్ట్రంమొదటి స్థానంలో నిలవగా, తెలంగాణ, మహారాష్ట్ర చెరో మూడు ర్యాంకులు సాధించి రెండో స్థానంలో నిలిచాయి. ఇక.. జేఈఈ మొదటి, రెండోవిడతలో వచ్చిన పర్సంటైల్ ఆధారంగా జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష అర్హతకు కటాఫ్ మార్కులను ఎన్టీఏ ప్రకటించింది. అడ్వాన్స్‌డ్‌కు మొత్తం 2,50,236 మంది అర్హత సాధించినట్లు పేర్కొంది. అన్‌రిజర్వ్‌డ్ క్యాటగిరీలో 100 నుంచి 93.10 పర్సంటైల్ సాధించిన 97,321 విద్యార్థులను అర్హులుగా ప్రకటించింది. అలాగే ఓబీసీలో 93.09 నుంచి 79.43 పర్సంటైల్ సాధించిన 67,614 మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు తెలిపింది. ఎస్సీ విభాగంలో 93.09 నుంచి 61.15 పర్సంటైల్ సాధించిన 37,519 మంది విద్యార్థులు అర్హులుగా పేర్కొంది. ఈడబ్ల్యూఎస్‌లో 93.09 నుంచి 80.38 పర్సంటైల్ సాధించిన 25,009 మంది, ఎస్టీలో 93.09 నుంచి 47.90 సాధించిన 18,823 మంది తదుపరి పరీక్షకు అర్హత సాధించారు.

3,950 మంది వికలాంగులకు అవకాశం..

ఈసారి జేఈఈ మెయిన్ పరీక్షలకు హాజరైన వికలాంగుల్లో 91.56 శాతం మంది అడ్వాన్స్‌డ్‌కు అర్హత పొందారు. మొత్తం 4,314 మంది హాజరుకాగా.. వీరిలో 3,950 మంది జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించారు. జేఈఈ పరీక్షలో వికలాంగ విద్యార్థులకూ అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో ఈసారి కనీస కటాఫ్ స్కోర్‌ను 0.0079349కి తగ్గించామని ఎన్టీఏ తెలిపింది. కాగా, జేఈఈ రెండో విడతలో మొత్తం 133 మంది విద్యార్థుల ఫలితాలను ప్రకటించలేదు. వీరిలో 110 మంది పరీక్షలో అనైతిక పద్ధతులు పాటించినందుకు, మరో 23 మంది ఫొటోలు, బయోమెట్రిక్‌లో సమస్యలు ఉండటంతో తాత్కాలికంగా (విత్‌హెల్డ్) నిలిపివేశారు. తాము కోరిన వివరాలు నిర్దిష్ట కాలపరిమితిలో సమర్పిస్తే ఫలితాలు విడుదల చేస్తామని ఎన్టీఏ తెలిపింది.

గిరిజన ఐఐటీ స్టడీ సెంటర్ విద్యార్థుల ప్రతిభ

రాజేంద్రనగర్‌లోని తెలంగాణ గిరిజన ఐఐటీ స్టడీ సెంటర్‌కు చెందిన 41 మంది విద్యార్థులు జేఈఈ మెయిన్‌లో ఉత్తమ పర్సంటైల్ సాధించి అడ్వాన్స్‌డ్‌కు అర్హత పొందారు. మెయిన్ ఫలితాల్లో ఏడుగురు 90 నుంచి 96 పర్సంటైల్ సాధించగా, 13 మంది 80 నుంచి 90 లోపు పర్సంటైల్ సాధించారు. మాదాపూర్‌లోని గౌలిదొడ్డి తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో శిక్షణ పొందిన విద్యార్థుల్లో 15 మంది 90 పర్సంటైల్, 67 మంది 70 నుంచి 80 పర్సంటైల్ సాధించినట్లు అధికారులు తెలిపారు. అక్కడే శిక్షణ పొందిన బాలికల్లో 62 మంది క్వాలిఫై కాగా, అక్షర అనే విద్యార్థిని 95.74, భవ్యశ్రీ 95.75 పర్సంటైల్‌తో ప్రతిభ కనబరిచారని వెల్లడించారు.

ముంబై ఐఐటీలో సీటే లక్ష్యం

ముంబై ఐఐటీలో సీఎస్ఈ సీటు సాధించడమే తన లక్ష్యమని వంగా అజయ్‌రెడ్డి తెలిపారు. జేఈఈ మొదటి సెషన్‌లో 99.996 పర్సంటైల్ రాగా, రెండవ సెషన్‌లో 100 పర్సంటైల్ లభించిందని తెలిపాడు. కళాశాల నిర్వహించే మాక్ టెస్ట్‌లకు నిరంతరం హాజరవుతూనే, రోజుకు దాదాపు 10 గంటలు చదివానని చెప్పాడు. తన ప్రిపరేషన్‌కు కళాశాల అధ్యాపకులు సంపూర్ణంగా తోడ్పాటునందించారని పేర్కొన్నాడు. ఖరగ్‌పూర్ ఐఐటీలో చదువుతున్న సోదరుడే తనకు స్ఫూర్తి అని, అతను అందించిన ప్రిపరేషన్ చిట్కాలు ఫస్ట్ ర్యాంకు సాధనకు బాగా ఉపయోగపడ్డాయని తెలిపాడు. సెలవు రోజుల్లో వినహా ఇతర వ్యాపకాల జోలికి పోలేదన్నాడు. తన తండ్రి వెంకటరమణారెడ్డి కర్నూలులో కిచెన్ అప్లయెన్సెస్ వ్యాపారం చేస్తున్నట్లు తెలిపాడు. కాగా, మరో టాపర్ బానిబ్రతా మాజీ కూడా ముంబై లేదా ఢిల్లీ ఐఐటీలో కంప్యూటర్ సైన్స్ లేదా ఏరోనాటికల్ ఇంజనీరింగ్ సీటు సాధించడమే లక్ష్యమని చెప్పాడు. హైటెక్స్ జోన్ నారాయణ క్యాంపస్‌లో ఇంటర్మీడియట్ చదివినట్లు తెలిపాడు. స్వరాష్ట్రం పశ్చిమ బెంగాల్ కాగా, తండ్రి కోల్‌కతాలోని డీఆర్‌డీవోలో సైంటిస్ట్‌గా పనిచేస్తున్నారని, తల్లి గృహిణి అని వెల్లడించాడు. జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో టాప్ 1 లేదా 2 ర్యాంకు సాధించాలనే పట్టుదలతో ప్రిపరేషన్‌కు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పాడు. రోజుకు 12 నుంచి 14 గంటలపాటు చదువుకు కేటాయిస్తున్నానని, ఒత్తిడి నుంచి బయటపడడానికి విరామ సమయంలో చెస్, టేబుల్ టెన్నిస్ లేదా బ్యాడ్మింటన్ ఆడతానని చెప్పారు.

ఎస్టీ క్యాటగిరీలో ఖమ్మం విద్యార్థికి 5వ ర్యాంక్



ఖమ్మం ఖానాపురం హవేలి: ఏఈఈ మెయిన్ ఫలితాల్లో ఖమ్మం నగరానికి చెందిన అజ్మీరా రోషిక్ మణిదీప్ ఎస్టీ క్యాటగిరీలో ఆలిండియా 5వ ర్యాంకు సాధించాడు. ఓపెన్ క్యాటగిరిలో 1765వ ర్యాంకు సాధించాడు. రోషిక్ మణిదీప్ దండ్రి అజ్మీర బాలాజీ అసిస్టెంట్ ఇంజనీర్‌గా పని చేస్తుండగా, తల్లి నీలాబాయి గృహిణిగా ఉన్నారు.



అత్యుత్తమ ఐఐటీలో సీటే లక్ష్యం..

జేఈఈ అడ్వాన్స్‌లోనూ మెరుగైన ర్యాంకు సాధించి అత్యుత్తమ ఐఐటీలో ఈసీఈ సీటు సాధించడమే లక్ష్యం. ప్రణాళిక ప్రకారం రోజుకు 12 గంటలకుపైగా చదువుతూ పరీక్షకు సిద్ధమయ్యా. అధ్యాపకులు ఇచ్చిన మార్గదర్శకాలు పాటిస్తూ లక్ష్యం కోసం కృషి చేశా. పదవ తరగతిలో 588, ఇంటర్‌లో 987 మార్కులు సాధించా. తల్లి గుత్తికొండ పద్మజ ప్రైవేటు ఆస్పత్రిలో ఏవోగా పనిచేస్తున్నారు. తండ్రి కిశోర్ ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్.

- గుత్తికొండ సాయిమనోజ్ఞ 18వ ర్యాంకర్

డాక్టర్ కేకేఆర్ గౌతమ్

పూర్వ విద్యార్థుల విజయం

హైదరాబాద్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్ ఫలితాల్లో డాక్టర్ కేకేఆర్ గౌతమ్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు సత్తా చాటారని స్కూల్ ప్రిన్సిపాల్ తెలిపారు. గతంలో తమ పాఠశాలలో చదివిన ఎస్.హేమంత్ అభిరామ్ ఆలిండియా 18వ ర్యాంకు, వై.జశ్వంత్ చౌదరి 22, ఎల్.చెర్విత 22వ ర్యాంకు సాధించారని పేర్కొన్నారు. వివిధ కేటగిరీల్లో 100లోపు 9 మంది ర్యాంకులు సాధించారని వివరించారు. ఘన విజయం సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు హైస్కూల్ తరఫున అభినందనలు తెలిపారు.

సత్తా చాటిన గురుకుల విద్యార్థులు

» అభినందనలు తెలిపిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్ ఫలితాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల విద్యార్థులు సత్తా చాటారు. బీసీ గురుకులాల నుంచి 63 మంది అర్హత సాధించగా.. అందులో 32 మంది అబ్బాయిలు, 31మంది అమ్మాయిలు ఉన్నారు. వీరిలో నవదీప్ 97.43, రాజశేఖర్‌రెడ్డి 94.10, మరో 9 మంది 90కిపైగా పర్సంటైల్ సాధించారు. ఎస్సీ గురుకులాల పరిధిలో 525 మంది విద్యార్థులు జేఈఈ మెయిన్‌లో అర్హత సాధించారు. ఆర్.మణిదీప్ 99.03, కె.చరణ్‌తేజ్ 98.30, రామ్‌చరణ్ 98.08, బి.తేజస్విని 98.27, కె.కీర్తన 96.71, అప్రయాం 97.87 పర్సంటైల్స్ సాధించారు. గిరిజన గురుకులాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్ల నుంచి 398 మంది పరీక్షలో అర్హత సాధించారు. వీరిలో వి.విశాల్ 96.0, నిత్యానాయక్ 95.0 పర్సంటైల్ సాధించారు. జేఈఈ మెయిన్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సీఎం రేవంత్‌రెడ్డి అభినందించారు. ఎంతోమంది విద్యార్థులకు వీరు స్ఫూర్తిగా నిలుస్తారని, రానున్న రోజుల్లో వీరు మరిన్ని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులను బీసీ గురుకులాల కార్యదర్శి సైదులు, ఎస్సీ గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణి, గిరిజన గురుకులాల కార్యదర్శి కె.సీతాలక్ష్మి అభినందించారు.



ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను సన్మానిస్తున్న ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్

ఓయూ విద్యార్థినికి రూ. 45లక్షల ప్యాకేజీ

» అమెజాన్ కంపెనీలో ఉద్యోగం

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా విశ్వవిద్యాలయం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో సత్తాచాటారు. బీఈ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ), ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్‌లెర్నింగ్ (ఏఐఎంఎల్) బ్రాంచ్‌ల విద్యార్థులు ప్రముఖ అంతర్జాతీయ కంపెనీల్లో గొప్ప ప్యాకేజీలతో ఉద్యోగాలు పొందారు. సీఎస్ఈ విద్యార్థిని సునందన అమెజాన్ కంపెనీలో రూ.45లక్షల ప్యాకేజీతో ఉద్యోగం సాధించింది. ఐరాజ్ ఫాతిమా జెస్టపే కంపెనీలో రూ.27లక్షల ప్యాకేజీతో ఉద్యోగం పొందగా, డీఈ షాప్ కంపెనీలో మోహ్దా ఆరిఫ్ రూ.24.85లక్షలు, ఎస్.ఏ. నదీమ్ రూ.24.85లక్షల ప్యాకేజీలతో ఉద్యోగం పొందారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ మొలుగరం కుమార్ విద్యార్థులను సన్మానించారు. అనంతరం సునందన మాట్లాడుతూ, బీటెక్ మూడో సంవత్సరం తరువాత తాను అమెజాన్‌లో ఇంటర్న్‌షిప్ చేయడం ద్వారా ఈ అవకాశాన్ని అందుకున్నానని వివరించింది.

వూహాన్ ల్యాబ్ నుంచే

కరోనా: వైట్‌హౌస్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: కరోనా మహమ్మారి ప్రపంచాన్ని కుదిపేసింది. ఈ వైరస్ మొదటిసారి చైనాలోని వూహాన్ నగరంలో కనిపించినప్పుడు.. దాని మూలం గురించి చర్చ మొదలైంది. ఈ వైరస్ సహజంగా వ్యాప్తి చెందిందా.. లేదా ప్రయోగశాల నుంచి లీక్ అయిందా..? అనే ప్రశ్నలు అనేకసార్లు వెల్లువెత్తాయి. తాజాగా అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ మరోసారి ఈ చర్చకు ఆజ్యం పోసింది. దాని వెబ్‌సైట్‌లో కొత్త పేజీని ప్రారంభించడం ద్వారా.. కొవిడ్-19 వైరస్ వ్యాప్తికి చైనాలోని వూహాన్ ల్యాబ్‌నే మూలమని అభివర్ణించింది. అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అలెర్జీ, ఇన్ఫెక్షియస్ డిసీజెస్ (ఎన్ఐఏఐడీ) డైరక్టర్ డాక్టర్ ఆంటోనీ ఫౌసీ ఈ నిజాన్ని దాచేందుకు ప్రయత్నించారని ఆరోపించింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా కరోనా వైరస్ వ్యాప్తిపై మరోసారి చర్చ తీవ్రమైంది. ట్రంప్ సర్కారు కొవిడ్.జీవోవీ వెబ్‌సైట్‌లో "ల్యాబ్ లీక్: ద ట్రు ఆరిజన్స్ ఆఫ్ కొవిడ్-19" అనే శీర్షికతో కొత్త పేజీని జోడించింది. డాక్టర్ ఫౌసీ, బైడెన్ నేతృత్వంలోని గత ప్రభుత్వం కరోనా వైరస్ మూలానికి సంబంధించిన సమాచారాన్ని దాచడానికి ప్రయత్నించిందని, దీనివల్ల చాలా ఏళ్లపాటు గందరగోళం నెలకొందని ఆ పేజీలో పేర్కొంది. కొవిడ్-19 నిజంగా ఎక్కడ ప్రారంభమైందో తెలియకుండా ఉండేందుకు డెమోక్రాట్ నాయకులు, మీడియా.. ల్యాబ్ లీక్ సిద్ధాంతాలను తప్పు అని నిరూపించడానికి ఎలా ప్రయత్నించారో ఈ వెబ్‌సైట్ వెల్లడిస్తుందని వైట్‌హౌస్ ప్రకటించింది.

నిషేధిత భూముల్లో నిర్మాణాలు నేలమట్టం!

» ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలను తొలగించిన హైడ్రా

» హఫీజ్‌పేట, రాయదుర్గంలో వందల కోట్ల భూమికి విముక్తి కల్పించినట్టు ప్రకటన



సర్వే నంబర్ 79లో అక్రమ నిర్మాణాలను తొలగించిన దృశ్యం

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగరంలోని రెండు ప్రాంతాల్లో హైడ్రా శనివారం కూల్చివేతలు చేపట్టింది. హఫీజ్‌పేటలో నిషేధిత జాబితాలో ఉన్న భూముల్లో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను నేలమట్టం చేశామని.. వందల కోట్ల విలువైన భూములను స్వాధీనం చేసుకున్నామని తెలిపింది. శేరిలింగంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్ హఫీజ్‌పేట్ సర్వే నంబర్ 79లో మొత్తం 39.2 ఎకరాల భూమి ఉంటే.. ఇప్పటికే సగానికిపైగా నిర్మాణాలు జరిగాయని హైడ్రా వెల్లడించింది. వాస్తవానికి ఆ భూములు రెవెన్యూ రికార్డుల్లో నిషేధిత జాబితాలో ఉన్నాయని, తెలంగాణ హైకోర్టులో కేసు కూడా ఉందని పేర్కొంది. వసంత హోమ్స్ అనే సంస్థ సర్వే నంబర్ 79/1ను సృష్టించి.. ప్రభుత్వ వ్యవస్థలను తప్పుదోవ పట్టించి అక్రమ నిర్మాణాలు చేపట్టిందని తెలిపింది. ఇప్పటికే 20 ఎకరాల్లో ఇళ్లు నిర్మించి విక్రయించిందని.. మిగతా భూమిలో ఆఫీసు కార్యాలయంతోపాటు పలు షెడ్లు ఏర్పాటు చేసి వివిధ సంస్థలకు అద్దెకు ఇచ్చిందని పేర్కొంది. ఈ భూములపై సుప్రీంకోర్టులో వ్యాజ్యం పెండింగ్‌లో ఉందని, అయినా ఆ భూమిలో నిర్మాణాలు ఎలా చేపడుతున్నారని సుప్రీంకోర్టు విస్మయం వ్యక్తం చేసిందని గుర్తు చేసింది. ఈ క్రమంలో శనివారం సర్వే నంబర్ 79లో ప్రహరీతోపాటు షెడ్లు, ఆఫీస్ నిర్మాణాలను తొలగించామని, అది ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు పెట్టామని వెల్లడించింది. మరోవైపు షేక్‌పేట్ మండలం రాయదుర్గం దర్గా సమీపంలోని సర్వే నంబర్ 5/2లోని భూమిని పరిశీలించామని, అక్కడ 39 ఎకరాల మేర ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు జరుగుతున్నట్టు నిర్ధారించామని హైడ్రా తెలిపింది. ఈ భూములపై కేసులు ఉన్నట్టు అక్కడ బోర్డులు ఉన్నప్పటికీ నార్నే ఎస్టేట్స్ సంస్థ ఆ భూముల్లో ప్లాట్ల కొనుగోలు కోసం సంప్రదించాలంటూ ఫోన్ నంబర్లతో బోర్డులు ఏర్పాటు చేసిందని పేర్కొంది. అనుమతి లేని లేఔట్‌తో రహదారులు నిర్మిస్తూ, ప్లాట్ల అమ్మకాలు చేపట్టినట్టు, చెరువును కూడా కబ్జా చేసి ప్లాట్లుగా విక్రయిస్తున్నట్టు గుర్తించామని తెలిపింది. మొత్తంగా హఫీజ్‌పేట్, రాయదుర్గం ప్రాంతాల్లోని ఆక్రమణలను గుర్తించి, ప్రభుత్వ భూములుగా బోర్డులు ఏర్పాటు చేశామని, ఆక్రమణదారులపై పోలీసు కేసు నమోదు చేయించామని వివరించింది.

ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చారు

తమకు ఎలాంటి నోటీసులు, సమాచారం ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టారని టీడీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తెలిపారు. హైడ్రా చేసినది సరైనదే అయితే కోర్టుకు సెలవు ఉన్నరోజే వచ్చి ఎందుకు కూల్చివేతలు చేపట్టారని ప్రశ్నించారు. హైడ్రా తన వ్యక్తిగత ప్రతిష్ఠను దిగజార్చేలా వ్యవహరించిందని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి విదేశాల నుంచి తిరిగి రాగానే కలుస్తానని, ఆయన తనకు న్యాయం చేస్తారనే నమ్మకం ఉందని తెలిపారు.

నేషనల్ హెరాల్డ్ కేసుపై ప్రజల్లోకి వెళ్తాం

» అక్రమ కేసులకు భయపడం..రేపటి నుంచి పలు రూపాల్లో ఉద్యమాలు

» మే 31నాటికి డీసీసీల నియామకం పూర్తి: ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే



న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అధినాయకత్వంపై పెద్ద కుట్ర జరుగుతోందని, బీజేపీ అక్రమంగా కేసులు పెడుతోందని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఆరోపించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీల పేర్లను అక్రమంగా ఛార్జిషీట్‌లో చేర్చడమే ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. ఈ కేసుపై ప్రజల్లోకి వెళ్దామని, అన్ని విషయాలను వారికి వివరిద్దామని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం ఢిల్లీలోని కాంగ్రెస్ జాతీయ కార్యాలయంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంస్థ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఖర్గే మాట్లాడారు. ఈడీని బీజేపీ దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. మోదీ, అమిత్ షాలు క్రిమినల్ బుద్ధితో కాంగ్రెస్ అగ్రనాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. అయినా భయపడే ప్రసక్తే లేదన్నారు. కాంగ్రెస్ చేపట్టనున్న ఉద్యమాల వివరాలను ఖర్గే ప్రకటించారు. సోనియా, రాహుల్‌లపై ఈడీ పెట్టిన కేసుల గురించి ఈ నెల 21 నుంచి 24 వరకు మీడియా సమావేశాల ద్వారా ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ఏప్రిల్ 25 నుంచి మే 30 వరకు రాజ్యాంగాన్ని కాపాడడం గురించి ప్రత్యేక కార్యాచరణను రూపొందించామని తెలిపారు. ఏప్రిల్ 25 నుంచి 30 వరకు ర్యాలీలు నిర్వహిస్తామని, మే 3 నుంచి మే 10 వరకు జిల్లా స్థాయిల్లో, మే 11 నుంచి మే17 వరకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కార్యక్రమాలు చేపడతామని వివరించారు. మే 20 నుంచి 30 వరకు ఇంటింటికీ వెళ్లి బీజేపీ అరాచకాలను వివరిస్తామని తెలిపారు. మరోవైపు, అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో జిల్లా కమిటీలను బలోపేతం చేయాలని నిర్ణయించామని ఖర్గే గుర్తు చేశారు. మే 31నాటికి దేశంలోని అన్ని జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షుల నియామకాన్ని పూర్తి చేస్తామన్నారు.

ఢిల్లీలో కుప్పకూలిన 4 అంతస్తుల భవనం

» 11 మంది దుర్మరణం, 11 మందికి గాయాలు

» తెల్లవారుజామున ముస్తఫాబాద్‌లో ఘటన



న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: దేశ రాజధాని ఢిల్లీలో ఘోర విషాద ఘటన చోటుచేసుకుంది. ఈశాన్య ఢిల్లీలో తెల్లవారుజామున ఓ బహుళ అంతస్తుల నివాస భవనం కుప్పకూలింది. ఈ ఘటనలో ముగ్గురు చిన్నారులు సహా 11 మంది దుర్మరణం చెందారు. మరో 11 మంది గాయాలపాలయ్యారు. సమాచారం అందుకున్న జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్), అగ్ని మాపక సిబ్బంది, ఢిల్లీ పోలీసులు, వాలంటీర్లు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిని బయటకు తీసేందుకు 12 గంటలకుపైగా శ్రమించారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ముస్తఫాబాద్ ఏరియాలో ఉన్న 20 ఏళ్ల నాటి నాలుగంతస్తుల భవనం కుప్పకూలింది. ఘటన జరిగినప్పుడు భవనంలో 22 మంది ఉన్నారు. ఇందులోనే భవన యజమాని తెహసీన్‌తోపాటు ఆయన కుటుంబసభ్యులు నివసిస్తున్నారు. భవనం కూలిపోవడంతో తెహసీన్, మరో ఆరుగురు కుటుంబసభ్యులు ప్రాణాలు కోల్పోయారు. భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో రెండు మూడు దుకాణాలకు సంబంధించిన నిర్మాణ పనుల కారణంగా భవనం కూలిపోయి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. కొత్త దుకాణంలో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, ఇవే భవనం కూలిపోవడానికి దారితీసి ఉండవచ్చని స్థానికులు కూడా వాపోతున్నారు. భవనం కూలిపోవడంతో పొరుగున ఉన్న ఇళ్ల వారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ దుర్ఘటన పట్ల ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్త తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఘటనపై విచారణకు ఆదేశించారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి రూ.2 లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., printed at Aamoda Press, H.No.5-9-287/10 & 11, Plot No. 53 & 54, Prasanth Towers, Rajeev Gandhi Nagar, Moosapet, Kukatpally (Mandal), Kukatpally Municipality, Medchal-Malkajgiri District and Published at Plot No.76, Ashwini Layout, Huda Heights, Road No.70, Jubilee Hills, Hyderabad-500033. Editor: N. Rahul Kumar. Fax No. 23558288, Phone No: 23558233 / 44 / 55, Regd. No.H/HD 674, RNI No.44903 / 86. Managing Director: Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.


PROVEN EXCELLENCE !
SR's splendid achievement in JEE MAIN-2025
YEARS OF BRILLIANCE 50
Groomed by SR from School to College
99.99 PERCENTILE
PHYSICS 100 PERCENTILE
ALL INDIA RANK 5th
V.NAGA SIDDHARTHA
APP. 250310222429 (R)
ALL INDIA RANK 48 P.SAKSHI APP. 250310755778 (R)
ALL INDIA RANK 60 M.ARUN APP. 250310501839 (R)
ALL INDIA RANK 65 M.RAVI CHANDRA REDDY APP. 250310707601 (R)
Groomed by SR from School to College
ALL INDIA RANK 88 Y.BHARANI SHANKAR APP. 250310247992 (R)
ALL INDIA RANK 98 B.SURESH APP. 250310052066 (R)
ALL INDIA RANK 116 D.PHANEENDRA APP. 250310103048 (R)
ALL INDIA RANK 120 E.VAISHNAVARAM APP. 250310074940 (R)
ALL INDIA RANK 141 M.VENKATA KOWSIK APP. 250310776528 (R)
ALL INDIA RANK 142 E.BINDHU SRI APP. 250311058454 (R)
ALL INDIA RANK 190 G.DILIP REDDY APP. 250311218225 (R)
ALL INDIA RANK 246 B.VINOD APP. 250310195950 (R)
ALL INDIA RANK 274 C.SHANMUKA SAI APP. 250310843001 (R)
ALL INDIA RANK 274 S.RUTHVIK REDDY APP. 250310101660 (R)
ALL INDIA RANK 299 A.RAKESH APP. 250310110677 (R)
ALL INDIA RANK 332 D.NAVEEN APP. 250310214611 (R)
ALL INDIA RANK 410 B.D.SHANMUKHA SREE APP. 250310109290 (R)
ALL INDIA RANK 491 K.DEEPAK APP. 250310498011 (R)
ALL INDIA RANK 509 P.UJWAL APP. 250310235798 (R)
ALL INDIA RANK 528 J.SRIHARSHINI APP. 250310527535 (R)
ALL INDIA RANK 567 C.HANSIKA APP. 250310304483 (R)
ALL INDIA RANK 584 M.KARTHIK APP. 250310102103 (R)
ALL INDIA RANK 647 K.AKSHAY KUMAR APP. 250310675034 (R)
ALL INDIA RANK 687 D.PRAJWAL KUMAR APP. 250310181174 (R)
ALL INDIA RANK 707 L.MADHAV CHARAN APP. 250310159094 (R)
ALL INDIA RANK 726 D.SHYAM KUMAR APP. 250310212519 (R)
ALL INDIA RANK 740 K.RAJARATAN APP. 250310051558 (R)
ALL INDIA RANK 777 L.RAM CHARAN APP. 250310045762 (R)
ALL INDIA RANK 796 P.HRUSHIKESH APP. 250310260875 (R)
ALL INDIA RANK 826 G.KAVYA SRI APP. 250310810948 (R)
ALL INDIA RANK 844 K.SANJAY APP. 250310173809 (R)
ALL INDIA RANK 969 T.ABHIRAM REDDY APP. 250310459596 (R)
LONG TERM (JEE-MAIN/ADVANCED) ADMISSIONS ARE IN PROGRESS FOR 2025-26
3556 STUDENTS SELECTED FOR JEE-Advanced 2025
SR Educational Academy
TELANGANA ● ANDHRA PRADESH ● KARNATAKA
HYDERABAD: 8886322296, 9121307474, 9290684090, 8712612424, 8712612422, 8712604778, 8712612435, 8712612425, 8712612433 | WARANGAL: 9642117378 | VIJAYAWADA: 8142111302 | VIZAG: 9052222274, 9154854707 | GUNTUR: 9154854694 | TIRUPATI: 9154854699 | NELLORE: 9154854696 | ANANTHAPURM: 9154854691 | KURNOOL: 9154854695
NIZAMABAD: 9642117110 | SRIKAKULAM: 9154854697 | BHIMAVARAM: 9642223762, 7331122579 | RAJAHMUNDRY: 9154854693 | KARIMNAGAR: 9642117335 | NALGONDA: 9573927070 | ONGOLE: 8712609156 | KHAMMAM: 9121155002 | ADILABAD: 9154854690 | KOTHAGUDEM: 9154854692 | NIRMAL: 9642117835 | HOSAPETE: 9154854713.